

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 31

ఆదివారం 23-4-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సాటిలేని వైద్య సాంకేతిక సదుపాయాలతో అగ్రపథం



న్యూరో నావిగేషన్



స్టేట్ ఆఫ్ ది ఆర్ట్
క్యాథ్ ల్యాబ్




5008S
డయాలసిస్ మెషిన్



4K ఆర్థోస్కోపిక్ సిస్టమ్

450+
బెడ్స్



30 కి పైగా మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలతోఅందరికీ అందుబాటులో... ఇప్పుడు గచ్చిబౌలిలో

కార్డియాలజీ

డా. గణేష్ మాథన్
డా. నరేష్ కుమార్ ఎమ్
డా. సయ్యద్ అక్రమ్ అలీ

కార్డియాక్ సర్జరీ

డా. రవిరాజు సిహెచ్

న్యూరాలజీ

డా. విక్రమ్ శర్మ

న్యూరో సర్జరీ

డా. నరసింహారావు

నెఫ్రాలజీ విభాగం

డా. అరుణ్ కుమార్ డి

యూరాలజీ & ఆండ్రాలజీ

డా. రాహుల్ చేతన్ వి
డా. కార్తీక్ గణపతి

ఆర్థోపెడిక్స్

డా. ఆదిత్య కపూర్

గ్యాస్ట్రోఎంటరాలజీ

డా. రాఘవేంద్రరావు ఆర్ వి
& టీమ్

పల్మనాలజీ

డా. ఎమ్ రఘు వంశీ

- క్రిటికల్ కేర్ & ఎమర్జెన్సీ
- పెయిన్ & ప్యాలియేటివ్ కేర్
- ట్రామా సెంటర్
- అనస్థీషియాలజీ
- రోబోటిక్ సర్జరీ
- ఇ ఎన్ టి
- ఎండోక్రైనాలజీ
- ప్లాస్టిక్ & రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ
- ఇంటర్వెన్షనల్ రేడియాలజీ
- జనరల్ మెడిసిన్ & డయాబెటాలజీ
- ఫీవర్ క్లినిక్
- పీడియాట్రిక్స్
- ఆబ్స్‌టెట్రిక్స్ & గైనకాలజీ
- డెర్మటాలజీ
- న్యూక్లియర్ మెడిసిన్
- హిమటాలజీ
- డెంటల్
- సైకియాట్రీ
- వ్యాస్కులార్ సర్జరీ
- ఫిజియోథెరపీ & రీహేబిలిటేషన్

మౌలిక సదుపాయాలు

- 3 టెస్లా ఎమ్ ఆర్ ఐ
- 320 స్లైస్ కార్డియాక్ సీటీ
- స్పెక్ట్ గామా కెమేరా
- లేజర్ సర్జరీలు
- స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్
- ఆపరేటింగ్ మైక్రోస్కోప్ విత్ ఫ్లోరోసెన్స్
- డిజిటల్ యాంజియో ట్యాబ్
- డి ఎస్ ఎ ల్యాబ్
- 4 డీ అల్ట్రాసౌండ్
- హోల్టర్ మానిటరింగ్
- ఈఈజీ & ఈఎన్ఎమ్ జీ
- న్యూరోఫిజియాలజీ
- ఆడియోమెట్రీ
- యూరోడైనమిక్ స్టడీస్
- డైటెటిక్స్
- ఫార్మసీ
- అంబులెన్స్
- క్లినికల్ బయోకెమిస్ట్రీ
- మైక్రోబయాలజీ & వైరాలజీ
- క్లినికల్ ప్యాథాలజీ
- బ్లడ్ బ్యాంక్
- బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ సర్వీసెస్


Omega Hospitals
Gachibowli, Hyderabad

గచ్చిబౌలి మెయిన్ రోడ్, ఫ్లై ఓవర్ ప్రక్కన,
హైదరాబాద్ – 500032.

Call: +91-98480 11421 | 98490 22121 | 040-2555 2555
www.omegahospitals.com | info@omegahospitals.com

24x7
EMERGENCY
GACHIBOWLI, HYDERABAD

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+4+32 పేజీల ఆదివారం అనుబంధం   వెల: ₹ 7.00   సంపుటి: 16   సంచిక: 31
SUNDAY Special   ఆదివారం 23-4-2023
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'



పంజాబ్‌దే గెలుపు
ముంబైపై పంజాబ్ కింగ్స్ పైచేయి సాధించింది. బ్యాటింగ్‌లో స్యామ్ కరన్, హరిప్రీత్ సింగ్, బౌలింగ్‌లో అర్షదీప్ రాణించడంతో 13 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. మరో మ్యాచ్‌లో లక్నోపై గుజరాత్ గెలిచింది.
- వివరాలు 10లో



సురేఖ 'డబుల్' ధమాకా
భారత స్టార్ ఆర్చర్, ఏపీ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ గురి తప్పని లక్ష్యంతో మెరిపించి.. ప్రపంచకప్ టోర్నీలో రెండు స్వర్ణ పతకాలను దక్కించుకుంది. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్, వ్యక్తిగత విభాగాల్లో పసిడి పతకాలను సొంతం చేసుకుంది.
- వివరాలు 10లో



ప్రధాని మోదీకి బెదిరింపులు
ఈనెలలో కేరళలో పర్యటించనున్న ప్రధాని మోదీని సూసైడ్ బాంబర్‌తో చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి.
వివరాలు 6లో ▸



అధికార నివాసం వీడిన రాహుల్
పరువు నష్టం కేసులో లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన కాంగ్రెస్ నేత రాహుల్ ఢిల్లీలోని తన అధికార నివాసాన్ని విడిచిపెట్టారు.
వివరాలు 6లో ▸



సెప్టెంబర్‌లో భారత్‌కు బైడెన్
జీ20 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు బైడెన్ సెప్టెంబర్‌లో భారత్‌కు వస్తారని ఆ దేశ ఉన్నతాధికారులు తెలిపారు.
వివరాలు 6లో ▸



'స్వింగ్' ఎటో ?
కర్ణాటకలో 84 నియోజకవర్గాలు కీలకంగా మారాయి. ఈ స్థానాల్లో ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి గెలవలేదు.
వివరాలు 6లో ▸



వీడిన 'షరతుల' చెర

నిషేధిత జాబితా నుంచి 33 వేల ఎకరాలు తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం

బ్రిటీష్ కాలంలో రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను 2016లో 22ఏ కేటగిరీకి మార్పు

- గత ప్రభుత్వ నిర్ణయంతో అన్యాయమైన వేలాది రైతు కుటుంబాలు
- నిలిచిపోయిన అమ్మకాలు, కొనుగోళ్లు, బ్యాంకు రుణాలు
- విలువ లేనివిగా మారడంతో ఆర్థికంగా దెబ్బతిన్న రైతు కుటుంబాలు
- పెళ్లిళ్లపైనా ప్రభావం, కుటుంబాల్లోనూ విభేదాలు
- అప్పట్లో న్యాయం కోసం అధికారులు, నాయకుల చుట్టూ ప్రదక్షిణలు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే 'షరతుల' పట్టాలపై ప్రత్యేక దృష్టి
- అసైన్డ్ భూముల చట్టం ప్రకారం ఆ భూములకు విముక్తి
- ఒక్క అవనిగడ్డ నియోజకవర్గంలోనే 18 వేల ఎకరాలకు విముక్తి
- సీఎం వైఎస్ జగన్‌కు రుణపడి ఉంటామని రైతుల భావోద్వేగం

భూమి (తల) రాత మార్పు

నాలుగైదు తరాల నుంచి వారసత్వంగా వచ్చిన ఆ భూమి ఉన్నట్టుండి ప్రభుత్వ భూమిగా మారిపోయింది. చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో కష్టపడి అలాంటి భూమిని కొనుక్కుని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు అన్యాయమైపోయారు. ఆ భూమిలో పంటలు పండిస్తూ సంతోషంగా ఉన్న రైతులు ఒక్కసారిగా కుదేలైపోయారు. తమకు న్యాయం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇలా వేలాది మంది రైతులకు అన్యాయం జరిగింది. ఈ సమస్యలను వైఎస్ జగన్ ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించింది. బ్రిటీష్ కాలం నుంచి రైతుల చేతుల్లో ఉండి, రిజిస్ట్రేషన్లు కూడా జరిగిన భూములను నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని.. ఆ జాబితా నుంచి వాటిని తొలగించింది. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా 17,730 సర్వే నంబర్లకు సంబంధించి 33 వేలకుపైగా ఎకరాలను 22ఏ నుంచి తీసేసింది. మోడు వారిన సుమారు 50 వేల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది. ఒక్క కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోనే 18 వేలకుపైగా ఎకరాలను 22ఏ నుంచి తీసివేశారు. కోడూరు మండలంలో 9,600 ఎకరాలను తొలగించారు.

బొల్లికొండ ఫణికుమార్ – సాక్షి, అమరావతి

ఆర్ఎస్ఆర్‌లో షరతులు గల పట్టా అని ఉన్న 33 వేల ఎకరాల భూములను 2016లో తెలుగుదేశం ప్రభుత్వం 22ఏ (1)ఇ జాబితాలో చేర్చడంతో రైతులు కుదేలయ్యారు. 1910లో బ్రిటీష్ ప్రభుత్వం ఈ భూములను రైతులకు వేలం ద్వారా ఇచ్చినట్లు రెవెన్యూ శాఖ భావిస్తోంది. వేలం కాదు రైతులకు అసైన్ చేసిందనే వాదన కూడా ఉంది. ఏదైనా వందేళ్లకు ముందు నుంచే ఆ భూములు రైతుల చేతుల్లో ఉన్నాయి. వారికి పట్టాలుండటంతోపాటు

మిగతా 7వ పేజీలో ▶


దళితులపై రాళ్లతో దాడిచేస్తున్న టీడీపీ కార్యకర్తలు

బాబు కుట్ర బట్టబయలు

యర్రగొండపాలెంలో రాళ్ల దాడికి పురిగొల్పి అడ్డంగా దొరికిపోయిన వైనం

- టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టిన చంద్రబాబు
- శాంతియుతంగా నిరసన తెలుపుతున్న దళితులపై రాళ్ల దాడులు
- వైఎస్సార్‌సీపీ నేతలే తమపై దాడి చేశారంటూ ఎదురుదాడి
- గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామంటూ నానా యాగీ..
- రెచ్చిపోయిన పచ్చ మీడియా
- ఫొటోలు, వీడియోలు బయటపడటంతో ఆత్మరక్షణలో టీడీపీ.. దాడి చేసింది బాబు సామాజికవర్గం నేతలే

సాక్షి ప్రతినిధి, ఒంగోలు/యర్రగొండపాలెం: ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం చంద్రబాబు పర్యటన సందర్భంగా టీడీపీ నేతలు చేసిన కుట్రలు, అకృత్యాలు బట్టబయలయ్యాయి. శాంతియుతంగా నిరసన వ్యక్తంచేస్తున్న దళితులపై టీడీపీ నేతలు, కార్యకర్తలు రాళ్ల దాడిచేసి అడ్డంగా దొరికిపోయారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడే కార్యకర్తలను, నాయకులను రెచ్చగొట్టడంతో నియోజకవర్గంలోని సీనియర్ నాయకుడు, చంద్రబాబు సామాజికవర్గానికి చెందిన డాక్టర్ మన్నే రవీంద్ర, అతని అనుచరులే రోడ్డుపక్కన నక్కి, దాక్కొని దళితులపై

మిగతా 8వ పేజీలో ▶

క్షమాపణలు చెప్పమంటే దాడులు చేయిస్తావా?

- దళిత మంత్రి సురేష్‌పై దగ్గరుండి రాళ్లేయిస్తావా?
- యర్రగొండపాలెంలో వీధి రౌడీలా చంద్రబాబు వీరంగం
- క్షమాపణ చెప్పకుంటే చంద్రబాబు ఎక్కడికెళ్లినా నిలదీస్తారు
- మంత్రి సురేష్ అంతుచూస్తానన్న బాబు వ్యాఖ్యలపై విచారణ జరపాలి
- యర్రగొండపాలెం ఘటనపై వైఎస్సార్‌సీపీ నేతల ఫైర్

- వివరాలు 8లో

రెచ్చగొట్టి రాళ్ల దాడి చేయించింది బాబే



- మారణహోమం సృష్టించాలనే ధోరణితో వ్యవహరించారు
- క్షమాపణలు చెప్పకుండా అహంకారం ప్రదర్శించారు
- టీడీపీకి సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతాం
- మంత్రి ఆదిమూలపు సురేష్ ధ్వజం

- వివరాలు 8లో

న్యూస్‌రీల్

సుప్రసిద్ధ సాహితీవేత్త రవ్వా శ్రీహరి కన్నుమూత



సాహితీవేత్త, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు, ద్రావిడ యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య రవ్వా శ్రీహరి(80) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో తుదిశ్వాస విడిచారు.
వివరాలు 9లో ▸

ఇక రైలు ప్రయాణంలో సమస్యలకు చెక్!



ప్రయాణికుల సమస్యలను పరిష్కరించడానికి రైల్వే శాఖ తాజాగా 'రైల్ మదద్' పేరిట ఓ యాప్ రూపొందించింది. దీని ద్వారా ప్రయాణ సమయంలో 35 రకాల సేవల్లో లోపాలపై ఫిర్యాదు చేయొచ్చు. సంబంధిత ఫొటోను కూడా యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చు.
వివరాలు 5లో ▸

సీఆర్‌డీఏ భూముల్లో పనులను అడ్డుకున్న టీడీపీ నేతలు



తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. టీడీపీ నేతలు అడ్డుతగులుతుండటంపై పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కృష్ణాయపాలెంలోని భూముల్లో చదును చేసే పనులకు అడ్డం తగిలిన టీడీపీ నేతలు.. శనివారం కూడా వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.
వివరాలు 9లో ▸

ప్రభుత్వ విధుల్లో కోర్టుల జోక్యం తగదు


విశాఖలో జరిగిన సభలో మాట్లాడుతున్న జస్టిస్ లావు నాగేశ్వరరావు

సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు

- అవసరమైనప్పుడే కోర్టులు స్పందించాలి
- మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వాల బాధ్యత
- అలాంటి వాటిలో ఉన్నత న్యాయస్థానాల జోక్యం మంచిది కాదు
- సంబంధం లేని, సాధ్యంకాని పనులపై తప్పుడు తీర్పులు వస్తున్నాయి
- కార్యనిర్వాహకవర్గంపై కొన్ని తీర్పులు హాస్యాస్పదం

విశాఖ లీగల్: ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం, ప్రాథమిక అవసరాలు తీర్చడం అనేది ప్రభుత్వం బాధ్యత అని, ఈ విషయంలో ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడం తగదని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. న్యాయవ్యవస్థకు పరిధి ఉందని, అవసరమైనప్పుడు మాత్రమే న్యాయస్థానాలు స్పందించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్నిసార్లు సంబంధం లేని, సాధ్యం కాని పనులపై తప్పుడు తీర్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. న్యాయ కోవిదుడు, విశాఖపట్నం నగర మాజీ మేయర్ డీవీ సుబ్బారావు స్మారక ఉపన్యాస కార్యక్రమం

మిగతా 7వ పేజీలో ▶

ఇస్రో సీ55 విజయవంతం

- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. పీఎస్ఎల్‌వీ సీ55 రాకెట్ శనివారం మధ్యాహ్నం 2.19 గంటలకు సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. ఇస్రో శాస్త్రవేత్తలు సింగపూర్‌కు చెందిన టెలియోస్2, లూమిలైట్4 ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టారు. కాగా, 2024 ఫిబ్రవరి నాటికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతామని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడించారు.


- వివరాలు 6లో

భారతీయులకు పదిలక్షలకుపైగా వీసాలు!



భారతీయుల వీసా ప్రక్రియను వేగవంతం చేసి ఈ ఏడాది 10 లక్షలకు పైగా వీసాలు జారీ చేస్తామని అమెరికా ప్రకటించింది. విద్యార్థి వీసాలకు అధిక ప్రాధాన్యతనిచ్చేందుకు బైడెన్ సర్కార్ కృత నిశ్చయంతో ఉందని తెలిపింది. కాగా, అమెరికాకు వెళ్తున్న విద్యార్థుల్లో సంఖ్యా పరంగా భారత్ రెండోస్థానంలో ఉంది. - వివరాలు 6లో



అటెన్షన్.. బట్ నో టెన్షన్



ఒత్తిడి లేని ఉద్యోగం చాలంటున్న భారతీయులు

అధిక వేతనం ఇచ్చినా మానసిక ప్రశాంతత లేకుంటే వద్దంటున్నారు

88 శాతం మంది భారతీయ ఉద్యోగులది ఇదే తీరు

ఉద్యోగం కంటే కుటుంబానికే అధిక ప్రాధాన్యత

సాక్షి, అమరావతి: మానసిక ప్రశాంతత లేని కొలువుల్లో పనిచేసేది లేదని భారతీయ ఉద్యోగులు తేల్చి చెబుతున్నారు. ఇందుకోసం అధిక వేతనాలు వచ్చే ఉద్యోగాలను సైతం వదులుకునేందుకు సిద్ధపడుతున్నారు. కోవిడ్–19 తర్వాత ఉద్యోగులు మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించారు. అమెరికా ఆధారిత వర్క్‌ఫోర్స్ మేనేజ్‌మెంట్ సంస్థ యూకేజీ నిర్వహించిన సర్వేలో.. భారతదేశంలో 88 శాతం మంది ఉద్యోగులు మానసిక క్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు నివేదించింది. ఒత్తిడి లేని ఉద్యోగాల్లో తక్కువ జీతానికైనా పని చేసేందుకు వెనుకాడటం లేదని వెల్లడించింది. ఇదే అమెరికాలో 70 శాతం మంది ఉద్యోగుల అభిప్రాయంతో పోలిస్తే భారత్‌లోనే ఈ అభిప్రాయం గల ఉద్యోగులు అధికంగా ఉండటం విశేషం. భారత్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లోని ఉద్యోగాల్లో వర్క్‌ఫోర్స్, ప్రోత్సాహకాలు, మానసిక ఆరోగ్యం తదితర అంశాలపై ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు సేకరించింది.

కుటుంబానికే తొలి ప్రాధాన్యం

భారతీయ ఉద్యోగుల్లో ఇటీవల కుటుంబ సభ్యులకు ఇచ్చే ప్రాధాన్యతలో తీవ్ర మార్పు వచ్చింది. 46 శాతం మంది ఉద్యోగం కంటే కుటుంబమే తొలి ప్రాధాన్యం అని అభిప్రాయపడుతున్నట్టు సర్వేలో తేలింది. రెండో స్థానంలో 37 శాతం మంది పని (ఉద్యోగం).. ఆ తర్వాతే ఆరోగ్యం, స్వీయ సంరక్షణ, వ్యాయామం, స్నేహితులతో సంబంధాలు కోరుకుంటున్నట్టు తెలిపింది. అయితే, ఇక్కడ చాలామంది ఉద్యోగులు తమ ఆందోళనలను మేనేజర్లతో పంచుకునేందుకు వెనుకాడుతున్నట్టు చెప్పింది. భారత్‌లో 51 శాతం మంది ఉద్యోగులు మాత్రమే ప్రతి వారం తమ మేనేజర్‌తో పని భారంపై చర్చిస్తుండగా.. 30 శాతం మంది నెలకు ఒకసారి కూడా మాట్లాడలేకపోతున్నారని నివేదించింది.

ఒత్తిడి ఇంత పని చేస్తోందా!

33% భారతీయ ఉద్యోగులు ఆఫీసుల్లో ఎక్కువ గంటలు గడపటం పని సంబంధిత ఒత్తిడికి ప్రధాన కారణమని సర్వే పేర్కొంది. దీనివల్ల 34 శాతం మందిలో గతంతో పోలిస్తే పని గంటలు పెరగడంతో ఏకాగ్రత కోల్పోతున్నట్టు గుర్తించింది. 31 శాతం మందిలో సహోద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించలేని పరిస్థితి కనిపించింది. మిగిలిన వారిలో పని ఉత్పాదకత, సామర్థ్యం కొరవడుతున్నట్టు తేల్చింది. ఉద్యోగానికి ఉండే డిమాండ్, హార్డ్ వర్క్ చేయాలనే తపన కూడా ఒత్తిడికి కారణంగా పలువురు ఉద్యోగులు అభిప్రాయపడ్డారు. 'ఉద్యోగులకు కార్యాలయాల్లో సానుకూల వాతావరణం ఉండాలి. అప్పుడు వారు మెరుగ్గా పని చేయగలుగుతారు. సాంకేతిక వనరులపై పెట్టుబడులు పెంచడం ద్వారా ఉద్యోగులపై కొంతమేర ఒత్తిడిని తగ్గించవచ్చు. ఇది ఆ సంస్థ స్థిరత్వానికి ఎంతో దోహదం చేస్తుంది' అని యూకేజీ ఇండియా కంట్రీ మేనేజర్ సుమిత్ దోషి చెప్పారు.

హంతకుడి దర్జాగిరి

విస్తుగొలుపుతున్న షేక్ దస్తగిరి తీరు



- వివేకాను చంపింది తానేనని స్పష్టీకరణ..
- ఆ మేరకు సీబీఐ వద్దా ఒప్పుకోలు
- అప్రూవర్‌గా మారగానే బెయిల్
- బయటకు వచ్చి సినిమా హీరో లెవల్లో బిల్డప్‌లు
- టీటెక్ రవి అండతో ఒక్కసారిగా దస్తగిరి లైఫ్ స్టైల్ ఛేంజ్

- వివరాలు 7లో



AKSHAYA TRITIYA OFFER

UPTO ₹200* OFF PER GRAM OF GOLD + EQUAL WEIGHT OF SILVER FREE

OFFER VALID FROM 12th-24th April, 2023

CMR JEWELLERY

For your golden moments !

ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ

చైన్లు	గాజులు	హారాలు	నెక్లెస్	రింగ్స్	నల్లపూసలు	ఇయర్ రింగ్స్	సిల్వర్ రెగ్యులర్ ఆర్టికల్స్ పై
3% నుండి V.A.	4% నుండి V.A.	7% నుండి V.A.	7% నుండి V.A.	9% నుండి V.A.	9% నుండి V.A.	9% నుండి V.A.	తరుగు మజూరి లేదు

స్వర్ణధార

మీ సురక్షితమైన భవిష్యత్తు కోసం

నేటి మీ పొదుపే రేపటి బంగారు ఆభరణముల కొనుగోలుకు మలుపు

బంగారు ఆభరణాల పై గరిష్ఠంగా 18%* వరకు తరుగు లేదు

మొదటి నెల ముందస్తు చెల్లింపు పై 10%* గిఫ్ట్ వోచర్ లభించును OR ఆకర్షణీయమైన బహుమతి కలదు

తరుగు మజూరి లేదు సిల్వర్ రెగ్యులర్ ఆర్టికల్స్ పై

*T&C Apply

shop online at www.cmrjewellery.com | CMRJewelleryIndia | CMRJewellery | 916 22 CARAT | 18K GOLD | LOW V.A. | HALLMARK GOLD

సి.బి.ఎం. కాంపౌండ్ 7799970090 | జడ్జి కోర్ట్ 8142330888 | గాజువాక 9052338222 | గోపాలపట్నం 8142330666 | విజయనగరం 9052332888
నర్సీపట్నం 8886636802 | శ్రీకాకుళం 9052338444 | కాకినాడ 8142339000 | రాజమహేంద్రవరం 8142339111 | అమలాపురం 8142264446
ఏలూరు 8142331777 | విజయవాడ 9133387115 | ఒంగోలు 9063276916 | తిరుపతి 9052336888 | కొత్తగూడెం 7670901503 | ఖమ్మం 7670901560

క్లుప్తంగా...

ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నర్ అభినందనలు



సాక్షి, అమరావతి: శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ సీ55/టెలియోస్–2 మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రోను గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ శనివారం అభినందించారు. సింగపూర్ ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన శాస్త్రవేత్తలను ప్రశంసించారు. పీఎస్ఎల్వీ–సీ55/టెలియోస్–2 మిషన్ విజయవంతంతో ఇస్రో సిగలో మరో కలికితురాయి చేరిందని గవర్నర్ పేర్కొన్నారు.

నేడు అప్పన్న చందనోత్సవం

స్వామికి తొలివిడతగా 120 కిలోల చందనం సమర్పణ



సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవం(స్వామి వారి నిజరూప దర్శనం) ఆదివారం జరుగనుంది. తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి సర్వదర్శనం ప్రారంభం కానుంది. ఈ సారి లక్ష యాభై వేల మంది భక్తులు వస్తారని అంచనా వేశారు. పాంచరాత్ర ఆగమశాస్త్రాన్ని అనుసరించి తెల్లవారుజామున ఒంటి గంట నుంచి దేవస్థానం అర్చకులు వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వామివారిపై ఉన్న చందనాన్ని వలిచి నిజరూపభరితుణ్ణి చేస్తారు. అనంతరం భక్తులకు ఉదయం 4 గంటల నుంచి దర్శనాలు ప్రారంభిస్తారు. రాత్రి 8.30 గంటల నుంచి సహస్ర ఘటాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారికి తొలివిడతగా మూడు మణుగుల చందనం (120 కిలోలు) సమర్పిస్తారు. చందనోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మల్లికార్జున ఆధ్వర్యంలో దేవస్థానం, రెవెన్యూ, జీవీఎంసీ, హెల్త్, ఆర్టీసీ, ఫైర్, పోలీస్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. తొలిసారిగా దేవస్థానం ఆన్‌లైన్ ద్వారా చందనోత్సవం టికెట్లను జారీ చేసింది.

త్వరలో రాయలసీమ ఎత్తిపోతల పనులు

పోతిరెడ్డిపాడు విస్తరణ పనులను పరిశీలించిన ఈఎన్‌సీ నారాయణరెడ్డి



పనులను పరిశీలిస్తున్న నారాయణరెడ్డి

జూపాడుబంగ్లా (నంద్యాల): రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి సంబంధించి బిల్లులు చెల్లించామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఇంజనీరింగ్ చీఫ్ నారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఆయన పోతిరెడ్డిపాడు విస్తరణ పనులను పరిశీలించారు. 0 నుంచి 16.5 కిలోమీటర్ల వరకు చేపడుతున్న ఎస్సారెమ్సీ(శ్రీశైలం రైట్ బ్రాంచ్ మెయిన్ కెనాల్) కాల్వ లైనింగ్, బెడ్డు పనులను తనిఖీ చేసి నాణ్యత లోపం తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. సీఎం నిర్దేశించిన లక్ష్యాలను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. సీఈ కబీర్‌బాషా, ఎస్ఈ రాంగోపాల్, ఈఈ మనోహర్‌రాజు, డీఈ హరినాథ్‌బాబు, నాగేంద్రకుమార్, మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అక్షయ తృతీయ ‘బంగారం’

రికార్డు స్థాయిలో ధర పెరిగినా వెనక్కు తగ్గని కొనుగోలుదారులు

- శని, ఆదివారాల్లో ప్రత్యేక అమ్మకాలు
- ప్రత్యేక డిస్కౌంట్లు ప్రకటిస్తున్న కార్పొరేట్ సంస్థలు
- రంజాన్ కలిసి రావడంతో పెరిగిన కొనుగోళ్లు



విజయవాడలో బంగారం కొనుగోలు చేస్తున్న దృశ్యం

సాక్షి, అమరావతి: అక్షయ తృతీయ సందర్భంగా రాష్ట్రంలోని పలు బంగారు నగల దుకాణాలు కొనుగోళ్లతో కళకళలాడాయి. స్వచ్ఛమైన బంగారం పది గ్రాముల ధర రూ.62,000 దాటినప్పటికీ వినియోగదారులు వెనుకాడలేదు. కోవిడ్ కారణంగా గత మూడేళ్లుగా అంతంతమాత్రంగా ఉన్న అమ్మకాలు ఈ ఏడాది బాగా పెరిగాయని వ్యాపారులు తెలిపారు. రోజువారీ అమ్మకాలతో పోలిస్తే అయిదురెట్లకు పైగా ఎక్కువ వ్యాపారం జరిగినట్లు చెప్పారు. అక్షయ తృతీయ పర్వదినం పేరుతో అమ్మకాలు పెంచుకోవడానికి కార్పొరేట్ సంస్థలు 15 రోజుల నుంచి భారీ ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రత్యేక డిస్కౌంట్లు ప్రకటించాయి. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల శనివారం ఉదయం ఏడు గంటల నుంచే అమ్మకాలు మొదలయ్యాయి. అర్ధరాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారమూ ప్రత్యేక అమ్మకాలు కొనసాగనున్నాయి. సాధారణంగా తిరుపతి పట్టణంలో సగటున రోజుకు రూ.10 కోట్ల వరకు బంగారు ఆభరణాల విక్రయాలు జరుగుతుంటాయని, కానీ శనివారం దానికంటే అయిదు రెట్లుకుపైగా ఎక్కువగా అమ్మకాలు జరిగాయని తిరుపతి జ్యువెలరీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జితేంద్ర కుమార్ తెలిపారు. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండటంతో కొనుగోళ్లు తక్కువగా ఉంటాయని అంచనా వేశామని, కానీ దానికి భిన్నంగా కొనుగోలుదారులు భారీగా బంగారాన్ని కొన్నారని విజయవాడలోని ఓ కార్పొరేట్ షాపు ప్రతినిధి ఒకరు తెలిపారు.

నగరాలకే పరిమితం

అక్షయ తృతీయ అమ్మకాలు కేవలం పట్టణాలు అందులోనూ కార్పొరేట్ జ్యూవెలరీ సంస్థలకే ఎక్కువగా పరిమితమయ్యాయి. విశాఖ, తిరుపతి, విజయవాడ, నెల్లూరు వంటి నగరాల్లోనే అక్షయ తృతీయ సందడి అధికంగా కనిపించింది. కేవలం కార్పొరేట్ సంస్థల్లో తప్ప చిన్న షాపుల్లో కొనుగోళ్లు అంతంత మాత్రంగానే జరిగినట్లు విశాఖ జ్యువెలరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మనోజ్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 50,000కుపైగా నగల దుకాణాలు ఉన్నప్పటికీ ఈ పండుగ అమ్మకాలు రెండొందల షాపులకే పరిమితమైనట్లు జ్యూవెలరీ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొంటున్నారు.

గతేడాది అక్షయ తృతీయ రోజుకు పది గ్రాముల బంగారం ధర రూ.53,000 ఉంటేనే కొనుగోళ్లకు అంతగా ముందుకు రాలేదని, సెంటిమెంట్ కోసం చాలా మంది నాణేలతో సరిపెట్టారని తెలిపారు. కానీ ఈ ఏడాది ధర ఎక్కువైనా కొనుగోళ్లు చేసినట్లు చెప్పారు. అక్షయ తృతీయ రోజునే పవిత్ర రంజాన్ పర్వదినం రావడం కూడా అమ్మకాలు పెరగడానికి కారణంగా వ్యాపారులు వివరించారు.

మంజీరా పుష్కరాలు ప్రారంభం

• తెలంగాణ

మెదక్: తెలంగాణలోని మెదక్ మండలం పేరూరు శివారులో మంజీరా నది (గరుడగంగ) పుష్కరాలను శనివారం తొగుట (రంగంపేట) పీఠాధిపతి మాధవానంద సరస్వతి ప్రారంభించారు. ఆయన నది ఒడ్డున సరస్వతి మాత ఆలయంలో అమ్మవారికి పూజలు చేశారు. గంగకు పూజలు నిర్వహించి హారతిచ్చి పుష్కరాలను ప్రారంభించారు. 2011లో ప్రస్తుత సీఎం కేసీఆర్ సతీసమేతంగా హాజరై ఈ పుష్కరాలను ప్రారంభించారు. ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు పుష్కర స్నానం చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 12 రోజుల పాటు పుష్కరాలు జరగనున్నాయి.

నీట్, ఈఏపీసెట్ విద్యార్థులకు ‘సాక్షి’ మాక్ టెస్ట్‌లు

- మే 2,3,4 తేదీల్లో పరీక్షలు
- ఏప్రిల్ 29 వరకు దరఖాస్తుల స్వీకరణ

సాక్షి ఎడ్యుకేషన్: ఎక్కువ మంది విద్యార్థుల లక్ష్యం..ఇంజనీరింగ్, లేదా మెడిసిన్. అధికశాతం మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్‌ను అందించే ఇంజనీరింగ్/మెడికల్ కోర్సుల్లో చేర్పించాలని కోరుకుంటున్నారు. అందుకు ఖర్చులకు వెనుకాడకుండా పిల్లలను కోచింగ్‌లో చేర్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్.. తెలుగు రాష్ట్రాల్లో ఇంజనీరింగ్/అగ్రికల్చర్ తదితర కోర్సుల్లో అడ్మిషన్ కల్పించే ఎంసెట్‌కు లక్షల మంది విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. వీరికి చేయూతనిచ్చేలా నిపుణుల ఆధ్వర్యంలో ఈఏపీసెట్, నీట్ పరీక్షలకు ‘సాక్షి’ మాక్ టెస్ట్‌లను నిర్వహించనుంది. ఈ పరీక్షలకు టెక్నాలజీ పార్ట్‌నర్‌గా మై ర్యాంక్ వ్యవహరిస్తోంది.

3 టెస్టులు..3 రోజులు..ఎప్పుడంటే..?

పరీక్షకు కొద్ది రోజుల ముందు వాస్తవ పరీక్షలాంటి వాతావరణంలో జరిగే సాక్షి మాక్ టెస్ట్‌లు రాయడం ద్వారా విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్థాయిని అంచనా వేసుకుని, దాన్ని మరింతగా మెరుగుపరచుకోవచ్చు. ఆసక్తి గల అభ్యర్థులు https://www.arenaone.in/mock ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.350/. రిజిస్ట్రేషన్‌కు ఏప్రిల్ 29 చివరి తేదీ. రిజిస్టర్ చేసుకున్న ఈ మెయిల్‌కు పరీక్ష హాల్ టికెట్ నంబర్ వస్తుంది. ఒక్కో స్ట్రీమ్‌కు (ఇంజినీరింగ్, అగ్రికల్చర్, నీట్) 3 టెస్ట్‌లుంటాయి. ఈ పరీక్షలను మే 2,3,4 తేదీల్లో నిర్వహిస్తారు. ఈ పరీక్షలను హాల్ టికెట్ నంబర్ (యూజర్ నేమ్), ఫోన్ నంబర్ (పాస్‌వర్డ్)తో ఆ 3 రోజుల్లో ఇంటి నుంచే.. ఎప్పుడైనా లాగిన్ అయ్యి రాసుకోవచ్చు. పరీక్ష ముగిసిన వెంటనే స్కోర్‌ను కూడా చెక్ చేసుకోవచ్చు. మాక్ పరీక్షలను https://sakshimocktest.-myrank.co.inలో నిర్వహిస్తారు. టెస్ట్ ‘కీ’ని మే 5న ఇదే వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. మరిన్ని వివరాలకు 96666 97219, 99126 71555, 70757 09205 లను సంప్రదించవచ్చు.

ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపు అనుమతి 3 నుంచి 8 ఏళ్లకు పెంపు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు అనుమతిని ప్రస్తుతం ఉన్న 3 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు ప్రభుత్వం పెంచింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వీటి ప్రకారం.. ఉన్నత పాఠశాలలు గుర్తింపు కోసం సిబ్బంది, విద్యార్థి, లేబొరేటరీ, లైబ్రరీ, కంప్యూటర్ గది పరికరాల కోసం తగిన వసతిని కలిగి ఉండాలి. అలాగే ఉపాధ్యాయ–విద్యార్థి నిష్పత్తిని ఎప్పటికప్పుడు పాటించాలి. బాలికలు, బాలురు, దివ్యాంగులు, సిబ్బందికి వేర్వేరుగా మరుగుదొడ్లు ఉండాలి. తాగునీరు, ఆట స్థలం, అగ్నిమాపక ఏర్పాట్లు, పార్కింగ్, తదితర నిబంధనలు పాటించాలి. అర్హత కలిగిన సిబ్బందిని నియమించాలి. పబ్లిక్ పరీక్షల్లో వరుసగా మూడేళ్లు 20 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత ఉంటే మూసేసే అధికారం విద్యా శాఖకు ఉంటుంది. విద్యార్థుల అడ్మిషన్, సిబ్బంది నియామకం, ఇతర విద్యాపరమైన పరిపాలనా వ్యవహారాలకు సంబంధించి అధికారులు జారీ చేసిన అన్ని సూచనలను విద్యా సంస్థలు పాటించాలి. ఏటా సెప్టెంబర్ 30లోపు ఆ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యా సంస్థ నిర్ణీత ప్రొఫార్మాలో వార్షిక పాలనా నివేదికను సమర్పించాలి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్దేశించిన అన్ని ఇతర షరతులను పూర్తి చేయాలి. కాగా ప్రైవేటు పాఠశాలల గుర్తింపును 8 ఏళ్లకు పెంచడంపై ఎమ్మెల్సీలు కల్పలత, రామచంద్రారెడ్డి, చంద్రశేఖరరెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.


విజయవాడలో గ్లోబల్ ఫుడ్ బాస్కెట్

- 28, 29 తేదీల్లో ఫుడ్ ప్రాసెసింగ్‌పై అంతర్జాతీయ సదస్సు
- హాజరుకానున్న 12 దేశాల ప్రతినిధులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ (జీఎఫ్‌బీ)–2023 పేరిట విజయవాడలో ఈ నెల 28, 29 తేదీల్లో అంతర్జాతీయ సదస్సును జరగనుంది. మాన్యుఫాక్చరర్స్ సర్వీసెస్ అండ్ మార్కెటింగ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఎంఎస్ఎంఈసీసీ) ఆధ్వర్యాన నిర్వహించనున్న ఈ సదస్సులో 12కు పైగా దేశాలకు చెందిన నిపుణులు పాల్గొంటారు. ఈ సదస్సులో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానం వివరాలను తెలియజేయడంతోపాటు ఈ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విస్తృతంగా చర్చిస్తామని ఎంఎస్ఎంఈసీసీ చైర్మన్ దేవరాజ్ దాసరి తెలిపారు. ముఖ్యంగా టెక్నాలజీ, క్రెడిట్ లింకేజీ, మార్కెటింగ్, ఎగుమతి అవకాశాలు, నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై నిపుణులతో చర్చలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సదస్సుకు 300 మందికి పైగా ఎంఎస్ఎంఈ ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, పశుపతి కుమార్ పర్సా, నరేంద్ర తోమర్ హాజరవుతారని వివరించారు. ఈ ఏడాదిని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడంతో గ్లోబల్ ఫుడ్ బాస్కెట్ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సు సందర్భంగా ఫుడ్ ప్రాసెసింగ్ ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

త్రైమాసిక నివేదికలివ్వండి

- విద్యుత్ సబ్సిడీలపై డిస్కంలకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశం
- తప్పుడు సబ్సిడీ బిల్లులు ఉంటే జరిమానా విధించే అవకాశం
- అన్నీ సక్రమంగా ఉన్న డిస్కంలకే కేంద్ర పథకాల ద్వారా నిధులు



సాక్షి, అమరావతి: విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి త్రైమాసిక నివేదికలు సమర్పించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. వివిధ పథకాల ద్వారా రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు ఇస్తున్న రాయితీ విద్యుత్‌కు సంబంధించిన ఆడిట్ వివరాలు, బిల్లుల లెక్కలను ఏపీఈఆర్సీకి ఇవ్వాల్సిందిగా మన రాష్ట్ర డిస్కంలకు సూచించింది. అక్కడి నుంచి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సీఈఆర్సీ) సేకరిస్తుందని తెలిపింది. ఒకవేళ డిస్కంలు చెబుతున్న లెక్కల్లో తేడాలున్నట్టు తేలితే కేంద్రం నుంచి ప్రస్తుతం డిస్కంలకు అందుతున్న రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం స్కీమ్ (ఆర్డీఎస్ఎస్) ప్రోత్సాహకాలను నిలిపివేస్తామని, జరిమానాలు కూడా విధిస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు డ్రాఫ్ట్ ఎలక్ట్రిసిటీ రూల్స్ 2005కి సవరణ చేయాలని నిర్ణయించిన కేంద్రం రాష్ట్రాలకు సమాచారం పంపింది. ఈ నిబంధనల ప్రకారం.. విద్యుత్ సబ్సిడీ, దాని అకౌంటింగ్‌ను క్రమబద్ధీకరించాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. విద్యుత్ సబ్సిడీ పంపిణీ వివరాలను డిస్కంల నుంచి తీసుకోనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యూనిట్ సబ్సిడీకి సబ్సిడీ కేటగిరీ, వినియోగదారుల కేటగిరీ వారీగా వినియోగించే విద్యుత్‌కు సంబంధించిన కచ్చితమైన లెక్కల ఆధారంగా డిస్కం సబ్సిడీ డిమాండ్‌ను పెంచారా లేదా అనే వివరాలు నివేదికలో ఉండాలని పేర్కొంది. విద్యుత్ చట్టంలోని సెక్షన్–65 ప్రకారం సబ్సిడీకి సంబంధించిన వాస్తవ చెల్లింపు వివరాలు, ఇతర సంబంధిత వివరాల్లాగే చెల్లించాల్సిన సబ్సిడీ, చెల్లింపులో అంతరం వివరాలు కూడా నివేదికలో ఉండాలని చెప్పింది. దీనిపై అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

‘టైమ్ ఆఫ్ డే’ విధానానికీ సవరణ

రోజులో గంటల లెక్కన విద్యుత్ ధరల ప్రకారం బిల్లులు విధించే ‘టైమ్ ఆఫ్ డే’ విధానంలోనూ సవరణలు చేయాలని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతానికి కొన్ని పరిశ్రమలకే పరిమితమైన ఈ పద్ధతిని అన్ని పరిశ్రమలు, వాణిజ్య సర్వీసులకు వర్తింపజేసేలా ముసాయిదా విద్యుత్ (వినియోగదారుల హక్కులు) సవరణ నిబంధనలు–2023 పేరిట కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసి.. రాష్ట్రాలు, విద్యుత్ సంస్థల నుంచి అభిప్రాయాలు తీసుకుంది. ఈ నిబంధనలు అమలులోకి వస్తే విద్యుత్ డిమాండ్ గరిష్ఠంగా (పీక్) ఉండే వేళల్లో వాడిన విద్యుత్‌కు అధిక చార్జీలు విధించే అవకాశం ఉంది. అదే సమయంలో డిమాండ్ తక్కువగా ఉండే వేళల్లో వినియోగించిన విద్యుత్ చార్జీల్లో 20 శాతం వరకూ రాయితీ లభించనుంది. అయితే, ఇందుకోసం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించింది.



నీ కృప ఆకాశం కంటె ఎత్తయినది.
నీ సత్యం మేఘమండలం వరకు వ్యాపించియున్నది.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం, **తిథి:** శు.తదియ ఉ.8.11 వరకు, తదుపరి చవితి, **నక్షత్రం:** రోహిణి రా.1.02 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** సా.4.41 నుండి 6.21 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.32 నుండి 5.23 వరకు, **అమృతఘడియలు:** రా.9.43 నుండి 11.23 వరకు, అక్షయతృతీయ.

సూర్యోదయం : 5.43
సూర్యాస్తమయం : 6.13
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

అమిత్ షా (హోం మంత్రి)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

శుక్రవారం మధ్యాహ్నం దేవణహళ్లి బయల్దేరి కూడా.. అక్కడ కుండపోతగా వర్షం కురుస్తోందని తెలియడంతో ఆఖరి నిమిషంలో ఆగిపోవలసి వచ్చింది. ఆ రోజు రాత్రి.. 18వ శతాబ్దపు మనిషి ఒకరు నా కలలోకి వచ్చారు!

నేను గానీ, మోదీజీ గానీ, మిగతా నిజమైన భారతీయులు ఎవరైనా గానీ ఇష్టపడేందుకు అణు మాత్రం కూడా అవకాశమే లేని ఆ మనిషి.. తన నడుముకు ఖడ్గం వంటిదేదీ లేకుండానే నాకు కనిపించాడు!

"ఏంటిలా ఢిల్లీ వచ్చావు?" అని ఈసడింపుగా ఆ మనిషిని అడిగాను.

"మీరెందుకు దేవణహళ్లికి రాలేదు అని నేను మిమ్మల్ని అడిగానా అమిత్ జీ?" అని అతడు నవ్వుతూ నన్ను ప్రశ్నించాడు!

అతడి నవ్వు నాకు నచ్చలేదు.

"నువ్వు ఢిల్లీ రావడం గురించి నేను అడిగితే, నేను దేవణహళ్లి రాకపోవడం గురించి నువ్వు అడుగుతున్నావు! యావత్ దక్షిణభారతదేశాన్ని చేజిక్కించుకునేందుకు ఫ్రెంచి వాళ్లతో కలిసి బ్రిటిష్‌వాళ్లపై యుద్ధం చేసిన అరబ్బువి కదా నువ్వు.. ఇలాగే



తిరకాసుగా మాట్లాడతావు.." అన్నాను.

ఆ మాటకు అలలు అలలుగా నవ్వాడు.

"ముందా నవ్వు ఆపు.." అన్నాను.

"నవ్వును ఆపుకోవడమంటే తల దించుకోవడమే. నేనెందుకు తలదించుకోవాలి అమిత్‌జీ.." అన్నాడతడు!

"దించుకోవద్దులే. చెప్పు.. నువ్వు ఢిల్లీ ఎందుకు వచ్చినట్లు?" అన్నాను.

"మీరు దేవణహళ్లి వస్తే మిమ్మల్ని కలవాలనుకున్నాను. మీరు దేవణహళ్లి రాలేదు కనుక నేనే ఢిల్లీ వచ్చాను.." అన్నాడు.

"ఏం పని నాతో?!" అన్నాను.

"దేవణహళ్లి నా జన్మస్థలం అమిత్‌జీ. మీరు అక్కడికే వచ్చి అక్కడి నుంచే మీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని ఏర్పాట్లు చేసుకున్నారు. మీరు మీ భారీ కటౌట్‌లతో కర్ణాటకలోని మొత్తం సీట్లన్నీ గెలవొచ్చు. దేవణహళ్లిలో మాత్రం ఎప్పటికీ గెలవలేరు. ముందెన్నడూ గెలవలేదు. మీదెన్నడూ గెలవలేరు. గెలుస్తామని కలలేమైనా ఉంటే వాటిని కనడం మానండి. ఈ మాట చెప్పడానికే ఢిల్లీ వచ్చాను.." అన్నాడు!!

కల అనే మాటకు నాకు దిగ్గున మెలకువ వచ్చింది! నడుముకు ఖడ్గం లేని ఆ మనిషి కనిపించలేదు!!

టైమ్ ఎంతైందో చూశాను. అది మోదీజీకి ఫోన్ చేసే సమయమైతే కాదు. అయినా చేశాను.

"టిప్పు సుల్తాన్ నా కలలోకి వచ్చాడు మోదీజీ. అది దేనికి సంకేతం అయ్యుండొచ్చని అడిగేందుకే మీకు ఫోన్ చేశాను.." అన్నాను.

పెద్దగా నవ్వారు మోదీజీ.

"బిలావల్ భుట్టో వచ్చే నెలలో ఇండియా వస్తున్నాడు. అది దేనికి సంకేతం అవుతుంది చెప్పండి అమిత్‌జీ! ఇదీ అంతే.." అన్నారు.

"కలలో ఇంకొకటి కూడా గమనించాను మోదీజీ. టిప్పు సుల్తాన్ నడుముకు ఖడ్గం వేలాడుతూ కనిపించలేదు! అందులోని గూఢార్థం ఏమై ఉంటుంది?" అని అడిగాను.

మళ్లీ నవ్వారు ఆయన.

"కలల శాస్త్రమో, ఖడ్గ శాస్త్రమో టిప్పు సుల్తాన్ మీ కలలోకి ఖడ్గం లేకుండా రావడం లోని గూఢార్థాన్ని వివరించలేవు అమిత్‌జీ. కర్ణాటక శాస్త్రాన్ని తిరగేయండి. టిప్పు తన ఏడున్నర కిలోల బరువైన ఖడ్గాన్ని మన దేవణహళ్లి క్యాండిడేట్ మునిస్వామప్ప నెత్తిపై రెండు సన్నటి వెంట్రుకలతో వేలాడకట్టి, అక్కడి నుంచి సరాసరి మీ కలలోకి వచ్చి ఉంటాడు.." అన్నారు.

గ్రేట్ ఎనాలిసిస్!!

ఖడ్గం కోసం వెతికితే రెండు వెంట్రుకలు కూడా బయటపడ్డాయి! ఒక వెంట్రుక ఎల్.ఎన్. నారాయణస్వామి.. జె.డి.(ఎస్) అభ్యర్థి. రెండో వెంట్రుక కె.హెచ్.మునియప్ప.. కాంగ్రెస్ క్యాండిడేట్.

"మీరు బ్రిలియంట్ మోదీజీ" అన్నాను.

"ఖడ్గం లేకుండా కలలోకి వచ్చాడని కనిపెట్టిన మీకంటేనా?" అని నవ్వారు మోదీజీ.

గాడ్‌ఫాదర్ ఆఫ్ డర్టీ పాలిటిక్స్!



గాడ్‌ఫాదర్ నవల ఎపిగ్రాఫ్...

బిహైండ్ ఎవ్రీ ఫార్చ్యూన్, దేర్ ఈజ్ ఎ క్రైమ్!

(ప్రతి అదృష్టం వెనుక నేరమో, ఘోరమో ఉంటుందని తాత్పర్యం.)

ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి రెండు దారులుంటాయి. ఒకటి: స్వయంకృషి, రెండు: అదృష్టం.

మొదటి దారిలో వెళ్లడానికి పట్టుదల కావాలి. ప్రతిభ ఉండాలి. ఏళ్లకేళ్లు నిరీక్షించాలి. కష్టాల కొలిమిలో సానబట్టుకోవాలి. అడ్డంకులను ఓర్పుగా అధిగమించగలగాలి. హై రిస్క్ రోడ్!

రెండో దారి అదృష్టం. కొంతమందికి యథాలాపంగా లాటరీ మాదిరిగా తగలొచ్చు. వీరి సంఖ్య బహుస్వల్పం. కోటి కొక్కరు ఉండవచ్చు. అదృష్టవంతుల్లో అత్యధికులు అక్రమార్కులే! మాకియవెలీ శిష్యులే. మోసం, కపటం వారి స్వభావం. చట్టం, న్యాయం వీరికి పట్టవు. నిత్యం ఉషోదయంతోపాటు ఓ అసత్యాన్ని వెలిగిస్తారు. వక్రమార్గదర్శులు వీరు.

అరవయ్యేళ్ల కింద ఈ రెండో దారిలో బయల్దేరిన ఒక పెద్దమనిషి నమ్మకం అనే మాట గొంతు నులిమి, విశ్వసనీయతకు శిలువేసి, మెట్టుమెట్టుకూ చట్టాన్ని ఉల్లంఘిస్తూ పైస్థాయికి చేరి స్వార్థశక్తులకు మార్గదర్శిగా నిలబడిపోయారు.

నేర సామ్రాజ్యాల అంతిమ లక్ష్యం 'పవర్' మీద పట్టు బిగించడమే! ఈ మార్గదర్శి కూడా అదే బాటలో పయనించారు. పిడికిట్లోకి 'పవర్'ను తెచ్చుకున్నారు. చట్టాలను కాలదన్నారు. జనం సొమ్ముతో వేలకోట్లకు పడగెత్తారు. పైకి మాత్రం ధర్మప్రబోధకుడి మాదిరిగా ఫిలిం సిటీలో పీఠం వేసుకొని కూర్చున్నారు. ఒక దశలో ముక్కోటి దేవతలను కూడా తన కాంపౌండ్‌లోకే తెచ్చేసుకుందామని ఆలోచించారు. 'ఓం సిటీ' పేరుతో ఓ ప్రణాళిక తయారుచేసుకున్నారు. దైవకార్యంగా భావించి ఇంకో



జనతంత్రం

వర్ధెల్లి మురళి

నాలుగొందల ఎకరాలను కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నారు. కానీ, దైవకృప లేకపోవడం వల్ల అది అక్కడే ఆగిపోయింది.

రామోజీ కొందరికి స్వామీజీ. కొందరికి కులగురువు. రాజకీయ, వ్యాపార రంగాల్లోని స్వార్థశక్తులకు గాడ్‌ఫాదర్. ఈ గాడ్‌ఫాదర్‌కు పట్టిన ప్రతి అదృష్టం వెనుక నేరం ఉంది. ఘోరం ఉంది. అసత్యముంది. మోసం, దగా దాగున్నాయి. ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని స్వార్థశక్తుల రాజకీయ వేదికగా మార్చడంలో కీలకపాత్ర రామోజీదే! ఇందుకు ఆయనకు కలిసొచ్చిన అస్త్రం చంద్రబాబు. వ్యాపార రంగంలోని తన లక్షణాలను రాజకీయ రంగంలో కలిగి వున్న అపూర్వ సహోదరునిగా ఆయనకు బాబు కనిపించారు. ఇద్దరూ సుందోపసుందుల వలె కలిసిపోయారు. మీడియాను మాఫియాగా మార్చిపారేశారు. గోబెల్స్ ప్రచారాలతో చెలరేగిపోయారు. ముప్పయ్యేళ్లుగా తెలుగునాట వీరు సృష్టించిన రాజకీయ కాలుష్యపు విషప్రభావం ఇంకా కొనసాగుతూనే ఉన్నది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనకు వ్యతిరేకంగా ఈ ముఠా సృష్టిస్తున్న అసత్య ప్రచారం, కల్పిస్తున్న కట్టుకథలు, సృష్టిస్తున్న విద్వేషం, కక్కుతున్న విషం... ప్రపంచ చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా కనీవినీ ఎరుగని స్థాయికి చేరుకున్నది.

మార్గదర్శి ఫైనాన్షియర్స్, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల నిర్వహణలో రామోజీరావు యథేచ్ఛగా నిబంధనలను ఉల్లంఘించిన అంశాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. ఇంతకాలం రామోజీని మీడియా మొఘల్‌గా, పద్మభూషణుడిగా అమాయకంగా నమ్మిన జనం ముక్కున వేలేసుకుంటున్నారు. ఆయన అరవయ్యో దశకంలో వేసిన తొలి అడుగే వంచన, ద్రోహచింతన అనే థీమ్‌తో పడింది. తొలి భాగం 'రామోజీ: ది రైజ్' నమ్మకద్రోహంతోనే మొదలైంది. చంద్రబాబు అధికారంలో ఉన్నంతకాలం రెండో భాగం 'రామోజీ: ది రూల్' నడిచింది. ఇప్పుడిక ఆఖరిభాగం 'రామోజీ: ది ఫాల్' విడుదలకు సిద్ధంగా ఉన్నది. అందుకే పతన భయం రామోజీ మీడియాను వణికిస్తున్నది. అదుపు తప్పిన ఉన్మాదంతో అది ఊరేగుతున్నది. అన్ని విలువలనూ విప్పేసి నగ్నంగా నర్తిస్తున్నది.

కృష్ణా జిల్లా జొన్నపాడుకు చెందిన జీజే రెడ్డి అనే ఆయన ఆరోజుల్లో ఢిల్లీలో చక్రం తిప్పుతుండేవాడు. 1960, 70 దశకాల్లో అధికార, రాజకీయ వర్గాల్లో ఆయన పలుకుబడి పతాక స్థాయిలో ఉండేది. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగం కోసం ఢిల్లీకి వెళ్లిన రామోజీ సొంత జిల్లావాడైన జీజే రెడ్డి దగ్గర గుమాస్తాగా కుదురుకున్నాడు. మార్గదర్శి, ఈనాడు పత్రికల స్థాపన జీజే రెడ్డి ఆలోచనే అని అప్పటి రామోజీ సహచరులు చెబుతున్నారు. మార్గదర్శిలో పెద్దమొత్తంలో పెట్టుబడులు కూడా ఆయనవే! రామోజీ ప్రారంభ వాటా 10 రూపాయలు మాత్రమే! 'ఈనాడు'కు ఆదిలో పెట్టుబడిని సమకూర్చింది కూడా జీజే రెడ్డేనని చెబుతారు. విశాఖ ఎడిషన్ కోసం తన పలుకుబడితో తూర్పు జర్మనీ నుంచి సెకండ్ హ్యాండ్ ప్రింటింగ్ మిషన్ కూడా ఆయన తెప్పించారట. జీజే రెడ్డి ద్వారా ఢిల్లీలోని పలుకుబడి గల నాయకులతో రామోజీ కూడా పరిచయాలు పెంచుకున్నాడు. తర్వాత కాలంలో తన వ్యాపార సామ్రాజ్య విస్తరణకు ఈ పరిచయాలు పనికొచ్చాయి. 1977లో జీజే రెడ్డి మీద దేశద్రోహం కేసు నమోదైంది. కేసును విచారించిన ఢిల్లీ కోర్టు ఆయనను ద్రోహిగా నిర్ధారించింది. ఆయన ఆస్తులన్నీ జప్తు చేయాలని ఆదేశించింది. ఆయన దేశం విడిచి పారిపోయారు. ఆస్తులన్నీ జప్తు చేశారు. కానీ రామోజీ సంస్థల్లో ఉన్న అధికారిక షేర్లను ఆయన ప్రభుత్వానికి సరెండర్ చేయలేదు. జీజే రెడ్డి పారిపోయే నాటికి డైరెక్టర్ హోదాలో 'మార్గదర్శి'లో ఆయనకున్న షేర్లు ప్రభుత్వానికి చెందుతాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకనో ప్రభుత్వం కూడా చొరవ చూపలేదు. ఆ తర్వాత కాలంలో జీజే రెడ్డి కుమారుడు ఆస్తుల విషయంలో రామోజీని కలిశాడట! కానీ రామోజీ మాత్రం అతడిని చీకొట్టి పంపించాడని తెలిసింది. అలా మొదలైంది 'రామోజీ: ది రైజ్'.

'ఈనాడు'ను మొదట విశాఖపట్నం నుంచి ప్రారంభించారు. అందుకోసం సీతమ్మధారలో 2.78 ఎకరాల స్థలాన్ని, అందులో 40 వేల అడుగుల్లో నిర్మితమైన భవనాలను నెలకు మూడు వేల చొప్పున 33 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నారు. భూమి యజమాని పేరు మంతెన ఆదిత్యవర్మ. గడువు ముగిసిన తర్వాత వర్మ ఖాళీ చేయమని అడిగినా రామోజీ అంగీకరించలేదు. దానితో ఆయన కేసు వేశారు. ఇదిలా ఉండగా అందులో ఉత్తర భాగంలో కొంత భూమిని రోడ్డు వేయడానికి ప్రభుత్వం తీసుకున్నది. ఇందుకు బదులుగా వెనుక వైపున్న స్థలాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధపడింది. లెక్కప్రకారం ప్రభుత్వం ఇచ్చే స్థలం భూయజమాని ఆదిత్యవర్మకు చెందాలి. కానీ పలుకుబడితో రామోజీ తన కొడుకు పేరు మీద రిజిస్టర్ చేశారు. వర్మ దాని మీద కూడా కేసు వేశారు. అసలు రోడ్డుకు తాను స్థలమే ఇవ్వలేదనీ, ముందునుంచే అక్కడ రోడ్డు ఉన్నదనీ జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను ఫోర్జరీ చేసి రామోజీ కోర్టుకు సమర్పించారు. అది ఫోర్జరీ డాక్యుమెంట్‌గా కోర్టులో నిర్ధారణ అయింది. కుట్ర, ఫోర్జరీ, మోసపూరిత చర్యల కింద రామోజీపై కేసులు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇదీ రామోజీ ఘనచరిత. 'ఈనాడు' విజయవాడ, హైదరాబాద్ స్థలాల విషయంలోనూ యజమానులను రామోజీ ముప్పతిప్పలు పెట్టాడు. విజయవాడ స్థలం స్వయానా ఆయన తోడల్లుడు 'డాల్ఫిన్' అప్పారావుకు చెందినది. రామోజీ మోసపూరిత చర్యల గురించి అప్పారావు పలుమార్లు బహిరంగంగానే చెప్పుకొచ్చారు. ఆయనకు మానవత్వం లేశమాత్రమైనా లేదనీ, ఆయనొక పయోముఖ విషకుంభమనీ అప్పారావు తీవ్రంగా విమర్శించారు.

రామోజీ ఫిలిం సిటీలోని భూముల విషయంలో జరిగిన అక్రమాలకు లెక్కేలేదు. అసైన్డ్ భూములను, చెరువు భూములను, పోరంబోకు భూములను కబ్జా చేశారు. అవే కాకుండా ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని దారుణంగా ఉల్లంఘించారు. ఫిలిం సిటీలో 1,363 ఎకరాలు సీలింగ్ చట్టానికి మించి ఉన్నదని రెవిన్యూ అధికారులు సర్వే చేసి నిర్ధారించారు. నోటీసులిచ్చారు. కథ అక్కడే ఆగిపోయింది. రామోజీ ఆక్రమించిన భూముల్లో 500 మంది స్థానిక పేదలకు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఇళ్లస్థలాలు మంజూరు చేసింది. వాటిని లబ్ధిదారులకు ఇప్పించడంలో అధికారులు, స్థానిక నేతలు ఇప్పటికీ చొరవ చూపలేకపోతున్నారు. ఫిలింసిటీలో చిట్‌ఫండ్ కంపెనీకి కూడా 137 ఎకరాల భూమి ఉన్నది. ఇది చందాదారుల సొమ్ముతో కొన్నారా? కమీషన్ సొమ్ముతో కొన్నారా? అనే అంశంపై క్లారిటీ లేదు.

నాన్‌బ్యాంకింగ్ సంస్థలు ప్రజల నుంచి డిపాజిట్లు వసూలు చేయకూడదన్న ఆర్బీఐ చట్టాన్ని ఉల్లంఘించి మార్గదర్శి ఫైనాన్షియర్స్ పేరు మీద సుమారు 2,600 కోట్ల డిపాజిట్లు వసూలు చేశారు. అప్పటి పార్లమెంట్ సభ్యుడు ఉండవల్లి అరుణ్‌కుమార్ కేంద్ర ఆర్థికశాఖ, ఆర్బీఐలకు ఫిర్యాదు చేశారు. రామోజీ చేసిన వితండవాదాన్ని ఆర్బీఐ అంగీకరించలేదు. సంస్థపై కేసు నమోదు చేయాలని సూచించింది. ఆమేరకు కేసు పెట్టారు. డిపాజిట్ల మొత్తాన్ని తిరిగి చెల్లించేస్తానని ఆర్బీఐకి రామోజీ లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. హడావిడిగా ఫైనాన్షియర్స్ సంస్థను మూసేశారు. కేసు దర్యాప్తులో ఉండగా అలా మూసేయడం కూడా నేరం. చేసిన తప్పుల తాలూకు ఆధారాలు దొరక్కుండా ఆయన ఆ నేరానికి ఒడిగట్టారు. డిపాజిటర్ల జాబితాను కూడా ఈనాటికీ విడుదల చేయలేదు. అది విడుదల చేస్తే తప్ప అది నల్లధనమో, తెల్లధనమో నిర్ధారణ కాదు. తాజాగా ఏపీ ప్రభుత్వం, ఉండవల్లి అరుణ్‌కుమార్‌ల చొరవతో జాబితా వెల్లడించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఏం చేస్తారో చూడాలి!

ఫైనాన్షియర్స్‌ను మూసివేసినా ఆ తరహా వ్యాపారాన్ని చిట్‌ఫండ్స్ ముసుగులో కొనసాగిస్తున్నారని వెల్లడవుతున్నది. 1982 కేంద్ర చట్టం ప్రకారం చిట్‌ఫండ్ సంస్థలు ఇతర వ్యాపారాలు చేయరాదు. కానీ, చిట్‌ఫండ్ కంపెనీ తన చందాదారుల సొమ్మును ఉషాకిరణ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లోకి, మార్గదర్శి చిట్‌ఫండ్స్ కర్ణాటక, తమిళనాడు విభాగాల్లోకి అక్రమంగా తరలించి వ్యాపారాలు చేస్తున్నది. కేవలం కమీషన్ సొమ్ముతో ఉషాకిరణ్ మీడియాలో 88.50 శాతం వాటా చిట్‌ఫండ్స్‌కు దాఖలా పడటం సాధ్యం కాదు. ఉషాకిరణ్ మీడియా పేరు మీద ఫిలింసిటీలో వందల ఎకరాల భూములు, ఆ భూముల్లో వెలసిన నిర్మాణాలున్నాయి. మరి మార్గదర్శి చిట్‌ఫండ్స్ చందాదారులకు ఆ భూముల్లో గానీ, అక్కడి వ్యాపారంలో గానీ వాటా ఉండాలా వద్దా అనే విషయం కూడా ఆలోచించాలి. చిట్‌ఫండ్స్ అక్రమాలపై ఏపీ సీఐడీ అధికారుల దర్యాప్తు జరుగుతున్నది. ఇంకెన్ని అక్రమాలు బయటపడతాయో చూడాలి.

ఇవి కొన్ని మాత్రమే. ఒక నేర సామ్రాజ్యపు దుర్నీతికి సంబంధించిన శాంపుల్స్ మాత్రమే. అయితే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నందు వలన దాని కుదుళ్లు కదులుతున్నాయి. ఫైనాన్షియర్స్ డిపాజిటర్ల జాబితా వెల్లడయితే అజ్ఞాతంలో ఉన్న ఇంకొందరు అవినీతి చక్రవర్తుల భాగోతం కూడా బయటపడవచ్చు. రాజధాని భూముల బినామీల వెనుక దాక్కున్న వారి బండారం కూడా ఇంకా బయటపడాల్సిన అవసరం ఉన్నది. అందుకే ఈ రాజకీయ – వ్యాపార ముఠా బెంబేలెత్తిపోతున్నది. ముఠా చేతిలో ఉన్న మీడియాను విచ్చలవిడిగా దుర్వినియోగపరుస్తున్నది. కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధిపై ముసుగులు వేయాలని తాపత్రయపడుతున్నది. అభూతకల్పనలతో కూడిన రసాయన బాంబులను ప్రయోగిస్తున్నది. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ అగ్రస్థానంలో నిలబడినట్టు ప్రాజెక్ట్స్ టుడే సర్వేలో వెల్లడైతే యెల్లో మీడియా కళ్లు మూసుకుంది. జీడీపీ వృద్ధిరేటులో 11.43 శాతంతో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉంటే అది వారికి అసలు వార్తే కాదు. ఆహార ధాన్యాల దిగుబడిలో 20 శాతం వృద్ధిని నమోదుచేసి రికార్డు సృష్టిస్తే ఆ వార్తనూ తొక్కేశారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకానికి దేశంలో అత్యుత్తమ పంటల బీమా స్కీమ్‌గా గౌరవం లభిస్తే వారి చెవికెక్కలేదు. ఆర్బీకే తరహా సేవలను తమ రాష్ట్రాల్లో అమలుచేయడానికి ఇప్పటికే అరడజను రాష్ట్రాలు ముందుకొస్తే వారికి కనిపించలేదు. తమ అక్రమాలను, అరాచకాలను కప్పిపుచ్చుకోవడానికి ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే ఆ కూటమి ఏకైక ఎజెండా. అందుకోసం ఏ గడ్డి కరవడానికైనా సిద్ధం!

vardhelli1959@gmail.com

చెత్త కాగితాల గుట్ట 'ఈనాడు', గోబెల్స్‌ను తలదన్నిన రామోజీ: ఎన్టీఆర్



"రామోజీ దుర్మదాంధుడు, స్వార్థపరుడు. నాపై కక్ర పెత్తనం చేయాలని చూశాడు. అసత్యాన్ని అందలమెక్కించడమే అతని లక్ష్యం. తిమ్మిని బమ్మిని చేయడమే అతని నైజం. ఇక చరిత్ర పెంట కుప్పల్లోనే మిగులుతాడు. జనం నిలదీసే రోజు ఎంతో దూరంలో లేదు. పత్రిక చేతిలో ఉందని చెత్తరాతలు రాస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారు."

(వెన్నుపోటు అనంతరం ఒక ఇంటర్వ్యూలో ఎన్టీఆర్)

అనారోగ్యంతో మంచం మీద ఉంటే కాగితాల మీద సంతకాలు తీసుకున్నారు: సుమన్



"ఆస్పత్రిలో ఉన్నాను. రేడియేషన్ జరుగుతున్నది. నాన్నగారు కాల్ చేశారు. గ్లాస్ పట్టుకోవడానికి కూడా ఓపిక లేని పరిస్థితి. కార్డ్‌లెస్ ఫోన్ చెవి దగ్గర పెట్టారు అమ్మ. ఆయన నానామాటలు అంటున్నారు. నాకు ఒక్కటే ఏడుపు. అమ్మ వారిస్తోంది. అటువంటి సమయంలో నన్ను సపోర్ట్ చేయాల్సింది పోయి నానామాటలు అనాలా అని బాధపడ్డాను. ఇంట్లో మంచం మీద విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కాగితాల మీద సంతకాలు తీసుకొని 'ఈటీవీ'ని నా నుంచి దూరం చేశారు."

('సాక్షి' ఇంటర్వ్యూలో రామోజీ కుమారుడు సుమన్)

రామోజీని పెంచి పోషించింది మా నాన్నే: యూరీ రెడ్డి




"మా నాన్న జీజే రెడ్డి 'మార్గదర్శి' వ్యవస్థాపక డైరెక్టర్లలో ఒకరు. దాని సీడ్ క్యాపిటల్ కూడా ఆయనదే. మా నాన్న ఎన్నోసార్లు ఈ విషయం చెప్పారు. మార్గదర్శి, నవభారత్ ఎంటర్‌ప్రైజెస్ వంటి కంపెనీలన్నీ ఇంటర్ లింక్డ్ అని చెప్పారు. మరణశయ్యపై నుంచి ఒక తండ్రి కుమారునితో చెప్పిన విషయాలను మీతో పంచుకుంటున్నాను. డాల్ఫిన్ హోటల్‌లో కూడా తన పెట్టుబడులున్నాయని నాన్న చెప్పారు. 'ఈనాడు' ప్రింటింగ్ ప్రెస్‌ను కూడా తూర్పు జర్మనీ నుంచి నాన్నే తెప్పించారని మా అంకుల్స్ చెప్పారు. నాన్న జీవితంలో చాలా మందికి సాయం చేశారు. ఎంతో మందిని పెంచి పోషించారు. వారిలో రామోజీ కూడా ఒకరు."

('సాక్షి' ఇంటర్వ్యూలో యూరీ రెడ్డి)

అభివృద్ధీ... నీ పయనం ఎటు?

అభిప్రాయం



వనం జ్వాలా నరసింహారావు

ఏడు సంవత్సరాల క్రితం 87 ఏళ్ల వయసులో మరణించిన భవిష్యత్తు వాది ఆల్విన్ టాఫ్లర్ 'ఫ్యూచర్ షాక్' అనే పుస్తకాన్ని 1970లో రాశాడు. వేగవంతమైన మార్పు ప్రజలను పిచ్చిగా మార్చుతుందని అందులో ఊహించారు. ఆ ఊహ నిజమేనని నా అనుభవాలే చెబుతున్నాయి.

75 ఏళ్ల వయసులో, ముందూ వెనుకా ఐదు తరాల వాళ్లను చూసిన మాలాంటి వారికి అభివృద్ధి పేరుతో వివిధ రంగాలలో చోటుచేసుకుంటున్న కొన్ని మార్పులు గమనిస్తుంటే ఆశ్చర్యం సంగతి అటుంచి, ఏం చేయాలో పాలుపోని పరిస్థితి కలుగుతున్నది.

అన్నపూర్ణ లాంటి తెలుగు రాష్ట్రాలలో ఏ పట్టణంలో, ఏ హోటల్లో పోయినా కడుపునిండా తినే తెలుగువారి భోజనం దొరకదు. అన్నం, కూర, పప్పు, నెయ్యి, సాంబారు, రసం, గోధుమ పిండి రొట్టె, పూరీ లాంటి పదార్థాలతో భోజనం పెట్టే హోటళ్లు మచ్చుకైనా కానరావు. పేరుకు అన్నీ ఫైవ్ స్టార్, త్రీ స్టార్ హోటళ్లు. బిరియానీ, పలావ్, జింజర్ రైస్, పన్నీర్, మైదా పిండో మరేదో దానితో చేసిన బటర్ నాన్, నాన్, రోటీ, కుల్చా లాంటివి తినాల్సిందే. లేదా పస్తు ఉండాల్సిందే. 'పేదరాసి పెద్దమ్మ' సంస్కృతి రోజుల రుచికరమైన భోజనం, సత్రాల భోజనం, తరువాత కాలంనాటి ఉడిపి హోటళ్ళ భోజనాలు ఏమయ్యాయి?

డాక్టర్ దగ్గరికి పోతే పాతరోజుల్లాగా ఒంటి మీద చేయి వేసి, స్టెతస్కోప్ పెట్టి పరీక్ష చేసి, చూడడం గత చరిత్ర అయిపోయింది. గుడికి పోతే దేవుడి దగ్గర కొబ్బరికాయ కొట్టనివ్వరు. తీర్థం ఒకచోట, ప్రసాదం ఇంకొక చోట ఇస్తారు. వివిధ రకాల సేవల పేరు మీద ఛార్జీలు ఉంటాయి. మొదట్లో పెద్ద గుళ్లకే పరిమితమైన ఈ సంస్కృతి ఇప్పుడు గ్రామాలకు, చిన్నచిన్న దేవాలయాలకు కూడా పాకింది. అన్నింటికీ అనవసరమైన పరిమితులు.

ఇంటికి కావాల్సిన నెలవారీ సరుకులు ఒకప్పుడు హాయిగా దగ్గరలోని కొట్టుకుపోయి, స్వచ్ఛమైన, కల్తీలేని వాటిని, కొట్టువాడి ముందర పరీక్ష చేసి చూసుకుని, తూకం వేయించుకుని కొనుక్కునే వాళ్లం. ఇప్పుడు సంస్కృతి మారింది. పెద్దపెద్ద సూపర్ బజార్లలోకి పోయి, మనమే మనకు కావాల్సిన సామాన్లు వెతికి పట్టుకుని, ఒక బండిలో వేసుకుని తెచ్చుకోవాలి. అన్నీ ప్యాక్ చేసి ఉంటాయి. ఇన్ని గ్రాములు, ఇన్ని కేజీలు అని ఉంటుంది వాటిమీద. నిజంగా అంత తూకం ఉంటాయా లేదా అనేది సందేహమే! పైగా ఒక ఎక్స్‌పైరీ



డేట్ వేస్తారు. అందులో ఎంత కల్తీనో తెలుసుకునే మానిటరింగ్ మెకానిజం లేదనాలి. సరుకు తెచ్చుకున్న తరువాత ప్యాకెట్లు విప్పిచూస్తే కొన్నిట్లో పురుగులు ఉంటాయి. ఇదేంది అని అడిగితే పాకింగ్ చేసింది మేం కాదుకదా! అని జవాబు. ఇక మెడికల్ షాప్‌కు పోతే మనకు కావాల్సింది ఒక ఐదారు టాబ్లెట్స్ అయినా... షాపువాడు మొత్తం స్ట్రిప్ కొనమంటాడు. ఏ వస్తువు కొన్నా (ఫర్నిచర్ దగ్గర నుండి, ఎలక్ట్రానిక్ పనిముట్ల వరకు) వాటికి రిపేర్ వస్తే, కొన్న చోట కాకుండా వేరే వర్క్ షాప్‌కు వెళ్లాలి. వాళ్లకు ఫోన్ చెయ్యాలంటే, టోల్ ఫ్రీ అనే నెంబర్‌కు చేయాలి. అది ఏ దేశంలో ఉంటుందో తెలియదు. వాళ్లు 'ఒకటి నొక్కు, రెండు నొక్కు...' అంటూ డిస్కనెక్ట్ చేస్తారు.

అసలు చిన్న చిన్న దుకాణాల సంస్కృతి పూర్తిగా పోవడం చాలా దురదృష్టకరం. చిన్నతనంలో తెల్ల కాగితాలు, పెన్సిల్, సిరా బుడ్డి, పిప్పరమింట్లు, చాక్లెట్లు, నువ్వుల జీడీలు, బిస్కట్లు లాంటివి కొనుక్కోవడానికి అక్కడక్కడ చాలా చిన్నచిన్న దుకాణాలు ఉండేవి. ఇప్పుడు చిన్న గుండు సూది కొనాలన్నా పెద్ద షాపునకు పోవాల్సిందే! అధిక ధరలు చెల్లించాల్సిందే. ఇంటి ముందుకు, తాజా కూరగాయలు తెచ్చి అమ్మే రోజులు పోయి కూరగాయల మార్కెట్లు వెలిశాయి. వాటిమీద బతికేవారు ఉపాధి కోల్పోయారు.

ఫ్యామిలీ డాక్టర్ సంస్కృతీ పోయింది, పరాయి ఊరుకు వెళ్లినప్పుడు బంధువుల ఇళ్లలో ఉండే అలవాటు పోయింది. చక్కటి, చిక్కటి స్వచ్ఛమైన పాలను ఇంటి ముందర కొనుక్కునే ఆచారం పోయింది. ఇంటి వెనుక పెరుగు చిలికిన చల్ల కడుపు నిండా తాగే రోజులు పూర్తిగా పోయాయి. వేరు శనగపప్పుతో ఎవరికివారు శనగ నూనె చేయించుకుని ఏడాది పొడుగూతా వాడే అలవాటు పోయింది. నడక ప్రయాణం కనుమరుగైంది. కడుపు నిండా భోజనం తినే సంస్కృతి స్థానంలో పిజ్జా, బర్గర్స్ వచ్చాయి. స్వచ్ఛమైన వెన్న, నెయ్యి లభ్యమయ్యే ప్రదేశాలు మచ్చుకైనా లేవు. జొన్న చేలలో ఉప్పు, కారం కలుపుకున్న దోసకాయలు తినే రోజులు ఇకరావేమో! చేలల్లో పెసరకాయలు వలుచుకు తినే అదృష్టం ఇక లేనట్టేనేమో. అన్నీ ఫాస్ట్ ఫుడ్సే. పెరుగు, నెయ్యి, పాలు, తేనె, కూరలు, నూనె, ఒకటేమిటి... అన్నీ ప్యాక్ చేసిన (కల్తీ) ఆహారాలే! చివరకు సీజనల్ పండ్లు కూడా కలుషితమైనవే! కాలుతీసి కాలు బయట పెట్టకుండా, కనీస వ్యాయామం లేకుండా, ఒంటికి చెమట పట్టకుండా, నిరంతరం ఏసీ గదుల్లో ఉంటూ అన్నీ ఇంటి ముంగిటే పొందడం! బాత్రూమ్ కూడా బెడ్రూమ్‌కు అనుబంధమే! ఇలా రాసుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. ఇలా ఎన్నో కోల్పోతున్నాం. ఇంకా ఎన్ని కోల్పోవాలో? ఇదంతా చూస్తూ, అనుభవిస్తూ 'అభివృద్ధీ నీ పయనం ఎటువైపు?' అని నిట్టూర్చడం కన్న చేయగలిగిందేముంది?

వ్యాసకర్త తెలంగాణ సీఎం సీపీఆర్ఓ

పుస్తకమే నేస్తం

పుస్తకం ఓ మంచి నేస్తం. ఓ మంచి పుస్తకం చదవడంలో ఉన్నఆనందం అనుభవించే వాళ్ళకే తెలుస్తుంది. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి దారి చూపెట్టే సాధనంగా పుస్తకం దోహద పడుతుంది. కాలం ఎంత మారినా పుస్తక ప్రియులకు కొదవ లేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ లాంటి అనేక ఆధునిక సాంకేతికత సాధనాలు అందుబాటులోకి వచ్చినా పుస్తక పఠనాన్ని ఇష్టపడేవారూ గణనీయంగానే ఉన్నారని యునెస్కో చెప్పింది.

మనదేశంలో ఐదు ప్రముఖ పుస్తక మార్కెట్లు ఉన్నాయి. ఇక్కడ కొత్త పుస్తకాలే కాదు పాత పుస్తకాలూ... మరెక్కడ దొరకని అరుదైన గ్రంథాలూ లభిస్తాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న దరియాగంజ్, నయా సడక్ బుక్ మార్కెట్లు ప్రసిద్ధి గాంచాయి. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఉండే పుస్తక మార్కెట్‌ను వారసత్వంగా వస్తున్న ఆస్తిగా పేర్కొంటారు. మనదేశంలో అతి పెద్ద పుస్తక మార్కెట్ ఇది. పుణేలోని అప్పా బల్వంత్ చౌక్‌లో ఉండే పుస్తక మార్కెట్‌లో ప్రపంచంలో విలువైన పుస్తకాలన్నీ లభ్యమవుతాయి. హైదరాబాద్‌లోని కోఠి కూడా విలువైన పుస్తకాలకు కేంద్రంగా ఉంది. నేడు సాంకేతిక విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో... పసిపిల్లాడి నుంచి పెద్దల వరకు విలువైన కాలాన్ని ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు. ఈ సమయంలో కొంతైనా పుస్తక పఠనానికి ఉపయోగిస్తే మేలు కలుగుతుంది. చిన్నప్పటి నుంచి పిల్లల్లో కథలు పుస్తకాలు చదివే అలవాటు చేస్తే... అదే అలవాటుగా మారి యువతరం అన్ని విషయాల్లో పోటీపడి మంచి భవిష్యత్తును నిర్మించుకుంటుంది.

– సంపతి రమేష్ మహారాజ్, సామాజిక విశ్లేషకులు
(నేడు ప్రపంచ పుస్తక దినోత్సవం)

ఇక రైలు ప్రయాణంలో సమస్యలకు చెక్!

- రైలు మదద్ పేరుతో ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టిన రైల్వే శాఖ
- 35 రకాల ఫిర్యాదులు చేసే అవకాశం

రాజమహేంద్రవరం సిటీ: రైలు ప్రయాణంలో ప్రయాణికుల సమస్యలను పరిష్కరించడానికి రైల్వే శాఖ తాజాగా 'రైల్ మదద్' పేరిట ఓ యాప్ రూపొందించింది. దీని ద్వారా ప్రయాణ సమయంలో 35 రకాల సేవల్లో లోపాలపై ఫిర్యాదు చేయొచ్చు. సమస్యను వివరించడంతో పాటు సంబంధిత ఫొటోను అప్‌లోడ్ చేసేందుకు యాప్‌లో వీలు ఉంది. ఈ యాప్‌లో ఫిర్యాదు చేసే ప్రయాణికులు రిజర్వేషన్, జనరల్, ప్లాట్‌ఫామ్ టికెట్లలో ఏదో ఒకటి తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఫిర్యాదు సమయంలో ఆ టికెట్ వివరాలు తెలియజేయాలి. గూగుల్ ప్లే స్టోర్ నుంచి రైల్ మదద్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ముందుగా ప్రయాణికుడి పేరు, ఫోన్ నంబర్ టైప్ చేస్తే మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. దానిని ఎంటర్ చేస్తే యాప్‌లో ఫిర్యాదు చేసే పేజీ ఓపెన్ అవుతుంది. అక్కడ సూచించిన వివరాల మేరకు ఫిర్యాదు అప్‌లోడ్ చేయాలి. ఈ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను జనరల్ మేనేజర్ (జీఎం), డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్‌ఎం) నేరుగా పర్యవేక్షిస్తారు. ఫిర్యాదు స్థాయిని బట్టి సంబంధిత విభాగానికి చెందిన ముఖ్య అధికారికి చేరవేస్తారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆదేశాలిస్తారు. ఫిర్యాదుపై అధికారుల స్పందనను బట్టి పరిష్కారానికి పట్టే సమయం, ఇతర వివరాలతో ఆయా ప్రయాణికుల ఫోన్‌కు మెసేజ్ పంపిస్తారు.

వేటిపై ఫిర్యాదు చేయొచ్చంటే..

- రిజర్వేషన్ చేసుకున్నా వెయిటింగ్ జాబితాలో ఉండటం.
- టీటీఈ, ఇతర సిబ్బంది అవినీతి
- నాణ్యత లేని ఆహారం
- మరుగుదొడ్లు, బోగీల అపరిశుభ్రత
- రైల్వే సిబ్బంది నిర్లక్ష్యం, దురుసు ప్రవర్తన
- అనుమానాస్పద వ్యక్తుల సంచారం
- జూదం, ధూమపానం చేసే ప్రయాణికుల వల్ల కలిగే అసౌకర్యం
- రైల్వే స్టేషన్‌లో నీరు, వెయిటింగ్ హాల్స్ కొరత
- మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, ఈవ్ టీజింగ్
- అధిక ధరలకు తినుబండారాల అమ్మకం.
- ప్యాంట్రీ కార్ అపరిశుభ్రత
- వస్తువులు మరచిపోవడం
- రైళ్ల రాకపోకల్లో ఆలస్యం



దేవుడి సేవలన్నింటికీ ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్

కొత్తగా వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన దేవదాయశాఖ



- ప్రముఖ ఆలయాల్లో గదులు, దర్శన, సేవాటికెట్లు 15–30 రోజుల ముందే ఆన్‌లైన్‌లో..
- ఇప్పటికే 16 ఆలయాల్లో అమలు

సాక్షి, అమరావతి: కుటుంబ సమేతంగా అన్నవరం వెళ్లి సత్యనారాయణ స్వామి వ్రతం చేయించుకోవాలని అనుకుంటున్నవారు ఇంతకు ముందులా ఎక్కువగా హైరానా పడాల్సిన పనిలేదు. 10–15 రోజుల ముందే వ్రతం టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుక్కోవచ్చు. శ్రీశైలంలో మల్లికార్జునస్వామి దర్శనానికి వెళ్లాలనుకునే వారు నెలరోజుల ముందే ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఆలయం వద్ద దేవదాయశాఖ గదులను బుక్ చేసుకోవచ్చు. రాష్ట్రంలో దేవదాయశాఖ పరిధిలో పలు ఆలయాల్లో వివిధ రకాల పూజలు, దర్శన టికెట్లతోపాటు ఆయా ఆలయాల వద్ద నివాసిత గదుల బుకింగ్ వంటివన్నీ ఇప్పుడు ఆన్‌లైన్ విధానంలోకి తీసుకొచ్చింది. పూజలు, దర్శనం టికెట్లు, వసతి గదులను ఆలయం వద్దకు వెళ్లి మాత్రమే తీసుకోవాల్సిన ఇబ్బందులు తొలిగిపోయాయి. తాము వెళ్లే తేదీని ముందే నిర్ణయించుకున్న భక్తులు ఇంటివద్ద నుంచే ముందుగానే సేవా టికెట్లను, గదులను బుక్ చేసుకోవచ్చు. తమ పరిధిలోని ప్రముఖ ఆలయాలన్నింటిలో ఈ తరహా సేవలన్నీ ఉమ్మడిగా ఒకచోట ఆన్‌లైన్‌లో పొందేందుకు దేవదాయ శాఖ కొత్తగా https://www.aptemples.ap.gov.in వెబ్‌పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. గతంలో కొన్ని ఆలయాల్లో కొన్ని రకాల సేవలను మాత్రమే దేవదాయశాఖ ప్రత్యేక వెబ్‌పోర్టల్ నిర్వహించేది.. ఇప్పుడు మొదటి దశలో 175 ప్రముఖ ఆలయాలన్నింటిలో అన్ని రకాల సేవలను ఈ కొత్త వెబ్‌పోర్టల్ ద్వారా భక్తులు ముందస్తుగా పొందేందుకు వీలు కల్పించింది. సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ దుర్గగుడి, పెనుగంచిప్రోలు, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి, మహానంది, విశాఖపట్నం శ్రీకనకమహాలక్ష్మి, అంతర్వేది, అరసవెల్లి, మోపిదేవి సుబ్రహ్మణ్యస్వామి, మురమళ్ల వీరేశ్వరస్వామి, వాడపల్లి వేంకటేశ్వరస్వామి, కసాపురం నెక్కింటి ఆంజనేయ స్వామి.. మొత్తం 16 ఆలయాల్లో స్వామి సేవలు, దర్శన టికెట్లు, గదుల కేటాయింపు వంటివన్నీ ముందస్తుగానే ఆన్‌లైన్‌లో పొందేందుకు అందుబాటులోకి ఉంచింది. అడ్వాన్స్ బుకింగ్ గడువు వివిధ ఆలయాల్లో అక్కడి స్థానిక పరిస్థితులను బట్టి వివిధ రకాలుగా నిర్ణయించారు. మొదటి దశలో మొత్తం 175 పెద్ద ఆలయాల్లో, తర్వాత దశలో ఓ మోస్తరు ఆలయాల్లోనూ ఈ తరహా ముందస్తు ఆన్‌లైన్ సేవలు ఈ వెబ్‌పోర్టల్ ద్వారానే అందుబాటులోకి తీసుకురానున్నట్లు దేవదాయశాఖ అధికారులు తెలిపారు.

రైల్వేలో సోలార్ వెలుగులు



విజయవాడ స్టేషన్‌లో 4, 5 ప్లాట్‌ఫాంలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): విజయవాడ రైల్వే డివిజన్‌లో సౌర విద్యుత్‌కు అధికారులు పెద్దపీట వేస్తున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్, డీఆర్‌ఎం కార్యాలయం, రైల్వే ఆస్పత్రి, ఎలక్ట్రికల్ లోకో షెడ్ (ఈఎల్‌ఎస్), ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రెనింగ్ సెంటర్(ఈటీటీసీ)లలో సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం ప్యానెల్స్ ఏర్పాటుచేశారు. తద్వారా పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తున్నారు. విద్యుత్ ఖర్చును తగ్గించుకుంటున్నారు.

క్రమంగా విస్తరిస్తూ...

తొలిసారిగా 2019లో విజయవాడ రైల్వేస్టేషన్‌లోని 4, 5 ప్లాట్‌ఫాం రూఫ్‌పై 33 మీటర్ల మేర 65 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన బీఐపీవీ సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటుచేశారు. ఆ తర్వాత 2021లో మరో 32 మీటర్ల మేర 54 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానల్స్‌ను అమర్చారు. 8 ,9 ప్లాట్‌ఫాంలపై 8 మీటర్ల మేర 11 కిలోవాట్‌ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానల్స్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం 130 కిలో వాట్‌ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానల్స్ నుంచి ఏడాదికి 2.12లక్షల యూనిట్‌లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, దీనిని స్టేషన్ అవసరాలకు వినియోగించుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈఎల్‌ఎస్‌లోనూ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇటీవల డివిజన్ రైల్వే ఆస్పత్రిలో నూతనంగా ప్రారంభించిన ఓపీడీ భవనం పైన కూడా 10 కిలోల సామర్థ్యం కలిగిన సోలార్ ప్యానల్స్‌ను అమర్చి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. డీఆర్‌ఎం కార్యాలయ, ఈటీటీసీ భవనాలపై కూడా సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేశారు. అక్కడ ఉత్పత్తి అయిన సౌర విద్యుత్‌ను ఆయా కార్యాలయాల్లో వినియోగించుకుంటున్నారు. తద్వారా విద్యుత్ ఖర్చు భారీగా తగ్గినట్లు అధికారులు తెలిపారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు • ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు



విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రంజాన్ సందర్భంగా ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): పవిత్ర రంజాన్ పర్వదినాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు దైవ సందేశాలు ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈద్ నమాజ్ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 15 వేల మందికిపైగా ముస్లింలు హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జనాబ్ ముఫ్తీ యూనుస్ ఖాస్మీ సాహెబ్ రంజాన్ ప్రత్యేక నమాజు చేసి దైవ సందేశం ఇచ్చారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా ఐకమత్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, విజయవాడ తూర్పు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కాలేషా వలి, మునీర్ అహ్మద్ షేక్ పాల్గొన్నారు. అలాగే కర్నూలు నగరం కొత్త బస్టాండ్ దగ్గరలోని ఈద్గాలో శనివారం ఉదయం రంజాన్ ప్రార్థనలు భారీ స్థాయిలో జరిగాయి.

నారా లోకేశ్ వ్యాఖ్యలు అవాస్తవం

ఏపీ ఎన్జీవో ఆదోని తాలూకా అధ్యక్షుడు రమేష్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

ఆదోని టౌన్ : ఏపీ ఎన్జీవో స్థలాన్ని ఆక్రమించుకుని వైఎస్సార్‌సీపీ కార్యాలయాన్ని కట్టుకున్నట్టు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఏపీ ఎన్జీవో ఆదోని తాలూకా అధ్యక్షుడు రమేష్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ లోకేశ్ వ్యాఖ్యలను ఖండించారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం ఆదోనిలో లోకేశ్ లేనిపోని ఆరోపణలు చేశారన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఎన్జీవో స్థలాన్ని ఆక్రమించుకుని పార్టీ కార్యాలయాన్ని నిర్మించారనే ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర కమిటీ అనుమతితోనే 5.5 సెంట్ల స్థలాన్ని 99 ఏళ్ల పాటు లీజుకు నిబంధనల మేరకే ఇచ్చినట్టు చెప్పారు. అత్యధికంగా బిడ్డింగ్ చేసిన కాంట్రాక్టర్ ఎర్రిస్వామికి లీజుకు ఇచ్చామని.. నిబంధనలకు లోబడి స్థలాన్ని రూ.40 లక్షల బ్యాంకు చలానాతో పాటు నెలకు రూ.5 వేలు అద్దె చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. కాంట్రాక్టర్ ఎర్రిస్వామి సబ్ లీజుకు ఇచ్చుకున్నారని చెప్పారు. వాస్తవం తెలుసుకోకుండా మాట్లాడటం లోకేశ్‌కు భావ్యం కాదని, రాజకీయాల కోసం ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. మీడియా సమావేశంలో ఎన్జీవో ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు రమేష్, మల్లికార్జున తదితరులున్నారు.

పెరగనున్న గుంటూరు-నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ వేగం

రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): విజయవాడ మీదుగా గుంటూరు నుంచి నర్సాపూర్ మధ్య నడిచే నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్(17281) ఈ నెల 24 నుంచి మరింత వేగంగా పరుగులు తీయనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. గుడివాడ–భీమవరం టౌన్–నర్సాపూర్–నిడదవోలు సెక్షన్‌ల మధ్య విద్యుదీకరణతో డబుల్ లైన్ నిర్మాణాలు పూర్తి కావటమే ఇందుకు కారణమని తెలిపారు. ఈ రైలు ఎప్పటిలాగానే గుంటూరులో సాయంత్రం 5.45 గంటలకు బయలుదేరుతుందని, రాత్రి 11 గంటలకు నర్సాపూర్ చేరుకోవాల్సి ఉండగా 10.30 గంటలకే చేరుకుంటుందని పేర్కొన్నారు. ప్రయాణికులు మార్పు చేసిన సమయాన్ని గుర్తించి తమ ప్రయాణాన్ని కొనసాగించాల్సిందిగా అధికారులు కోరారు.

కులవాదుల కుట్రలతో రాష్ట్రాభివృద్ధికి విఘాతం

937వ రోజు రిలే దీక్షలో బహుజన నేతలు



తాడికొండ: కులవాదులు చేస్తున్న కుట్రలతోనే రాష్ట్రాభివృద్ధికి తీవ్ర విఘాతం కలుగుతుందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు విమర్శించారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్‌యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 937వ రోజుకు చేరాయి. పలువురు మాట్లాడుతూ.. రాజధాని అంటే కేవలం ఓ వర్గం అభివృద్ధి కోసమేనని భావిస్తున్న ఓ సామాజిక వర్గం ఈ ప్రాంతంలో 54 వేల మంది పేదలకు పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం పనులు చేస్తుంటే అక్కసుతో అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఓసారి ప్రభుత్వానికి తమ భూములిచ్చి ప్యాకేజీలు ఏటా తీసుకుంటున్నప్పుడు.. వీరంతా ఎందుకు అడ్డకోవాల్సి వస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని అంటే ఓ సామాజికవర్గం తొత్తులా భావిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. 54 వేల పట్టాల విషయంలో ఇప్పటికే హైకోర్టుతోపాటు, సుప్రీంకోర్టు మొట్టికాయలు వేయడంతో పిటిషన్‌దారులు ఉపసంహరించుకున్నారని.. కానీ బాబు వెనకుండి రెచ్చగొట్టి అడ్డుకుంటున్నాడని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వికేంద్రీకరణ ఫలాలు అందితేనే అన్ని వర్గాల సమానాభివృద్ధి జరుగుతుందన్నారు. నాయకులు, మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ సహా ముగ్గురిపై కేసు

'గంజాయి' కారును వదిలేసిన వ్యవహారంలో..

చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): గంజాయిని తరలిస్తున్న కారుతో సహా నిందితులను వదిలేశారన్న ఆరోపణలపై శనివారం మోతుగూడెం ఎస్‌ఐ సత్తిబాబుతోపాటు మరో ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. మూడు రోజుల క్రితం అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ సత్తిబాబు ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి లోడుతో వస్తున్న కారును పట్టుకున్నారు. ఆ తరువాత నిందితులతో ఒప్పందం కుదుర్చుకుని వారిని వదిలేశారు. గంజాయిని తరలిస్తున్న కారును నెల్లూరులో ఎస్‌ఈబీ అధికారులు పట్టుకోగా వారికి నిందితులు ఈ విషయాన్ని చెప్పారు. ఈ వ్యవహారంలో మోతుగూడెం ఎస్‌ఐ సత్తిబాబు పాత్ర బహిర్గతం కావడంతో ఆయనను విచారణ నిమిత్తం శుక్రవారం రంపచోడవరం ఏఎస్పీ కార్యాలయానికి తరలించగా అక్కడినుంచి పరారయ్యారు. దీంతో ఆ ఎస్‌ఐతోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు పరారీలో ఉన్న ఎస్‌ఐ కోసం గాలింపు ముమ్మరం చేశారు. కాగా ఈ విషయంపై ఏఎస్పీని వివరణ కోరగా గంజాయి వ్యవహారంలో ముగ్గురిపై కేసు నమోదు చేశామని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

3 బోధనాస్పత్రుల్లో ఊండ్ రిజిస్ట్రీ

- ప్రారంభించాలని హెల్త్ వర్సిటీ పరిశోధన విభాగం సిఫార్సు
- ఎయిమ్స్‌లో కూడా ప్రారంభించాలని సూచన
- తద్వారా గాయాల బాధితులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ

సాక్షి, అమరావతి: రోడ్డు ప్రమాదాల్లో గాయపడినవారు, మధుమేహం, బోధకాలతో ఇన్‌ఫెక్షన్‌కు గురై గాయాలతో బాధపడుతున్న వారికి మెరుగైన ఆరోగ్య సంరక్షణ కల్పించేలా రాష్ట్రంలో అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో పలు బోధనాస్పత్రుల్లో 'ఊండ్ రిజిస్ట్రీ'ని ప్రారంభించాలని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం డీఎంఈకి ప్రతిపాదించింది. రిజిస్ట్రీ ద్వారా మన దగ్గర సమస్య తీవ్రతను గుర్తించడంతో పాటు పరిశోధనలు జరిపి వైద్యులు, సిబ్బందిలో ఊండ్ కేర్‌పై నైపుణ్యాలు పెంపొందించేలా చర్యలు తీసుకోబోతున్నారు. క్యాన్సర్ నియంత్రణ, నివారణ చర్యల్లో భాగంగా వ్యాధి తీవ్రతను గుర్తించి, వైద్యసేవలను మెరుగుపరచడం కోసం దేశంలో క్యాన్సర్ రిజిస్ట్రీ ఉంది. ఇదే తరహాలో యూఎస్‌ఏ, ఆస్ట్రేలియా, యూకే వంటి దేశాల్లో ఊండ్ రిజిస్ట్రీ ఉంటోంది. మన దేశంలో ఇప్పటివరకు ఈ విధానం లేదు. దీంతో వివిధ కారణాలతో గాయాలపాలైన వారికి సరైన వైద్య సంరక్షణ లేక శరీరంలో ఇన్‌ఫెక్షన్ పెరిగిపోయి శాశ్వత అంగవైకల్యానికి దారితీస్తోంది.

20 శాతం మందికి ఊండ్ కేర్ అవసరం

సాధారణంగా మధుమేహం బాధితుల్లో 20 శాతం మందికి ఊండ్ కేర్ అవసరం ఉంటుందని అంచనా. రాష్ట్రంలో ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లో భాగంగా 30 ఏళ్లు పైబడిన వారిలో 25 శాతం మేర మధుమేహంతో బాధపడుతున్నట్టు తేలింది. మరోవైపు రోజురోజుకు మధుమేహం బాధితులు పెరుగుతున్నారు. ఈ క్రమంలో నమోదవుతున్న ఇన్‌ఫెక్షన్ కేసులపై పరిశోధనలు చేస్తే.. శరీరభాగాలు తీసేయడం వరకు దారితీస్తున్న కారణాలను గుర్తించడానికి వీలుంటుంది.

ప్రత్యేకంగా క్లినిక్‌ల నిర్వహణకు సిఫార్సు

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రీసెర్చ్, డెవలప్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ సుమితాశంకర్ మాట్లాడుతూ ఊండ్ రిజిస్ట్రీ ద్వారా మన రాష్ట్రంలో బాధితులకు మెరుగైన వైద్య సంరక్షణ లభిస్తుందన్నారు. మధుమేహం బాధితుల్లో గాయాలకు దారితీస్తున్న కారణాలను అన్వేషించవచ్చునని తెలిపారు. ఈ క్రమంలో ఎయిమ్స్‌తో పాటు, డీఎంఈ పరిధిలోని మూడు బోధనాస్పత్రుల్లో ప్రత్యేకంగా ఊండ్ క్లినిక్స్ ప్రారంభించాలని సిఫార్సు చేస్తున్నామన్నారు. తద్వారా రిజిస్ట్రీ సులభం అవుతుందని, ఈ కార్యకలాపాలకు విశ్వవిద్యాలయం వైపు నుంచి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన వివరించారు.

క్లుప్తంగా...

సెప్టెంబర్‌లో భారత్‌కు బైడెన్



వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వచ్చే సెప్టెంబర్‌లో మొదటిసారిగా భారత్‌కు రానున్నారు. భారత్‌లో జరిగే జీ–20 శిఖరాగ్రంలో ఆయన పాల్గొంటారని సహాయ మంత్రి (దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాలు) డొనాల్డ్ లూ తెలిపారు. పర్యటనకు సంబంధించిన సన్నాహాలు సాగుతున్నాయన్నారు. జీ–20 అధ్యక్షస్థానంలో ఉన్న భారత్ నాయకత్వ లక్షణాలు మరింత విస్తృతమై బలమైన దేశంగా నిలుస్తోందన్నారు. అమెరికా–భారత్ సంబంధాల్లో వచ్చే ఏడాది అత్యంత కీలకం కానుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమెరికా అపెక్, జపాన్ జీ–7తోపాటు క్వాడ్ కూటమి సదస్సులు వచ్చే ఏడాది జరగనున్నాయి. వీటితో భారత్–అమెరికా మరింత సన్నిహితమయ్యే అవకాశాలు పెరుగుతాయని లూ అన్నారు.

5 రోజులు ఎండల నుంచి ఉపశమనం: ఐఎండీ

న్యూఢిల్లీ: దేశంలో వారం రోజులుగా ఎండలు, వడగాలులతో ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలకు భారత వాతావరణ విభాగం(ఐఎండీ) ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. రానున్న అయిదు రోజుల్లో దేశంలోని అత్యధిక ప్రాంతాల్లో వడగాలులు వీసేందుకు అవకాశాలు లేవని అంచనా వేసింది. తెలంగాణ, తమిళనాడు, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలపై అల్పపీడన ద్రోణి ఏర్పడిందని తెలిపింది. దీని ప్రభావంతో ఆయా ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మొత్తమ్మీద ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టనున్నాయని వివరించింది. ఆంధ్రప్రదేశ్, దక్షిణ కర్ణాటక, యూపీ, పంజాబ్, బిహార్ తదితర రాష్ట్రాల్లో ఉరుములతో కూడిన గాలి వాన కురుస్తుందని ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ తెలిపింది.


ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి

బాలాఘాట్: మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాలో కద్లా అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. వీరిని ఏరియా కమిటీ సభ్యురాలు(ఏసీఎం), భోరందేవ్ కమిటీ కమాండర్ సునీత, విస్తార్ దళానికి చెందిన ఏసీఎం సరితా ఖటియా మోచాగా గుర్తించారు. వీరిద్దరి తలలపై రూ.14 లక్షల చొప్పున రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. వీరి వద్ద తుపాకులు, మందుగుండు సామగ్రి, విప్లవ సాహిత్యం దొరికిందన్నారు. వీరిద్దరూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాకు చెందిన వారిగా భావిస్తున్నారు.

స్వింగ్ ఎటో?

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఆ 84 సీట్లు కీలకం

- 2018లో వాటిలో 56 స్థానాలు బీజేపీకే
- దాన్ని పునరావృతం చేసేలా వ్యూహాలు
- ఈసారి వాటిలో ఎలాగైనా పాగా వేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు



కిత్తూరు కర్ణాటకలో (గతంలో ముంబై కర్ణాటక) రాన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే అదే పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న సెంటిమెంట్ ఉంది. 1957 సంవత్సరం నుంచి రాన్ నియోజకవర్గం ప్రజలు అధికారంలోకి వచ్చే పార్టీ అభ్యర్థినే ఎన్నుకుంటూ వస్తున్నారు. ఒకే పార్టీని వరుసగా రెండుసార్లు గెలిపించే సంప్రదాయం ఇక్కడ లేదు. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్న కర్ణాటక అసెంబ్లీలో ఇలా ఓటరు తీర్పు తిరగరాసే నియోజకవర్గాలు రాన్‌తో సహా 84 ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా పనిచేస్తుందని, అందుకే ఏ పార్టీ కూడా రెండోసారి గెలవడం కష్టంగా మారిందని అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఎ. నారాయణ అభిప్రాయపడ్డారు.

2018 : స్వింగ్ స్థానాల్లో బీజేపీ స్వీప్

- లింగాయత్‌లకు గట్టి పట్టున్న ముంబై కర్ణాటక ప్రాంతంలో 19 స్వింగ్ సీట్లున్నాయి. 2013 ఎన్నికల్లో బీజేపీ ఈ స్థానాలన్నింటిలోనూ విజయం సాధించింది
- సెంట్రల్ కర్ణాటకలో 20 స్వింగ్ సీట్లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో లింగాయత్, వొక్కలిగలు పట్టుంది. గత ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 16 స్థానాల్లో నెగ్గింది.
- బీజేపీకి కంచుకోటగా భావించే కోస్తా కర్ణాటకలో అత్యధిక స్థానాలు స్వింగ్ సీట్లుగా పేరొందాయి. ఈ ప్రాంతంలో 19 స్థానాలకు గానే 10 స్వింగ్ సీట్లుగా ఉన్నాయి. 2018 ఎన్నికల్లో అన్ని స్వింగ్ స్థానాలను బీజేపీ స్వీప్ చేసింది. 20% మంది ముస్లిం జనాభా ఉన్న ఈ ప్రాంతంలో విభజన రాజకీయాలే కీలకం.
- హైదరాబాద్ కర్ణాటక ప్రాంతంలో 12 స్వింగ్ సీట్లు బీజేపీ కైవశం చేసుకుంది. రాష్ట్రంలో ఈ ప్రాంతం అత్యంత వెనుకబడి ఉంది.
- దక్షిణ కర్ణాటకలో మొత్తం స్థానాలు 46 కాగా అందులో స్వింగ్ సీట్లు 14 ఉన్నాయి. వొక్కలిగల ప్రాబల్యం అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో జేడీ(ఎస్) సగం స్వింగ్ స్థానాలైన ఏడింటిలో విజయం సాధించింది. బీజేపీ నాలుగు, కాంగ్రెస్ మూడు స్థానాలను దక్కించుకున్నాయి.
- బెంగళూరు నగరంలో రెండు స్వింగ్ సీట్లు బీజేపీ ఖాతాలోకే వెళ్లాయి.

స్వింగ్ స్థానాల్లో పట్టుకు బీజేపీ, కాంగ్రెస్ వ్యూహాలు

లింగాయత్‌లకు పట్టున్న స్థానాలు, మత విభజన రాజకీయాలకు కేంద్రమైన కోస్తా కర్ణాటకలో 2018 ఎన్నికల్లో బీజేపీ స్వింగ్ స్థానాలన్నింటినీ స్వీప్ చేసింది. మొత్తం 84 స్వింగ్ స్థానాలకు గాను బీజేపీ ఖాతాలో 56 ఉన్నాయి. దశాబ్దాల గణాంకాలను పరిశీలిస్తే ఈ స్థానాల్లో బీజేపీ నెగ్గే అవకాశాలు లేవు. అందుకే బీజేపీ ఎన్నికలకు చాలా రోజుల ముందు నుంచి ఈ స్థానాలపై దృష్టి సారించింది. వీటిలో 30 స్థానాల్లో లింగాయత్‌లు నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. లింగాయత్‌లు బీజేపీ వైపు నిలుస్తూ ఉండడంతో ఆ స్థానాలు తిరిగి నిలబెట్టుకోగలమన్న కమలదళం ధీమాగా ఉంది. అధికార వ్యతిరేకత, బొమ్మై ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు, ముస్లింలకు 4 శాతం కోటాలో కోత, పెరిగిపోతున్న ధరలు వంటివన్నీ బీజేపీకి మైనస్‌గా మారాయి. వీటన్నింటినీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇమేజ్‌తో కప్పిపుచ్చే వ్యూహాలు రచిస్తోంది. అంతే కాకుండా చాలా నియోజకవర్గాల్లో కొత్త ముఖాలకు టికెట్లు ఇచ్చింది. తద్వారా అధికార వ్యతిరేకతను అధిగమించవచ్చునని వ్యూహరచన చేసింది. అయితే మోదీ ఇమేజ్ అసెంబ్లీ ఎన్నికలకు పని చేసే అవకాశం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ''నరేంద్ర మోదీ పట్ల ప్రజల్లో ఎంతో ఆకర్షణ ఉన్నప్పటికీ ఆయనను స్థానికుడిగా చూడలేరు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయన ఇమేజ్ పని చేస్తుందే తప్ప శాసనసభ ఎన్నికల్లో పని చేసే అవకాశం లేదు'' అని ఎన్నికల విశ్లేషకుడు చేతన్ చౌహాన్ పేర్కొన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాల్లో పాగా వెయ్యడానికి పకడ్బందీ వ్యూహాలనే రచించింది. స్థానికంగా బలంగా ఉన్న అభ్యర్థుల్ని ఎంపిక చేయడంతో పాటు మాజీ సీఎం జగదీశ్ షెట్టర్ రాకతో లింగాయత్ ఓటు బ్యాంకును కొంతవరకైనా కొల్లగొట్టవచ్చునన్న ఆశగా ఉంది. ఇక బసవరాజ్ బొమ్మై అవినీతి, ముస్లిం కోటా రద్దుని ప్రధాన ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది. సిద్దరామయ్య, డి.కె.శివకుమార్ వంటి బలమైన నాయకులు ఉన్నప్పటికీ పార్టీలో అంతర్గత పోరు ఆ పార్టీకి మైనస్‌గా మారింది. ఫలితంగా ఈ 84 సీట్లలోనూ హోరాహోరీ పోరు నెలకొంది. ఇక 224 స్థానాలకు గాను 60 సీట్లు సేఫ్ సీట్లుగా ఉన్నాయి. గత మూడు ఎన్నికల్లో వరుసగా ఒకే పార్టీ గెలుస్తూ వచ్చింది. ఈ సేఫ్ సీట్లు కాంగ్రెస్‌కి 27, బీజేపీకి 23, జేడీ(ఎస్)కి 10 ఉన్నాయి. ఈ సీట్లను కాపాడుకోవడానికి కూడా రెండు పార్టీలు సర్వశక్తులూ ఒడ్డవల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్

అధికార నివాసం వీడిన రాహుల్





బంగ్లా తాళాలు సంబంధిత అధికారికి అప్పగిస్తున్న రాహుల్. రాహుల్ సామగ్రిని సోనియా నివాసానికి తరలిస్తున్న దృశ్యం

- నిజం మాట్లాడిన ఫలితమని వ్యాఖ్య
- తల్లి సోనియా ఇంటికి మకాం

న్యూఢిల్లీ: నిజం మాట్లాడినందుకు మూల్యం చెల్లించుకున్నానంటూ కాంగ్రెస్ నేత, వయనాడ్ మాజీ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. పరువు నష్టం కేసులో లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శనివారం ఢిల్లీలోని తన అధికార నివాసాన్ని విడిచిపెట్టారు. ల్యుటెన్స్ ప్రాంతంలోని బంగళా నుంచి తన తల్లి సోనియా గాంధీ ఉండే రాజ్‌పథ్ నివాసానికి మకాం మార్చారు. దాదాపు రెండు దశాబ్దాలపాటు తుగ్లక్ లేన్‌లోని 12వ నంబర్ బంగ్లాలో రాహుల్ ఉంటున్నారు. మోదీ ఇంటి పేరుపై అనుచిత వ్యాఖ్యల కేసులో సూరత్ కోర్టు ఆయన్ను దోషిగా పేర్కొంటూ రెండేళ్ల జైలు శిక్ష విధించింది. దీంతో లోక్‌సభ సెక్రటేరియట్ ఆయనపై అనర్హత వేటువేసింది. ఈ నెల 22వ తేదీలోగా బంగ్లాను ఖాళీ చేయాలంటూ నోటీసులిచ్చింది. తీర్పుపై స్టే కోసం రాహుల్ సెషన్స్ కోర్టును ఆశ్రయించినా ఊరట లభించలేదు. దీంతో, శనివారం ఉదయం కల్లా ఆ బంగ్లా నుంచి తన సామగ్రిని జన్‌పథ్ నివాసానికి తరలించారు. బంగ్లా తాళాలను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ (సీపీడబ్ల్యూడీ) అధికారులకు అందజేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఆ సమయంలో ఆయన తల్లి సోనియా, సోదరి ప్రియాంక అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..'నిజం మాట్లాడినందుకు మూల్యం చెల్లించుకున్నాను. ఈ విషయంలో ఎలాంటి త్యాగానికైనా సిద్ధమే. అధిక ధరలు, అవినీతి వంటి అంశాలపై ఇకపై రెట్టింపు శక్తితో పోరాడుతా'అని రాహుల్ స్పష్టం చేశారు. 'బంగ్లాను లాక్కున్నా నాకెలాంటి ఇబ్బందీ లేదు. భారతదేశ ప్రజలిచ్చిన ఇల్లిది. కాంగ్రెస్ మాజీ చీఫ్ సోనియాగాంధీ జన్‌పథ్ 10 నివాసంలో కొద్దిరోజులు ఉంటా. ఆ తర్వాత వేరే దారి చూసుకుంటా'అని అన్నారు. బంగ్లాలో మరికొంత కాలం ఉండేందుకు అనుమతి కోరారా అని అడగ్గా ఈ ఇంట్లో ఉండాలని అనుకోలేదన్నారు. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రభుత్వం ఆయన్ను ఇంటి నుంచి వెళ్లగొట్టొచ్చు కానీ, కోట్లాది మంది భారతీయుల ఇళ్లలో, హృదయాల్లో ఆయన చోటు సంపాదించారని పేర్కొంది. ఆయన అందరి నేత అని తెలిపింది. సోషల్ మీడియాలో 'మేరాఘర్ ఆప్‌కా ఘర్(మా ఇల్లే మీ ఇల్లు)'పేరుతో ప్రారంభమైన ప్రచారోద్యమంలో పలువురు కాంగ్రెస్ నేతలు రాహుల్‌ను తమ ఇళ్లకు ఆహ్వానించారు. 'లోక్‌సభ సెక్రటేరియట్ ఉత్తర్వు ప్రకారం రాహుల్ తన బంగ్లాను ఖాళీ చేశారు. సూరత్ కోర్టు తీర్పుపై 30 రోజుల్లోగా హైకోర్టు లేదా సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశముంది. లోక్‌సభ సభ్యత్వాన్ని అక్కడ తిరిగి పునరుద్ధరించేందుకు అవకాశాలూ ఉన్నాయి. అయినా బంగ్లాను వీడిటడం ద్వారా నిబంధనల పట్ల నిబద్ధతను చాటుకున్నారు'' అని ఎంపీ శశిథరూర్ ట్వీట్ చేశారు.

మోదీపై ఆత్మాహుతి దాడి చేస్తాం

- కేరళ పర్యటన వేళ బెదిరింపు లేఖ
- నిఘా నివేదిక లీక్‌పై బీజేపీ ఆందోళన

కొచ్చిన్: ఈనెల 24, 25వ తేదీల్లో కేరళలో పర్యటించనున్న ప్రధాని మోదీని సూసైడ్ బాంబర్‌తో చంపేస్తామన్న బెదిరింపులపై పోలీసులు, కేంద్ర నిఘా విభాగాలు దర్యాప్తు ముమ్మరం చేశాయి. ఇందుకు సంబంధించిన లేఖ ఒకటి గత వారం రాష్ట్ర బీజేపీ విభాగానికి అందింది. బీజేపీ రాష్ట్ర చీఫ్ కె.సురేంద్రన్ దానిని పోలీసులకు అందజేశారు. ప్రధాని పర్యటన, బందోబస్తులో ఉండే అధికారుల వివరాలతో అదనపు డీజీపీ (ఇంటెలిజెన్స్) తయారు చేసిన నివేదిక శనివారం వైరల్ అవుతోంది. అందులోనే బెదిరింపు లేఖ అంశం ఉంది. మలయాళంలో ఉన్న ఆ లేఖను కొచ్చిన్‌కు చెందిన ఎన్‌జే జానీ రాసినట్లుగా ఉంది. లేఖలో వాస్తవికత, దాని వెనుక ఉన్న వ్యక్తిపై విచారణ జరుపుతున్నట్లు కూడా నివేదిక పేర్కొంది. ఈ పరిణామంపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సురేంద్రన్ స్పందించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి గోప్యంగా ఉంచాల్సిన ముఖ్య విషయాలను లీక్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది సీరియస్ వ్యవహారమని, సీఎం విజయన్ స్పందించాలని కేంద్ర సహాయ మంత్రి మురళీధరన్ డిమాండ్ చేశారు. అనుమానితుడిగా పేర్కొంటున్న ఎన్‌జే జానీ శనివారం మీడియాతో మాట్లాడారు. సదరు బెదిరింపు లేఖతో తనకు సంబంధం లేదన్నారు. పోలీసులడిగిన అన్ని వివరాలను అందించానన్నారు. చర్చి వ్యవహారానికి సంబంధించి తనతో శత్రుత్వం ఉన్న వారే దీని వెనుక ఉండి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

కర్ణాటకలో మెజార్టీకి మించి...

ఓబీసీలను కించపరిచి రాహుల్ నాటకాలు: అమిత్ షా



బెంగళూరు: కర్ణాటకలో అధికార పీఠాన్ని నిలబెట్టుకుంటామని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. ''మెజార్టీ కంటే 15 నుంచి 20 సీట్లు ఎక్కువే గెలుస్తాం. కొందరు సీనియర్ నేతలు పార్టీని వీడినా క్షేత్రస్థాయిలో మద్దతు ఏమాత్రం తగ్గలేదు. చరిత్ర చూసినా బీజేపీ రెబెల్స్ గెలిచిన సందర్భాలు లేవు. ఈసారీ అదే నిరూపితమవనుంది'' అని శనివారం ఇండియాటుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీపై ఎంపీగా అనర్హత వేటుపడటంపై బీజేపీని కాంగ్రెస్ పార్టీ విమర్శించడాన్ని ప్రస్తావిస్తూ.. ' దేశంలో ఏ కుటుంబం కూడా చట్టం కంటే గొప్పదికాదు. అన్నింటికంటే చట్టమే అత్యున్నతమైంది' అని వ్యాఖ్యానించారు. ఎంపీ బంగ్లా ఖాళీచేస్తూ ఈ ఉదంతంలో బాధితుడినయ్యానని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై షా స్పందించారు. ' ఓబీసీలను కించపరిచేలా మాట్లాడాలని రాహుల్‌ను మేం అడగలేదు. ఇప్పుడు క్షమాపణ చెప్పకూడదని నిర్ణయించుకుంది కూడా ఆయనే. ఏ చట్టం కింద అయితే ఆయన దోషిగా తేలారో ఆ చట్టం కాంగ్రెస్ హయాంలో రూపొందిందే. ఆ చట్టాన్ని ఉపసంహరించేందుకు నాటి ప్రధాని మన్మోహన్ ప్రయత్నిస్తే ఆర్డినెన్స్ పత్రాలు చించి రాహులే అడ్డుకున్నారు. ఇప్పుడు 'బాధితుడిని' అంటూ నాటకాలు ఆడొద్దు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ' మోదీని విమర్శించారనే జమ్మూకశ్మీర్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌కు సీబీఐ సమన్లు జారీచేసిందనేది అబద్ధం. గతంలోనూ ప్రశ్నించేందుకు ఆయనను సీబీఐ పిలిచింది' అని గుర్తుచేశారు.

ఏటీఎంలా వాడుకున్న కాంగ్రెస్

''కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వంపై వస్తున్న అవినీతి ఆరోపణలు ఇంతవరకూ ఏ కోర్టులోనూ నిరూపణకాలేదు. ఇవన్నీ కాంగ్రెస్ కట్టుకథలు'' అని అమిత్ షా అన్నారు. అధికారంలో ఉండగా కాంగ్రెసే రాష్ట్రాన్ని 'ఏటీఎం'లా వాడుకుందని ఆరోపించారు. ''యూపీఏ హయాంలో 2009–19లో కర్ణాటకకు కేవలం రూ.94 వేల కోట్ల నిధులొచ్చాయి. మా హయాంలో 2014–19లో ఏకంగా రూ.2.26 లక్షల కోట్ల నిధులు ఇచ్చి ఆదుకున్నాం. వాళ్లు పన్నులు, గ్రాంట్–ఎయిడ్ కింద రూ.22 వేల కోట్లు ఇస్తే మేం రూ.75 వేల కోట్లు ఇచ్చాం'' అని చెప్పారు.

ఇస్రో సీ55 సక్సెస్

విజయవంతంగా కక్ష్యలోకి రెండు సింగపూర్ ఉపగ్రహాలు



నింగిలోకి దూసుకెళ్తున్న రాకెట్

సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. పీఎస్ఎల్‌వీ సీ55 ఉపగ్రహ వాహక నౌక శనివారం సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి మధ్యాహ్నం 2.19కు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లింది. దాంతో మిషన్ కంట్రోల్ రూమ్‌లో శాస్త్రవేత్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. షార్ కేంద్రం నుంచి ఇది 87వ ప్రయోగం. పీఎస్ఎల్‌వీ సిరీస్‌లో 57వది. 20.55 నిమిషాల పాటు సాగిన ప్రక్రియను నాలుగు దశల్లో పూర్తి చేశారు. 44.4 మీటర్ల పొడవైన రాకెట్‌లోని సింథటిక్ అపార్చర్ రాడార్ పేలోడ్ బిగించిన సింగపూర్‌కు చెందిన 741 కిలోల బరువైన టెలియోస్2 ఉపగ్రహాన్ని నాలుగో దశలో కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. నిమిషం తర్వాత 16 కిలోల మరో సింగపూర్ ఉపగ్రహం లూమిలైట్4ను భూమికి 586 కి.మీ. ఎత్తులో కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఈ ఏడాది వరుసగా ఐదు వాణిజ్య విజయాలు సాధించామని ప్రయోగం అనంతరం ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. టెలియోస్2 సాయంతో అన్ని కాలాల్లో, చీకట్లోనూ కోసం ఫొటోలు తీయొచ్చు. లూమిలైట్4 ఇ–నావిగేషన్ నావికా భద్రత, అంతర్జాతీయ షిప్పింగ్ వ్యవహారాల్లో సింగపూర్‌కు సాయపడనుంది. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ సీఎండీ డి.రాధాకృష్ణన్, మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బీజూ, ఎల్‌పీఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ వి.నారాయణన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, యూఆర్ఎస్‌సీ డైరెక్టర్ ఎం.శంకర్, ఇస్ట్రాక్ డైరెక్టర్ బీఎస్ రామకృష్ణన్ తదితరులు ఈ ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు.

2024 ఫిబ్రవరి నాటికి గగన్‌యాన్‌కు కొత్తరూపు



ఈ ఏడాది ప్రయోగాత్మక పరీక్షల అనంతరం 2024 ఫిబ్రవరి నాటికి మానవరహిత గగన్‌యాన్ ప్రయోగం చేపడతామని అంతరిక్ష శాఖ కార్యదర్శి కూడా అయిన సోమనాథ్ వెల్లడించారు. ''గగన్‌యాన్‌కు సంబంధించి అనేక ప్రయోగాత్మక పరీక్షలు చేశాం. 12, 14 కిలోమీటర్ల ఎత్తులో క్రూ మాడ్యూల్‌ను వదిలి తిరిగి సురక్షితంగా తీసుకొచ్చే ప్రక్రియను పూర్తిచేశాం. హెలికాప్టర్ ద్వారా జూన్‌లో మరోసారి ఈ పరీక్ష చేస్తాం. ఇవన్నీ పూర్తయ్యాక క్రూ మాడ్యూల్‌తో మానవరహిత ఆర్బిటల్ ప్రయోగం నిర్వహిస్తాం. తర్వాత అన్నీ అనుకూలిస్తే 2024 డిసెంబర్ నాటికి మానవసహిత ప్రయోగం చేస్తాం. ఈ ఏడాది ప్రతి నెలా ఒక ప్రయోగం ఉంటుంది. ఈ ఏడాదిలో వాణిజ్య ప్రయోగాలే ఎక్కువ ఉండే అవకాశముంది. నావిక్ ఉపగ్రహ ప్రయోగం, చంద్రయాన్–3, ఆదిత్య–ఎల్1 ప్రయోగాలు వరుసగా ఉంటాయి. నెలకొకటి చొప్పున పీఎస్ఎల్‌వీ ప్రయోగాలు చేస్తాం. రాబోయే రోజులన్నీ ఇస్రోకు సవాళ్లు విసిరే రోజులే'' అని వివరించారు.

మా నామినేషన్లు చెల్లకుండా చేసే కుట్ర

- బొమ్మై సర్కారుపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు
- సీఎంఓ నుంచి ఆర్ఓలకు ఫోన్లు: పీసీసీ చీఫ్ డీకే

బెంగళూరు: కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల వేడితో పాటే అధికార బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కూడా తారస్థాయికి చేరుతోంది. తమ నామినేషన్లను ఏదోలా చెల్లకుండా చేసేందుకు బసవరాజ్ బొమ్మై సర్కారు భారీ కుట్రకు తెర తీస్తోందని పీసీసీ చీఫ్ శివకుమార్ మండిపడ్డారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. తమ అభ్యర్థుల నామినేషన్లలో ఏదో ఒక లోపాన్ని వెతకాలని, అలాగే బీజేపీ నామినేషన్లలో ఏమైనా తప్పులుంటే సరి చేయాలని రిటర్నింగ్ ఆఫీసర్లందరి మీదా ఎంతగానో ఒత్తిడి తెస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు స్వయానా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే వారికి ఫోన్లు వెళ్తున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం తక్షణం రంగంలోకి దిగి దీనిపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. సీఎంఓ కాల్ డీటైల్స్ తెప్పించుకుని పరిశీలించాలని సూచించారు. బీజేపీ అధికార దుర్వినియోగానికి అంతూ పొంతూ లేకుండా పోతోందంటూ దుయ్యబట్టారు. ''ఈ కుట్రకు సంబంధించి మా దగ్గర సాక్ష్యాలున్నాయి. సౌందత్తి ఎల్లమ్మ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నామినేషన్ పత్రాల్లో తప్పులున్నాయి. వాటిని సరిచేయాల్సిందిగా సీఎంఓ నుంచి ఆర్ఓకు ఫోన్ వెళ్లింది. ఇక నా నామినేషన్‌ను ఏదోలా తిరస్కరింపజేసేందుకు బీజేపీ తరఫున పెద్ద టీమే రంగంలోకి దిగింది. నా పరిస్థితే ఇలా ఉంటే ఇతర సాధారణ అభ్యర్థుల సంగతేమిటో అర్థం చేసుకోవచ్చు'' అన్నారు.

దేశాన్ని విభజించే కుట్ర పన్నుతున్నారు

అందుకే విద్వేష రాజకీయాలు: మమత

కోల్‌కతా: కొందరు నేతలు విద్వేష రాజకీయాలతో దేశాన్ని విభజించే కుట్రలకు తెరతీశారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. ''వారి కుట్రలను సాగనివ్వను. ఈ పోరాటంలో ప్రాణాలనైనా అర్పిస్తా'' అని శనివారం కోల్‌కతాలో ఈద్ నమాజ్ సందర్భంగా ఆమె అన్నారు. ''కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తోంది. విపక్షాలపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోంది. అయినా తలవంచే ప్రసక్తే లేదు' అన్నారు. ''ఏడాదిలో సార్వత్రిక ఎన్నికలున్నాయి. విభజన శక్తులకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడదాం. ఒక్కటిగా ఓటేసి బీజేపీని గద్దె దింపుదాం. ప్రజాస్వామ్య పరిరక్షణలో మనం విఫలమైతే అంతా అయిపోయినట్లే'' అన్నారు. కాంగ్రెస్, సీపీఎంలపై ఈ సందర్భంగా మమత విమర్శలు గుప్పించారు.

మిస్సైల్ విధ్వంసక క్షిపణి ప్రయోగం సక్సెస్

న్యూఢిల్లీ: రక్షణ రంగంలో భారత్ మరో ఘనత సాధించింది. శత్రుదేశాల ఖండాంతర క్షిపణులను మధ్యలోనే అడ్డుకుని తుత్తునియలు చేయగల కొత్తరకం క్షిపణి ఎండో–అట్మాస్ఫెరిక్ ఇంటర్‌సెప్టర్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశా తీరంలోని యుద్ధ నౌక నుంచి శనివారం డీఆర్‌డీవో (రక్షణ పరిశోధన పరిశోధన సంస్థ), నావికా దళం ఈ పరీక్ష నిర్వహించాయి. శత్రు దేశాల క్షిపణిని మధ్యలోనే అడ్డుకుని, ధ్వంసం చేయగలిగే సరికొత్త బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ (బీఎండీ) సాంకేతికతను సొంతం చేసుకున్న దేశాల సరసన భారత్ నిలిచిందని రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పరీక్షలో పాలుపంచుకున్న డీఆర్‌డీవో, నేవీ, రక్షణ పరిశ్రమల ప్రతినిధులను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు.

యుద్ధం అంతుచూసేదాకా వదలను

సూడాన్ సైన్యాధ్యక్షుడు బుర్హాన్ • విదేశీయుల ఆందోళన

ఖార్తూమ్: యుద్ధం అంతుచూసేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని సంక్షుభిత సూడాన్ సైన్యాధ్యక్షుడు జనరల్ అబ్దెల్ ఫతాహ్ బుర్హాన్ శనివారం ప్రకటించారు. దాంతో అక్కడి తమవారి భద్రతపై అమెరికా, బ్రిటన్, చైనా, తదితర దేశాలు ఆందోళనలో పడ్డాయి. కాల్పుల విరమణ యత్నాలు రెండుసార్లు విఫలమైన దరిమిలా బాంబుల మోతతో దద్దరిల్లుతున్న దేశం నుంచి బయటపడే మార్గంలేక విదేశీయులు బిక్కుబిక్కుమంటున్నారు. బాంబు దాడులు, కాల్పుల ఘటనల్లో ఇప్పటిదాక 400 మందికిపైగా మరణించారు. సూడాన్‌లో చిక్కుకున్న 16 వేల మంది తమ పౌరులను ఎలాగైనా రక్షిస్తామని అమెరికా శుక్రవారం ప్రకటించడం తెల్సిందే.



శనివారం చార్‌ధామ్ యాత్ర తొలిరోజు యమునోత్రి వద్ద భక్తుల రద్దీ

చార్‌ధామ్ యాత్ర ప్రారంభం

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని గంగోత్రి, యమునోత్రి ఆలయాలు ఆరు నెలల అనంతరం తిరిగి తెరుచుకోవడంతో చార్‌ధామ్ యాత్ర మొదలైంది. గంగోత్రి ఆలయ తలుపులను శనివారం మధ్యాహ్నం 12.35 గంటలకు, యమునోత్రి గుడిని 12.41 గంటలకు ఆలయ కమిటీ సభ్యులు తెరిచారు. ఈ సందర్భంగా గంగోత్రి ఆలయంలో, యమునా దేవత శీతాకాల నివాసమైన ఖర్సాలీలో కూడా ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి పూజలు చేశారు. అనంతరం యమునా దేవిని అందంగా అలంకరించిన పల్లకీలో ఊరేగింపుగా యమునోత్రికి తీసుకువచ్చారు. చార్‌ధామ్ యాత్రకు ఇప్పటికే 16 లక్షల మంది యాత్రికులు పేర్లను నమోదు చేసుకున్నారు. ఈనెల 25న కేదార్‌నాథ్, 27న బదరీనాథ్ ఆలయాలు తిరిగి తెరుచుకోనున్నాయి. హిమాలయాల్లోని ఈ నాలుగు పుణ్యక్షేత్రాల్లో రోజువారీ భక్తుల సందర్శనపై పరిమితం విధించాలన్న ప్రతిపాదనను విరమించుకున్నట్లు సీఎం ధామి ప్రకటించారు.

భారతీయులకు ఈసారి

10 లక్షలకుపైగా వీసాలు..!

- విద్యార్థి వీసాలకు ప్రాధాన్యతనిస్తాం
- అమెరికా ఉన్నతాధికారి డొనాల్డ్ వెల్లడి



వాషింగ్టన్: భారత్, అమెరికా సంబంధాలు మరింత బలపడుతున్నవేళ భారతీయుల వీసా ప్రక్రియను వేగిరం చేసి ఈ ఏడాది 10 లక్షలకుపైగా వీసాలు జారీచేస్తామని అమెరికా ఉన్నతాధికారి ఒకరు ప్రకటించారు. విద్యార్థి వీసాలకు అధిక ప్రాధాన్యతనిచ్చేందుకు బైడెన్ సర్కార్ కృత నిశ్చయంతో ఉందని అమెరికా సహాయ మంత్రి (దక్షిణ, మధ్య ఆసియా విభాగం) డొనాల్డ్ లూ పీటీఐ వార్తాసంస్థతో చెప్పారు. ' వీసా ప్రాసెసింగ్ ప్రక్రియలో హెచ్–1బీ, ఎల్–వీసాలకూ తగిన ప్రాధాన్యత కల్పిస్తాం. విద్యార్థి వీసాలు, ఇమిగ్రెంట్ వీసాలుసహా మొత్తంగా ఈ ఏడాది ఏకంగా 10 లక్షలకుపైగా వీసాలను మంజూరుచేస్తాం. ఈసారి సమ్మర్ సీజన్‌లో అమెరికాలో విద్యనభ్యసించనున్న భారతీయ విద్యార్థుల సౌలభ్యం కోసం అన్ని స్టూడెంట్ వీసాల ప్రాసెసింగ్‌ను పూర్తిచేస్తాం' అని చెప్పారు. బీ1(వ్యాపారం), బీ2(పర్యాటక) కేటగిరీలుసహా తొలిసారిగా వీసా కోసం దరఖాస్తుచేసుకున్న వారి అప్లికేషన్ల వెరిఫికేషన్ వెయిటింగ్ పీరియడ్ చాలా ఎక్కువగా ఉన్న విషయం విదితమే. అమెరికాకు వస్తున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో సంఖ్య పరంగా ప్రపంచంలో భారత్ రెండోస్థానంలో ఉంది.

కొన్ని చోట్ల 60 రోజుల్లోపే..

'హెచ్–1బీ, ఎల్ వీసాల జారీపైనా దృష్టిపెట్టాం. భారత్‌లోని కొన్ని కాన్సులేట్‌లలో ఈ వీసాల కోసం వేచిఉండే కాలం 60 రోజుల్లోపే. అమెరికా, భారత్ ఇరుదేశాల ఆర్థికవ్యవస్థకు ఈ వర్కింగ్ వీసాలు కీలకం. అందుకే వీటి సంగతీ చూస్తున్నాం' అని వెల్లడించారు. ' పిటిషన్ ఆధారిత నాన్‌ఇమిగ్రెంట్ విభాగాల కింద దరఖాస్తుచేసిన వీసాదారులు తమ వీసా రెన్యువల్ కోసం మళ్లీ స్వదేశానికి వెళ్లిరావాల్సిన పనిలేకుండా అమెరికాలోనే పని పూర్తిచేసుకునేలా ఏర్పాటుచేయదలిచాం. ఇక ఆర్థిక అనిశ్చితి కారణంగా ఉద్యోగాలు కోల్పోయి 60 రోజుల్లోపు అమెరికాను వీడాల్సిన ప్రమాదం ఎదుర్కొంటున్న హెచ్–1బీ వీసాదారులకు.. అవకాశమున్న మరికొన్ని 'వెసులుబాట్ల'ను వివరిస్తూ అదనపు సమాచారాన్ని హోంల్యాండ్ సెక్యూరిటీ శాఖ ఇచ్చింది' అని వివరించారు.

అల్లాహ్ దీవెనలతో ప్రజలకు సకల శుభాలు కలగాలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



సాక్షి, అమరావతి: సామరస్యానికి, సుహృద్భావానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మనిషిలోని చెడు భావనలను, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తూ.. ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ఈద్ ముబారక్ చెబుతూ సీఎం జగన్ శనివారం ట్వీట్ చేశారు.

ఇస్రో బృందానికి అభినందనలు

పీఎస్ఎల్‌వీ సీ55 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి సింగపూర్‌కు చెందిన రెండు ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టిన ఇస్రో బృందాన్ని సీఎం వైఎస్ జగన్ అభినందించారు. ఇస్రో బృందం సాంకేతికతను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని ఆయన ఆకాంక్షించారు.

సీబీఐ విచారణకు వివేకా అల్లుడు

- రెండు గంటల పాటు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిని ప్రశ్నించిన అధికారులు
- పొంతన లేని సమాధానాలతో దాటవేత!
- వివేకా రెండో భార్య షమీమ్ ఆరోపణల నేపథ్యంలో విచారణ

సాక్షి, హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సీబీఐ అధికారుల దర్యాప్తులో కీలక మలుపు చోటు చేసుకుంది. వివేకానందరెడ్డి కూతురు సునీత భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డిని సీబీఐ అధికారులు శనివారం విచారించారు. వివేకా హత్యకు ముందు కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలు జరిగాయా? వివేకా రెండో పెళ్లి విషయంపై కుటుంబ సభ్యుల ధోరణి ఎలా ఉండేది? హత్య సమాచారం ఎలా తెలిసింది? ఘటన స్థలంలో లేఖను దాచి పెట్టాలని ఎందుకు చెప్పారు? వంటి అంశాలపై ప్రశ్నించినట్టు సమాచారం. ఈ హత్య కేసులో వివేకానందరెడ్డి రెండో భార్య షమీమ్ 2020లో సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో వారి వివాహం.. దానిపై వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి బెదిరింపులు తదితర కీలక అంశాలు వెల్లడించినట్టు శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో అదే రోజే రాజశేఖర్‌రెడ్డికి సీఆర్‌పీసీ 160 కింద నోటీసులు జారీ చేసిన సీబీఐ అధికారులు.. శనివారం సాయంత్రం 5 గంటలకు ఆయన్ను కోఠిలోని కార్యాలయానికి పిలిపించి, రెండు గంటలపాటు విచారించారు. చాలా ప్రశ్నలకు ఆయన సమాధానం దాటవేసినట్లు, కొన్ని ప్రశ్నలకు పొడి పొడిగా సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అంతకు ముందు భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను విచారించి, చంచల్‌గూడ జైలుకు పంపించారు.

నాలుగో రోజు ఆరు గంటలపాటు విచారణ

భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను ప్రశ్నించిన సీబీఐ అధికారులు

సాక్షి, హైదరాబాద్ : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో భాగంగా సీబీఐ అధికారులు వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను శనివారం నాలుగో రోజు ఆరు గంటల పాటు పలు అంశాలపై ప్రశ్నించారు. శనివారం ఉదయం 9–30 గంటలకు చంచల్‌గూడ జైలు నుంచి కోఠిలోని సీబీఐ కార్యాలయానికి ఇద్దరినీ తీసుకువచ్చారు. సాయంత్రం 4–15 గంటలకల్లా విచారణ పూర్తి చేసి, వారిద్దరినీ చంచల్‌గూడ జైలుకు తరలించారు.

తిరుపతి రుయాలో ‘స్టెమీ’

- గుండెపోటు బాధితులకు రాష్ట్రంలో సత్వర చికిత్స కార్యక్రమం
- పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని వైద్యశాఖ నిర్ణయం
- ఈ నెల 26, 27న వర్క్‌షాప్.. వైద్యులు, సిబ్బందికి శిక్షణ



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో గుండెపోటు బాధితులకు గోల్డెన్ హవర్‌లో అత్యవసర చికిత్స అందించేందుకు ఎస్టీ–ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్‌ఫార్క్‌షన్ (స్టెమీ) కార్యక్రమాన్ని వైద్యశాఖ అమల్లోకి తెస్తోంది. దీనిని తిరుపతి రుయా ఆస్పత్రిలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఈనెల 26, 27 తేదీల్లో అక్కడ వర్క్‌షాప్ నిర్వహించి వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) శాస్త్రవేత్తలు, ఢిల్లీ ఎయిమ్స్ వైద్యుడితో కూడిన బృందం రాష్ట్రానికి వచ్చి ఈ శిక్షణలో పాల్గొంటారు. నిజానికి.. ఈ స్టెమీ కార్యక్రమానికి రుయా ఆస్పత్రిలో రెండున్నరేళ్ల క్రితం శ్రీకారం చుట్టారు. కానీ, కరోనా తదితర కారణాలతో అది పూర్తిస్థాయిలో అమలుకాలేదు. హబ్ అండ్ స్పోక్ విధానంలో అమలయ్యే ఈ కార్యక్రమంలో రుయా ఆస్పత్రి హబ్‌గా వ్యవహరిస్తుంది. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లోని 13 ప్రభుత్వాస్పత్రులు స్పోక్స్‌గా ఉంటాయి. ఇప్పటివరకూ ఇక్కడ 120 మంది గుండెపోటు బాధితులకు సకాలంలో వైద్యం అందించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. అలాగే, కరోనా సమయంలో వైద్యులు, సిబ్బందికి ఆన్‌లైన్‌లో స్టెమీపై శిక్షణనిచ్చారు. దీనికితోడు ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా చాలా మంది వైద్యులు, సిబ్బంది కొత్తవారు వచ్చారు. ఈ క్రమంలో వీరికి ప్రత్యక్ష విధానంలో శిక్షణనిచ్చి స్టెమీ పైలట్‌ను పూర్తిస్థాయిలో కొనసాగించనున్నారు. అనంతరం రాష్ట్రంలోని మిగిలిన ఆస్పత్రులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విస్తరించాలని ప్రణాళిక రూపొందించారు.

టెలీ మెడిసిన్ తరహాలో..

ఇక హబ్ అండ్ స్పోక్ విధానంలో ఈ కార్యక్రమాన్ని టెలీ మెడిసిన్ మాదిరిగా అమలుచేయనున్నారు. ఈ క్రమంలో హబ్, స్పోక్‌లోని వైద్యులు, సిబ్బందికి స్టెమీ ప్రొటోకాల్స్‌పై శిక్షణనిస్తారు. స్టెమీ అంటే సాధారణ భాషలో గుండె రక్తనాళం 100 శాతం పూడుకుపోవడంతో వచ్చే గుండెపోటు అని అర్థం. ఇలాంటి సందర్భాల్లో రెండు, మూడు గంటల్లో లక్షణాలను గుర్తించి, ఆ పూడికను కరిగించే చికిత్స (థ్రాంబోలైసిస్ ఇంజక్షన్)ను ఇవ్వగలిగితే ప్రాణాలను కాపాడొచ్చు. ఈ క్రమంలో..

- క్యాథ్‌ల్యాబ్ ఉన్న ప్రభుత్వ బోధనాస్పత్రులు హబ్‌లుగా వ్యవహరిస్తాయి.
- జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆస్పత్రులు స్పోక్‌లుగా ఉంటాయి.
- స్పోక్ ఆస్పత్రులకు ఛాతినొప్పి, ఇతర గుండెపోటు లక్షణాలతో వచ్చిన వ్యక్తులకు వెంటనే టెలీ ఈసీజీ తీస్తారు. ఆ ఫలితం హబ్‌లోని కార్డియాలజిస్టుకు వెళ్తుంది.
- దాని ఆధారంగా హబ్‌లోని స్పెషలిస్ట్ వైద్యుడి సూచన మేరకు బాధితుడికి ‘థ్రాంబోలైసిస్’ ఇంజక్షన్ ఇస్తారు.
- దీంతో రోగి ప్రాణాపాయ పరిస్థితి నుంచి బయటపడతాడు.
- ఆ తర్వాత చికిత్స కోసం హబ్‌కు/సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులకు తరలిస్తారు.

ప్రొటోకాల్స్‌పై శిక్షణ

స్టెమీ ప్రొటోకాల్స్‌పై తిరుపతిలో వైద్యులు, సిబ్బందికి శిక్షణ ఇస్తాం. దేశంలో సంభవిస్తున్న అకాల మరణాల్లో 12 శాతం గుండెపోటుకు సంబంధించినవే. మన రాష్ట్రంలోను ఏటా 80వేల గుండెపోటు మరణాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో బాధితులకు గోల్డెన్ అవర్‌లో చికిత్స కోసం స్టెమీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తోంది. – డాక్టర్ నరసింహం, డీఎంఈ

హంతకుడి దర్జాగిరి

సాక్షి ప్రతినిధి, కడప : ‘హలో.. నేను దస్తగిరిని మాట్లాడుతున్నా.. యా దస్తగిరి అంటావేందీ.. వివేకాను చంపిన దస్తగిరిని.. మీ దగ్గరకు వచ్చినోళ్లు మా వాళ్లు. చూసుకుని పోండి.. లేదంటే ఇబ్బంది పడతారు’ అంటూ ఇటీవల ఓ వాయిస్ మెసేజ్ సోషల్ మీడియాలో తిరిగింది. ఎవరైనా క్షణికావేశంలోనో, ఉద్దేశ పూర్వకంగానో ఎవరినైనా హత్య చేస్తే మూడో కంటికి తెలియకూడదనుకుంటారు. తెలిసినా గుట్టు చప్పుడు కాకుండా తల వంచుకుని వెళ్లి పోతుంటారు. అయితే మాజీ మంత్రి వివేకానందరెడ్డిని తానే గొడ్డలితో నరికి చంపానని పదే పదే చెప్పిన, విచారణలో సీబీఐ ఎదుట ఒప్పుకున్న పులివెందులకు చెందిన షేక్ దస్తగిరి మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. చదువు ఒంటబట్టక పోవడంతో డ్రైవింగ్ నేర్చుకున్న ఇతగాడి ప్రస్తుత వయసు 25 ఏళ్లు. అప్పట్లో యాదాటి సునీల్ యాదవ్ ద్వారా వివేకానందరెడ్డి వద్ద చేరాడు. ఆర్థిక కారణాల రీత్యా సునీల్ యాదవ్ ఏం చెబితే అది చేయడానికి సిద్ధపడ్డాడు. వివేకానందరెడ్డిని హత్య చేస్తే పెద్దఎత్తున డబ్బు వస్తుందని సునీల్‌యాదవ్ చెప్పడంతో అందుకు దస్తగిరి అంగీకరించాడు. ఇందులో భాగంగా 2019 మార్చి 14న కదిరికి వెళ్లి గొడ్డలి కొనుగోలు చేశాడు. అదే రోజు అర్ధరాత్రి తర్వాత గజ్జల ఉమాశంకరరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి కలిసి ఎర్ర గంగిరెడ్డి సహకారంతో వివేకాను హత్య చేశారు. డ్రైవర్ స్థానంలోకి వచ్చిన నీరుగట్టు ప్రసాద్ తనను చంపుతున్నట్లు వివేకాతో డెత్‌నోట్ రాయించారు. ఇదంతా గొప్ప ఘన కార్యం అన్నట్లు చెబుతున్న దస్తగిరికి స్థానిక టీడీపీ నేత బీటెక్ రవి తోడయ్యారు. పులివెందులకు చెందిన బీటెక్ రవి స్థానిక సంస్థల ఎన్నికల్లో కుట్ర పన్ని, వివేకానందరెడ్డిని ఓడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీటెక్ రవి నుంచి దస్తగిరికి ఆర్థికంగా మంచి తోడ్పాటు లభిస్తోంది. వీరిద్దరికీ వివేకా కూతురు, అల్లుడు తెరవెనుక నుంచి మద్దతు ఇస్తున్నారు. దీంతో దస్తగిరి ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది.

విస్తుగొలుపుతున్న షేక్ దస్తగిరి తీరు



- వివేకాను చంపింది తానేనని స్పష్టీకరణ.. ఆ మేరకు సీబీఐ వద్దా ఒప్పుకోలు
- అప్రూవర్‌గా మారగానే వెంటనే బెయిలు
- బయటకు వచ్చి సినిమా హీరో లెవల్లో బిల్డప్‌లు
- బీటెక్ రవి అండతో ఒక్కసారిగా దస్తగిరి లైఫ్ స్టైల్ ఛేంజ్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కుట్ర పన్ని వివేకాను ఓడించింది బీటెక్ రవే
- వీరికి తెర వెనుక నుంచి వివేకా కూతురు, అల్లుడి మద్దతు
- ఈ హత్యకు ముందు దస్తగిరిది రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి
- ఇప్పుడు స్కార్పియోలో కాలు మీద కాలేసుకుని దర్పం
- ఎలాంటి జంకు లేకుండా ప్రైవేట్ పంచాయితీలు.. సెటిల్‌మెంట్లు
- కదిరి నుంచి గొడ్డలి కొనుక్కొచ్చి చంపానని ఎల్లో మీడియాకు ఇంటర్వ్యూలు
- ‘40 ఇయర్స్ ఇండస్ట్రీ’ అండ చూసుకుని చెలరేగిపోతున్న వైనం

బెయిల్ రాగానే విలాసవంతమైన జీవనం

వివేకా హత్యకు ముందు ఎప్పటికప్పుడు కష్టపడితేనే పూట గడిచే స్థితి దస్తగిరిది. వంద రూపాయల కోసం ఐదారుగురికి మెసేజ్‌లు పెట్టిన ఘటనలు కోకొల్లలు. ఇప్పుడు కాలు కదిపితే స్కార్పియో కారు. చుక్కా, ముక్కా లేనిదే భోజనం లేదు. ఖరీదైన స్మార్ట్ వెంటే ఉంటుంది. ఖరీదైన దుస్తులు.. ఆహార్యం మారిపోయింది.. వెరసి దౌర్జన్యాలు, దందాలు. వివేకా హత్య తర్వాత డ్రైవర్ దస్తగిరి విలాసవంతమైన జీవనం ఆరంభించాడు. అప్పులు తీర్చేశాడు. ఖరీదైన స్కార్పియో వాహనానికి యజమాని అయ్యాడు. కోర్టు ఆదేశాలను ధిక్కరించి ఎక్కడికంటే అక్కడికి వెళ్తున్నాడు. ఫోన్లలోనే ప్రైవేట్ పంచాయితీలు చేస్తున్నాడు. ప్రాణరక్షణ నిమిత్తం ఎస్కార్టు కూడా వచ్చి చేరింది. ఇంటివద్ద బందోబస్తుగా పోలీసు పికెట్ సైతం ఏర్పాటైంది. వీటన్నింటితో రెచ్చిపోతున్నాడు. వైఎస్ వివేకా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు బెయిల్ కోసం కోర్టు మెట్లెక్కితే చాలు ఓ వైపు దస్తగిరి మీడియా సమావేశం.. మరోవైపు కోర్టులో డాక్టర్ సునీత ఇంప్లీడ్ పిటిషన్లు సమాంతరంగా తెరపైకి వస్తున్నాయి. తెరవెనుక మంత్రాంగం మేరకే గల్లీలో దస్తగిరి మీడియాతో మాట్లాడితే, సునీత కోర్టులో ఇంప్లీడ్ అవుతున్నారు. దస్తగిరిలో చేసిన తప్పుకు ఎక్కడా పశ్చాత్తాపం కనిపించడం లేదు. హీరోయిజం ప్రదర్శించేలా మీడియా సమావేశాల్లో గంటల తరబడి వివేకా హత్య గురించి కథ చెప్పినట్లు చెబుతున్నాడు. ఏకంగా సీఎం జగన్, ఎంపీ అవినాశ్‌రెడ్డిల నుంచి తనకు ప్రాణహాని ఉందని పదే పదే ప్రకటిస్తూ తనో సెలబ్రిటీ అన్నట్లు చెలరేగిపోతున్నాడు. పై నుంచి ‘40 ఇయర్స్ ఇండస్ట్రీ’ సూచనల మేరకు స్థానికంగా టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, మాజీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి డైరెక్షన్‌లో నడుస్తున్నాడు.

దస్తగిరికి టీడీపీ నుంచే ముప్పు

తెర వెనుక నుంచి చిలక పలుకులు పలికిస్తున్న వారి నుంచే తనకు హాని కలిగే అవకాశం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి.. వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరికి ప్రాణహాని తలపెడితే ప్రధానంగా లాభ పడేది టీడీపీనే. ఎందుకంటే.. వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో చులకన చేసి వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తోంది. అందుకే టీడీపీ అధినేత చంద్రబాబు కూడా వివేకా హత్యను కేస్ స్టడీగా తీసుకుని ప్రచారం చేయాలని టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇటువంటి వాటిలో ఆరితేరిన నేతలు టీడీపీలోనే ఉన్నారు. అందుకే పథకం ప్రకారం కిరాయి హంతకుడు దస్తగిరిని రెచ్చగొట్టి.. వైఎస్సార్‌సీపీ నేతలపైన, సీఎంపైన తీవ్ర ఆరోపణలు చేయిస్తున్నారన్నది స్పష్టమవుతోంది. టీడీపీ వారే అతడిని అంత మొందించి ఆ నేరాన్ని వైఎస్సార్‌సీపీ నేతలపై వేసే కుట్రకు శ్రీకారం చుట్టారని తెలుస్తోంది.

దాదాగిరి మామూలుగా లేదు..

తొండూరు పోలీసుస్టేషన్‌లో మల్లెల గ్రామానికి చెందిన పెద్ద గోపాల్ అనే యువకుడిపై స్వయంగా దౌర్జన్యం చేశాడు. ఏఎస్ఐ, పోలీసు కానిస్టేబుళ్లు ఉండగా వారి సమక్షంలోనే చెలరేగిపోయాడు. ఓ చోరీ కేసులో ఇదే తొండూరు మండల ఎలక్ట్రికల్ అధికారులను బెదిరించాడు. శ్రీకాళహస్తిలో ఓ స్థల వివాదం సెటిల్‌మెంట్‌కు వెళ్లి ఓ వర్గం వారిని తీవ్రంగా హెచ్చరించాడు. ఈ మేరకు అక్కడ కేసు కూడా నమోదైంది. యర్రగుంట్ల కేంద్రంగా ఫైనాన్స్ వాహనాల సీజ్ తదితర వ్యవహారాల్లో తల దూర్చి సెటిల్‌మెంట్లు చేస్తున్నాడు. టీడీపీ నేతలు దస్తగిరి భార్య షబానాకు బ్రీఫింగ్ ఇస్తే.. దస్తగిరి ఎల్లో మీడియాకు పాఠం అప్పజెప్పే పనిలో నిమగ్నమయ్యాడు. ఇందుకు ఫలితంగా బీటెక్ రవి నుంచి ఎప్పటికప్పుడు భారీగా డబ్బు అందుతోంది. లింగాల మండలానికి చెందిన నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి, సింహాద్రిపురం మండల వాసి బీటెక్ రవి తెర వెనుక మంత్రాంగం ద్వారానే దస్తగిరి అప్రూవర్‌గా మారడం కొసమెరుపు.


వీడిన ‘షరతుల’ చెర

▶ మొదటి పేజీ తరువాయి

ఆర్ఎస్ఆర్‌లో వారి పేర్లు నమోదయ్యాయి. అప్పటి నుంచి శిస్తు కడుతూనే ఉన్నారు. అవసరానికి వాటిని అమ్ముకున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా జరుగుతున్నాయి. బ్రిటీష్ హయాం నుంచి లావాదేవీలున్న ఆ భూములను 2016 మే 5న జీఓ ఎంఎస్ నెంబర్ 196 ద్వారా టీడీపీ ప్రభుత్వం 22ఏ(1)ఇ కేటగిరీలో పెట్టేసింది. అప్పటి వరకు సర్వ హక్కులతో ఏళ్ల తరబడి ఆ భూములను అనుభవించిన రైతులు ఒక్కసారిగా రోడ్డున పడ్డారు. అమ్మకాలు, కొనుగోళ్లు నిలిచిపోయాయి. బ్యాంకు రుణాలు కూడా ఆగిపోయాయి. అప్పటికే బేరం కుదుర్చుకున్న వారు కొనడానికి ముందుకు రాలేదు. కొందరైతే కొంత డబ్బు తీసుకుని భూమిని వదులుకున్నారు. తమ కూతుళ్లకు ఆ భూమిని ఇచ్చిన తండ్రులు కొందరు అల్లుళ్లకు సమాధానం చెప్పలేక నానా బాధలు పడ్డారు. గత ప్రభుత్వం ఆ భూములపై పంట నష్టం కూడా ఇవ్వలేదు. తహశీల్దార్ నుంచి కలెక్టర్ వరకు, ఎమ్మెల్యే నుంచి మంత్రుల వరకు అనేక మంది చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదు. ధర్నాలు చేసినా అప్పట్లో చంద్రబాబు ప్రభుత్వం కనికరించలేదు. దీంతో వేలాది రైతు కుటుంబాలకు తీరని కష్టంగా మారింది.

జగన్ రాకతో మంచి రోజులు

2019లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారిలో ఆశలు చిగురించాయి. తమ సమస్యను వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులకు చెప్పుకున్నారు. అప్పటికే ఈ సమస్యపై పోరాడిన అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ ఈ విషయాన్ని సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ఈ సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని సీఎం ఆదేశించడంతో రెవెన్యూ శాఖ షరతులు గల పట్టా భూములపై ప్రత్యేకంగా దృష్టి సారించి అధ్యయనం చేసింది. వందేళ్ల నుంచి రైతులు అనుభవిస్తున్న భూములను 22ఏ కేటగిరీలో చేర్చడం తప్పని నిర్ధారించింది. ఒకవేళ ప్రభుత్వం రైతులకు అసైన్డ్ చేసిందనుకున్నా.. 1954కు ముందే అది జరిగింది కాబట్టి నిరభ్యంతరంగా వాటిపై రైతులకు హక్కులు ఉంటాయని తేల్చింది. దీంతో ప్రభుత్వం వాటిని రిజిస్ట్రేషన్ల చట్టం 1908 22ఏ(1)ఇ కేటగిరీ నుంచి తొలగిస్తూ 2022 అక్టోబర్ 7న జీఓ ఎంఎస్ నంబర్ 667ను జారీ చేసింది. గత ఏడాది అక్టోబర్ 20న అవనిగడ్డలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం వైఎస్ జగన్.. నిషేధిత భూముల జాబితా నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించి కొందరికి పట్టాలిచ్చారు.



ఆర్ఎస్ఆర్‌లో షరతులు గల పట్టా అని నమోదైన దృశ్యం

నిషేధిత జాబితా నుంచి తొలగించిన షరతులు గల భూములు

జిల్లా	విస్తీర్ణం (ఎకరాల్లో)
కృష్ణా	18,384
అనంతపురం	3,672.1
ఏలూరు	2,708
ఎన్టీఆర్	2,561.85
అన్నమయ్య	2,513.65
బాపట్ల	1,449.52
పశ్చిమగోదావరి	938.69
తూర్పుగోదావరి	750.11
గుంటూరు	63.16
ప్రకాశం	155.97
శ్రీ సత్యసాయి	91.05
తిరుపతి	41.61
వైఎస్సార్	200
పార్వతీపురం మన్యం	58.57
బీఆర్ అంబేద్కర్ కోనసీమ	10.31
మొత్తం	33,598.59

ఇప్పుడు ఆ భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. బ్యాంకు రుణాలు వస్తున్నాయి. ఆ భూములను సర్వ హక్కులతో రైతులు అనుభవిస్తున్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలోని ఈ షరతుల బారిన పడిన ఏ రైతును కదిలించినా జగన్ ప్రభుత్వం తమకు చేసిన మేలు మరచిపోలేమని భావోద్వేగంతో చెబుతున్నారు.

నా జీవితాన్ని నిలబెట్టారు..



షరతులు గల పట్టా పేరుతో నా లాంటి వేల మంది రైతుల జీవితాలను గత ప్రభుత్వం తలకిందులు చేస్తే, ప్రస్తుత సీఎం జగన్ మళ్లీ జీవితాలు ఇచ్చారు. నాకు 7.21 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మా తాత అల్లపర్తి రామబ్రహ్మం నుంచి మా నాన్న రాధాకృష్ణకు, ఆయన నుంచి నాకు ఆ భూమి వచ్చింది. 1920 నుంచి ఆ భూమిని మా కుటుంబం సాగు చేసుకుంటోంది. అప్పటి నుంచి శిస్తు కట్టాం. అవసరమైనప్పుడు బ్యాంకుల్లో తనఖా పెట్టాం. ఏటా పంట రుణాలు తీసుకున్నాం. మూడు తరాల నుంచి మాకున్న భూమిని 2016లో ఉన్నట్టుండి ప్రభుత్వ భూమిగా ప్రకటించారు. బ్యాంకు రుణం కోసం వెళితే ప్రభుత్వ భూమి కాబట్టి ఇవ్వమన్నారు. పంట దెబ్బతింటే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. తనఖా పెట్టడానికి, అమ్ముకోవడానికి అవకాశం లేదు. భూమి చేతిలోనే ఉంది.. కానీ ఎందుకూ పనికిరానిదిగా మారిపోయింది. నా కూతురు పెళ్లి చేసినప్పుడు ఉన్న భూమిలో కొంత ఆమెకు ఇచ్చా. అది విలువ లేనిదంటూ ఆమె ఇబ్బందులు ఎదుర్కొంది. ఎంత మంది చుట్టూ తిరిగామో లెక్కలేదు. మేం పడిన బాధలు అన్నీ ఇన్నీ కావు. ఆ సమయంలో వైఎస్ జగన్ ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారు. ఇప్పుడు సర్వ హక్కులూ వచ్చాయి. చాలా సంతోషంగా ఉంది.

– అల్లపర్తి హరి మోహనరావు, భావదేవరపల్లి, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా

మా పొలం మాకు దక్కింది



కోడూరు మండలం మాచవరంలో సర్వే నంబర్ 446/ఏలో నాకు 83 సెంట్ల పొలం ఉంది. 2006లో బడే వాసుదేవరావు నుంచి కొనుగోలు చేశాం. రిజిస్ట్రేషన్ కూడా అయింది. ఏడాది క్రితం నా భర్తకు గుండె సమస్య రావడంతో బైపాస్ చేయాలని చెప్పారు. రూ.6 లక్షలు అవసరమవడంతో పొలం అమ్ముదామని బేరం పెడితే ఇది రిజిస్ట్రేషన్‌కు పనికిరాదన్నారు. కో ఆపరేటివ్ సొసైటీ రుణం కోసం వెళ్లినా ఇవ్వలేదు. పంట నష్టం కూడా ఇవ్వలేదు. చాలా బాధపడ్డాం. ఈ ప్రభుత్వం వచ్చాక మా పొలాన్ని మాకు దక్కేలా చేశారు. షరతులు గల పట్టా నుంచి తీసి దానిపై మాకు పూర్తి హక్కు కల్పించారు. చాలా ఆనందంగా ఉంది. ఈ ప్రభుత్వం మేలు మరచిపోము.

– సనకా గోవర్ధన, వి.కొత్తపాలెం, కోడూరు మండలం

పనికి రాదన్న భూమికి విలువ వచ్చింది



నా తండ్రి సనకా కృష్ణమూర్తి నాకు 2.20 ఎకరాలు ఇచ్చారు. 2003లోనే దాన్ని నా పేరుతో రిజిష్టర్ చేసి అప్పగించారు. అప్పటి నుంచి ఆ పొలాన్ని సాగు చేసుకుంటూ అన్ని హక్కులతో ఉపయోగించుకున్నాం. 2018లో పెద్ద రుణం (ఎల్‌టీ లోన్) కోసం బ్యాంకుకు వెళితే ఈ భూమి 22ఏ జాబితాలో ఉందని, లోన్ రాదని చెప్పారు. చాలా బాధలు పడ్డాం. ఇప్పుడు దాన్ని సరి చేశారు. జగన్ ప్రభుత్వానికి ఎంతో రుణ పడి ఉంటాం. పనికిరాదన్న మా భూమికి తిరిగి విలువ కల్పించారు.

– రేపల్లె నాగరాజ, వి.కొత్తపాలెం, కోడూరు మండలం

ఎంతో సంతోషంగా ఉన్నాం



2001లో మా గ్రామంలోని సర్వే నంబర్ 226/1, 228/1లో 3.31 ఎకరాలు కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. 2017 తర్వాత అందులో ఒక ఎకరం మా అబ్బాయి పేరు మీద మార్చాలని వెళితే ఇది 22–ఏ జాబితాలో ఉన్నందున కుదరదన్నారు. చాలా మంది చుట్టూ తిరిగాం. ఎవరూ పట్టించుకోలేదు. అన్నం పెట్టే భూమిని ఇలా చేశారేంటని చాలా బాధ పడ్డాం. ఇప్పుడు దాన్ని సరి చేశారు. అమ్ముకోవడానికి, నా కొడుకు పేర రాయడానికి ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. సంతోషంగా ఉంది.

– రామ్మోహనరావు, లింగారెడ్డిపాలెం, కోడూరు మండలం, కృష్ణా జిల్లా

వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌లో 105 రకాల మందులు

- 67 నుంచి 105కు పెంచిన ప్రభుత్వం
- వీటిలో టీబీ, థైరాయిడ్‌కు వాడే మందులు కూడా
- రాష్ట్రంలో 10,032 విలేజ్ క్లినిక్‌లు

సాక్షి, అమరావతి: ట్యూబర్ క్యులోసిస్ (టీబీ), లెప్రసీ, థైరాయిడ్ సహా పలు వ్యాధులతో బాధపడే వారు మందుల కోసం పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల కోసం వెళ్లాల్సిన తిప్పలు తప్పనున్నాయి. ఈ తరహా వ్యాధులకు వాడే మందులను ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్‌లోనే అందుబాటులోకి తెచ్చింది. అందుబాటులో ఉండే మందుల రకాలను 67 నుంచి 105కు పెంచింది. పెంచిన రకాల మందులను అన్ని విలేజ్ క్లినిక్స్‌కు పంపిణీ చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గ్రామీణులకు వైద్యసేవలను మరింత చేరువ చేస్తూ 2,500 మంది జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్రంలో 10,032 విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారు. బీఎస్సీ నర్సింగ్ అర్హత ఉన్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో)ను ప్రతి క్లినిక్‌లో నియమించారు. ఈ క్లినిక్స్ ద్వారా గ్రామాల్లోనే 12 రకాల వైద్య, 14 రకాల నిర్ధారణ పరీక్షలను అందుబాటులోకి తెచ్చారు. టెలీమెడిసిన్ విధానంలో గైనిక్, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, పీహెచ్‌సీ వైద్యుడి కన్సల్టేషన్ సౌకర్యం కల్పించారు. ఈ క్రమంలో రోజుకు సగటున ఒక్కో క్లినిక్‌లో 20 నుంచి 30 ఓపీలు నమోదవుతున్నాయి.

ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా

పల్లె ప్రజలకు మెరుగైన ఆరోగ్య సంరక్షణ కల్పించడానికి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ విధానంలో ప్రతి విలేజ్ క్లినిక్‌ను నెలలో రెండుసార్లు పీహెచ్‌సీ వైద్యులు సందర్శిస్తున్నారు. రోజంతా ఆ గ్రామంలో ఉండి ఓపీలు నిర్వహించడంతో పాటు, మంచానికే పరిమితమైన వారికి కూడా వైద్యం చేస్తున్నారు. దీంతోపాటు మిగిలిన రోజుల్లో టెలీమెడిసిన్ కన్సల్టేషన్‌లో వైద్యులు వివిధ జబ్బులు, అనారోగ్య సమస్యలున్న వారికి మందులను ప్రిస్క్రైబ్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కొన్ని రకాల మందులు క్లినిక్స్‌లో అందుబాటులో లేకపోతే బాధితులు ప్రత్యేకంగా మందుల కోసం 5–10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పీహెచ్‌సీ, అంతకంటే దూరంలో ఉండే ఏపీవీవీపీ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ఈ తరహా సమస్యలకు చెక్ పెట్టడానికి విలేజ్ క్లినిక్స్‌లోనే అదనంగా 38 రకాల మందులను అందుబాటులోకి తెచ్చారు.

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు



ప్రధాన కేంద్రాల్లో శనివారం నమోదైన గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు(డిగ్రీల్లో)

కేంద్రం	గరిష్టం	కనిష్టం
రెంటచింతలలో	42.8	27.3
రాజమండ్రి	41.0	27.0
కడప	39.5	25.9
కర్నూలు	39.4	23.8
విజయనగరం	39.0	27.0
శ్రీకాకుళం	38.0	24.0
భీమవరం	38.0	25.0
నెల్లూరు	37.5	28.0
ఒంగోలు	37.0	28.0
తిరుపతి	37.0	26.0
అనకాపల్లి	36.3	25.5
విజయవాడ	36.0	27.0
తెలంగాణలో..		
ఆదిలాబాద్	39.3	23.3
రామగుండం	38.6	23.4
హైదరాబాద్	37.0	23.8

ప్రభుత్వ విధుల్లో కోర్టుల జోక్యం తగదు

▶ మొదటి పేజీ తరువాయి

శనివారం నగరంలోని ఒక హోటల్లో నిర్వహించారు. ప్రధాన వక్తగా హాజరైన జస్టిస్ లావు నాగేశ్వరరావు మాట్లాడుతూ డీవీ సుబ్బారావు దేశవ్యాప్తంగా చేసిన ప్రసంగాలు, న్యాయస్థానాల్లో ఆయన చూపిన చతురత అందరికీ ఆదర్శమన్నారు. ప్రజాస్వామ్యం అన్నిటికంటే ఉన్నతమైందని, దానికి విఘాతం కలిగితే న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించే అధికారం ఉందన్నారు. అయితే, పాలన వ్యవహారాలకు సంబంధించి అతి చిన్న అంశంపై కూడా ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకోవడం తగదన్నారు. ఇలా చేయడం వల్ల ప్రభుత్వాలు సుపరిపాలన అందించడం సాధ్యం కాదని ఆయన స్పష్టంచేశారు. కార్యనిర్వాహక విభాగం వ్యవహారాల్లో పాలకుల జోక్యం తగదన్నారు. అదేవిధంగా కార్యనిర్వహణ విభాగంలో పొరపాట్లు జరిగినప్పుడు వాటిని సరిదిద్దుకునేలా న్యాయస్థానాలు సూచనలు చేయాలని పేర్కొన్నారు. ఇటీవల ఉన్నతాధికారులపై ఇస్తున్న కొన్ని తీర్పులు హాస్యాస్పదంగా ఉంటున్నాయన్నారు. న్యాయవ్యవస్థ అనేది సామాన్యుడికి, కార్యనిర్వాహక వర్గానికి మధ్య వారధి అని చెప్పారు. పాలకులు పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. బొగ్గు గనులు, మైన్స్‌లో పనిచేసే కార్మికుల వారి సంక్షేమం వంటివి ముఖ్యమన్నారు. వివిధ నేరాల్లో జైల్లో మగ్గుతున్న ఖైదీల హక్కుల పరిరక్షణ, వారి జీవన పరిస్థితులు, మానవ హక్కుల పరిరక్షణ వంటి విషయాల్లో ప్రభుత్వాలు తమ హద్దులు దాటకూడదన్నారు. వ్యక్తిగత గోప్యత కూడా ప్రాథమిక హక్కుల కిందకే వస్తుందని చెప్పారు. కాలుష్యం వల్ల 2050 నాటికి వాతావరణంలో తీవ్ర మార్పులు వచ్చే అవకాశం ఉందని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కోవిడ్ ప్రభావంతో దేశవ్యాప్తంగా లక్ష మందికి పైగా చిన్నారులు అనాథలుగా మారారని, వారికి అన్ని విధాలా చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, సుపరిపాలన... ప్రభుత్వ పనితీరుకు గీటురాయి అని చెప్పారు. డీవీ సుబ్బారావు కుమారుడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు మాట్లాడుతూ తన తండ్రి ఒకవైపు న్యాయవాదిగా, మరోవైపు ప్రజానాయకుడిగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని విస్తృతమైన సేవలందించారని కొనియాడారు. సెంటర్ ఫర్ పాలసీ డైరెక్టర్ ఆచార్య ఎ.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ డీవీ సుబ్బారావు ఉత్తమ క్రికెటర్ అని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం విశాఖ అభివృద్ధి కోసం చేపట్టిన చర్యలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ చీమలపాటి రవి, జస్టిస్ మాంధాత సీతారామమూర్తి, ఇతర న్యాయమూర్తులు, న్యాయాధికారులు, రాష్ట్ర ఉన్నత విద్య నియంత్రణ కమిటీ సభ్యుడు ఆచార్య పి.సోమరాజు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సీనియర్ సభ్యుడు ఎస్.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



డీవీ సుబ్బారావు చిత్రపటానికి పుష్పాంజలి సమర్పిస్తున్న జస్టిస్ లావు నాగేశ్వరరావు

‘చిరు’ధాన్యాల సాగుకు పెద్ద ప్రోత్సాహం

రాష్ట్రంలో చిరుధాన్యాల సాగు లక్ష్యం 1.66 లక్షల హెక్టార్లు

4.11 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా

ఆర్బీకేల్లో కనీస మద్దతు ధరకు పౌరసరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు

- కనీస మద్దతు ధర నిర్ధారించిన ప్రభుత్వం
- జిల్లాల వారీగా సాగు విస్తీర్ణం లక్ష్యాల నిర్ధారణ
- ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళిక
- సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి వెల్లడి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో చిరుధాన్యాల సాగును ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. ఈ ఆర్థిక ఏడాది(2023–24) 1,66,736 హెక్టార్లలో చిరుధాన్యాలు పండించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత ఆర్థిక ఏడాదితో పోల్చితే ఇది 39,365 హెక్టార్లు అధికం. అలాగే గత ఆర్థిక ఏడాది 3.22 లక్షల మెట్రిక్ టన్నుల చిరుధాన్యాలు ఉత్పత్తి చేయగా.. ఈసారి 4.11 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో సాగు విస్తీర్ణం, వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో పాటు ప్రజలు ఆహారంగా తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్‌రెడ్డి ఆదేశాలిచ్చారు. జిల్లాల వారీగా చిరుధాన్యాల సాగు విస్తీర్ణం లక్ష్యాలను నిర్ధారించారు. అందుకు అనుగుణంగా రైతులు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని సీఎస్ ఆదేశించారు.

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద..

వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలో 160 చిరుధాన్యాల ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పే వారికి తగిన విధంగా ప్రోత్సాహకాలను అందించాలన్నారు. జిల్లా కేంద్రాలు, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో చిరుధాన్యాల స్టాల్స్ ఏర్పాటు చేసి ఆయా ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఆదేశించారు. మహిళా మార్టుల్లోనూ వీటిని విక్రయించాలని సూచించారు. చిరుధాన్యాలను ఆర్బీకేల ద్వారా కనీస మద్దతు ధరకు పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కనీస మద్దతు ధరను కూడా ప్రభుత్వం ప్రకటించింది.

అనేక జబ్బులకు చిరుధాన్యాలతో చెక్

జొన్నలు, సజ్జలు, రాగులు తదితరాల్లో పిండి పదార్థాలు ఎక్కువ. ఇవి దైనందిన అవసరాలకు సరిపడా 70 నుంచి 80 శాతం శక్తిని అందిస్తాయి. నిత్యం వీటిని ఆహారంగా వినియోగిస్తే గుండె జబ్బులు, షుగర్, బీపీ తదితర జబ్బులు అదుపులో ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రాగుల్లో ఖనిజాలు ముఖ్యంగా కాల్షియం అధికంగా ఉండటంతో.. మూత్ర రోగాలను అరికట్టడంతో పాటు దేహపుష్టిని కలుగజేస్తాయి. ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను వినియోగించాల్సిన అవసరముందని నిపుణులు చెబుతున్నారు.

రాష్ట్రంలో 2023-24లో చిరుధాన్యాల సాగు, ఉత్పత్తి ప్రణాళిక

పంట	విస్తీర్ణం (హెక్టార్లలో)	ఉత్పత్తి (లక్షల మెట్రిక్ టన్నుల్లో)
జొన్నలు	80,247	2.81
రాగులు	47,930	0.58
సజ్జలు	22,786	0.59
కొర్రలు	5,328	0.06
సామలు	5,645	0.04
వరిగలు	2,000	0.01
ఇతర చిరు ధాన్యాలు	2,800	0.02
మొత్తం	1,66,736	4.11

చిరుధాన్యాలకు కనీస మద్దతు ధర(క్వింటాల్‌కు)

చిరుధాన్యాలు	కనీస మద్దతు ధర (రూ.ల్లో)
జొన్నలు	2,990
రాగులు	3,578
సజ్జలు	2,350
కొర్రలు	2,500



తప్పులో కాలేసిన గంటా

- సెల్ఫీ చాలెంజ్ పేరుతో అబద్ధాలాడి అడ్డంగా దొరికిన టీడీపీ నేత
- వాస్తవాలను బయటపెట్టిన ఏయూ అధికారవర్గాలు
- ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు 2009లో శంకుస్థాపన
- అప్పుడు సీఎంగా ఉన్నది రోశయ్య.. శంకుస్థాపన చేసిందీ ఆయనే
- రాజకీయాలతో సంబంధం లేకుండా కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం
- టీడీపీ నిర్మించిందంటూ గంటా అవాస్తవ ప్రచారం



2009లో ఏయూ కన్వెన్షన్ సెంటర్‌కు భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నాటి సీఎం రోశయ్య (ఫైల్)

ఎంవీపీ కాలనీ (విశాఖ తూర్పు): సెల్ఫీ ఛాలెంజ్ పేరుతో ఓ పోస్టు పెట్టి టీడీపీ నేత, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తప్పులో కాలేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ ఎదుట సెల్ఫీ దిగి టీడీపీ హయాంలో ఇలాంటివి ఎన్నో అద్భుత భవనాలు నిర్మించాం.. వైఎస్సార్‌సీపీ హయాంలో ఒక్కటైనా నిర్మించారా అంటూ శుక్రవారం ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. అయితే ఈ భవన నిర్మాణంలో అసలు వాస్తవాలను ఆంధ్ర విశ్వవిద్యాలయం అధికారులు బయటపెట్టారు. గంటా చెప్పింది అవాస్తవమని తేల్చిచెప్పారు.

ఇదీ వాస్తవం..

ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్‌కు 14 ఏళ్ల కిందటే బీజం పడింది. భవిష్యత్ అవసరాల కోసం భారీ సీటింగ్ సామర్థ్యంతో ఓ అధునాతన కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం అప్పటి వీసీ ఆచార్య బీలా సత్యనారాయణ, రిజిస్ట్రార్ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి (ప్రస్తుత వీసీ) నిర్ణయించారు. బీచ్ రోడ్డును ఆనుకొని ఉన్న వర్సిటీ భూమిలో 2,500 సీటింగ్ సామర్థ్యంతో దాదాపు రూ.10 కోట్లతో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. అప్పట్లో నగరంలోనే అతి ఎక్కువ సీటింగ్ సామర్థ్యంతో చూపరులను ఆకట్టుకొనేలా అత్యాధునిక డిజైన్‌తో దీని నిర్మాణం చేపట్టారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ఈ భవన నిర్మాణం తొలి దశ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే ఆ తర్వాత రాష్ట్ర విభజన ఉద్యమాల కారణంగా పనుల్లో జాప్యం జరిగింది. ఆ తర్వాత వచ్చిన యూనివర్సిటీ వీసీలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని భవన నిర్మాణాన్ని పూర్తిచేశారు. దీని నిర్మాణంలో రాజకీయ పార్టీలకు ఎలాంటి ప్రమేయం లేదు. అయినా గంటా శ్రీనివాసరావు టీడీపీనే ఈ భవనాన్ని నిర్మించిందంటూ అబద్ధపు ప్రచారం చేయడంపై ఆంధ్ర విశ్వవిద్యాలయ వర్గాలు మండి పడుతున్నాయి.

గంటాకు మతిభ్రమించింది

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు మతి భ్రమించిందని వీఎంఆర్‌డీఏ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల మండిపడ్డారు. 2009లో అప్పటి సీఎం రోశయ్య ఈ భవనానికి శంకుస్థాపన చేసిన ఫొటోను ఆమె శనివారం విడుదల చేశారు.

వివేకా హత్య కేసులో బాబును విచారించాలి

- కుట్రలు, హత్యలు, వెన్నుపోట్లకు పేటెంట్ చంద్రబాబుదే..
- వైఎస్ భారతిపై నోటికొచ్చినట్టు మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం
- మహిళలను అవమానించడం, అభాండాలు వేయడం టీడీపీకి బాగా అలవాటు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ధ్వజం



మహారాణిపేట: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రతిపక్ష నేత చంద్రబాబును విచారించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి డిమాండ్ చేశారు. కుట్రలు, హత్యలు, వెన్నుపోట్లకు పేటెంట్ బాబుదేనన్నారు. సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి గురించి టీడీపీలో కొంతమంది బోడి నాయకులు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పట్టాభి లాంటి వాళ్లు తమ స్థాయి ఏంటో తెలుసుకోవాలని ధ్వజమెత్తారు. శనివారం విశాఖపట్నంలో వరుదు కల్యాణి మీడియాతో మాట్లాడారు. అసలు వివేకా హత్య జరిగిందే టీడీపీ ప్రభుత్వ హయాంలో అని గుర్తుచేశారు. ఈ రోజు మాట్లాడుతున్నవాళ్లు ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. ఆ రోజు పోలీస్ వ్యవస్థను నడిపింది చంద్రబాబు కాదా... అని ప్రశ్నించారు. అప్పుడు ఈ కేసు విషయంలో నిజాలను ఎందుకు తేల్చలేదన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం కళ్లు మూసుకుందా... అని నిలదీశారు. సీబీఐ రాష్ట్రంలోకి రావడానికి వీల్లేదని జీవో తెచ్చిన చంద్రబాబుకు, ఆ పార్టీ నాయకులకు.. సీబీఐ విచారణ గురించి మాట్లాడటానికి సిగ్గు ఉందా... అని కల్యాణి ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఇమేజ్‌ని చూసి ఓర్వలేక.. ప్రతి విషయంలోనూ ఆయన సతీమణిని లాగుతున్నారని ధ్వజమెత్తారు. తండ్రిని పదవి నుంచి తొలగించడానికి భర్తతో కలిసి తెగించిన నారా భువనేశ్వరిలాగా అందరూ ఉంటారని టీడీపీ నాయకులు అనుకుంటున్నారని మండిపడ్డారు. వైఎస్ భారతి కాలి గోటికి సరిపోనివారు కూడా ఆమె గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. మహిళలను అవమానించడం, అభాండాలు వేయడం టీడీపీకి బాగా అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా.. గిరిజన మ్యూజియం


మ్యూజియం నమూనా


మ్యూజియం నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు

- రూ.35 కోట్లతో నిర్మాణం
- గిరిజన సంస్కృతి ప్రతిబింబించేలా కళాఖండాల ఏర్పాటు
- 60 శాతం నిర్మాణ పనులు పూర్తి
- డిసెంబర్ నాటికి పూర్తి చేసి జాతికి అంకితమిచ్చేలా కార్యాచరణ

సాక్షి, అమరావతి: గిరిజన స్వాతంత్య్ర వీరుల చరిత్రను భావితరాలకు అందించి వారిలో స్ఫూర్తి నింపే మహోన్నత లక్ష్యంతో చేపట్టిన మ్యూజియం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆంధ్రా కశ్మీర్‌గా పేరుగాంచిన లంబసింగికి సమీపంలో రూ.35 కోట్లతో ట్రైబల్ ఫ్రీడం ఫైటర్స్ మ్యూజియం పనులు ఇప్పటికే 62.25 శాతానికి పైగా పూర్తయ్యాయి. గిరిజన పోరాటం, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా అత్యాధునిక సదుపాయాలతో ఈ మ్యూజియం నిర్మాణం జరుగుతోంది. దీన్ని ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసి జాతికి అంకితమిచ్చేలా కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే అరకు, కర్నూలు జిల్లా శ్రీశైలం, శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో మ్యూజియంలున్నాయి. అల్లూరి సీతారామరాజుతో పాటు స్వాతంత్య్ర సంగ్రామంలో గర్జించిన గిరిజన యోధులు మల్లు దొర, గంటం దొర విగ్రహాలను నెలకొల్పనున్నారు. గిరిజన యోధుల చరిత్రను భావితరాలకు అందించేలా శిల్పాలు, ఫొటోలను ఏర్పాటు చేస్తారు. బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన గిరిజన పోరాట ఘట్టాలకు సంబంధించిన పూర్తి వివరాలను అందుబాటులోకి తెస్తారు. గిరిజనుల జీవన విధానం, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించిన అంశాలను కళాఖండాలుగా ఏర్పాటు చేస్తారు. మ్యూజియం గోడలు, పైకప్పుపై గిరిజన కళాకృతులను ఏర్పాటు చేస్తారు. నాటి గిరిజన స్వాతంత్య్ర సమరయోధుల చరిత్రను సందర్శకుల కళ్లకు కట్టినట్టు వివరించడానికి 300 మంది కూర్చుని వీక్షించేలా డిజిటల్ థియేటర్‌ను నిర్మిస్తున్నారు. ట్రైబల్ థీమ్ హట్‌తో కూడిన రెస్టారెంట్, ఓపెన్ థియేటర్, స్వాగత ప్లాజాలను నిర్మిస్తున్నారు.

పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం

రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు మంజూరైన గిరిజన మ్యూజియం నిర్మాణాన్ని గత టీడీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక దీని నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధపెట్టింది. 2021లో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం లంబసింగి సమీపంలోని తాజంగిలో 21.67ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించడంతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

వేగంగా నిర్మాణ పనులు

నాలుగు విభాగాలుగా చేపట్టిన మ్యూజియం నిర్మాణాన్ని ప్రభుత్వం ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు కార్యాచరణ చేపట్టింది. సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో యంత్రాంగం సమన్వయంతో పని చేస్తోంది. కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రిత్వ శాఖ గిరిజన స్వాతంత్య్ర పోరాట యోధుల మ్యూజియంను మంజూరు చేసి రూ.15 కోట్లు కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.20 కోట్లతో పాటు 21.67 ఎకరాల భూమిని కేటాయించడంతో మ్యూజియం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.

– రవీంద్రబాబు, మిషన్ డైరెక్టర్, గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్

బాబు కుట్ర బట్టబయలు

▶ మొదటి పేజీ తరువాయి

రాళ్లతో దాడిచేశారు. అదికూడా యర్రగొండపాలెంలోని మంత్రి ఆదిమూలపు సురేష్ ఇంటిపక్కనే నక్కి మరీ రాళ్ల వర్షం కురిపించారు. ఈ దాడికి సంబంధించి టీడీపీ కార్యకర్తలు, నాయకుల ఫొటోలు, వీడియోలు శనివారం బయటపడ్డాయి. ఆధారాలతో సహా వెలుగుచూడడంతో టీడీపీ నేతలతో పాటు ఆ పార్టీ పెద్దలు ఖంగుతిన్నారు. వారితో రాళ్ల దాడి చేయించడమే కాక.. ఆ పని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలదేనని స్వయానా చంద్రబాబు ప్రకటించడంతో వారి పరిస్థితి నోట్లో పచ్చివెలక్కాయ పడినట్లయింది. ఇక పచ్చ మీడియా అయితే రెచ్చిపోయి ఇదంతా అధికార వైఎస్సార్‌సీపీ వాళ్ల పనేనని ప్రముఖంగా ప్రచురించాయి.

దొంగే.. దొంగ దొంగ అన్నట్లు..

కుట్రలు పన్నడం.. వాటిని పక్క పార్టీ వాళ్ల మీదకు నెట్టడం ఇదీ చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. యర్రగొండపాలెంలో జరిగింది ఇదే. చంద్రబాబు మూడోరోజు పర్యటన సందర్భంగా శుక్రవారం యర్రగొండపాలెం వచ్చారు. ఈ సందర్భంగా.. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని ఆ వర్గం వారు పెద్దఎత్తున శాంతియుత నిరసనకు దిగారు. రోడ్డు పక్కన నిలబడి నల్ల బ్యాడ్జీలు, నల్లజెండాలు, ప్లకార్డులు, నల్ల బెలూన్లతో ప్రశాంతంగా నిరసన వ్యక్తంచేశారు. ఇదే విషయాన్ని మంత్రి సురేష్ ఒకరోజు ముందే మీడియా సమక్షంలో కూడా వెల్లడించారు. చెప్పినట్లుగానే మంత్రి సురేష్ నిరసనలో పాల్గొని దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసి దళిత రిజర్వు నియోజకవర్గంలోకి ఏ విధంగా వస్తావు అంటూ చంద్రబాబును నిలదీశారు. దీంతో చంద్రబాబులో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అంతే.. తన కారులోంచి బయటకు వచ్చి నిరసనకారుల వైపు వేలు చూపించి మరీ భయపెడుతూ రెచ్చగొట్టారు. అలాగే, టీడీపీ కార్యకర్తలను, నేతలను దళితులపై దాడికి ఉసిగొల్పారు. చంద్రబాబే రెచ్చగొట్టటంతో ఆయన సామాజికవర్గానికి చెందిన మన్నే రవీంద్ర, ఆయన ప్రధాన అనుచరులు కొందరు రెచ్చిపోయి రాళ్ల దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో పలువురు దళితులు, వైఎస్సార్‌సీపీ నేతలు, పోలీసులు గాయపడ్డారు.

పోలీసులకు ఫిర్యాదులు..

మరోవైపు.. వాస్తవాలను మరుగుపరిచి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు చంద్రబాబుపై రాళ్ల దాడి చేశారంటూ ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్పీ నాగేశ్వరరావుకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్దన్, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్, టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తోపాటు పలువురు శనివారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. మరోపక్క.. టీడీపీ పెద్దలు గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామంటూ బెదిరింపులకు దిగారు. అయితే, టీడీపీ నేతలు దాడికి పాల్పడిన వీడియోలు బయటకొచ్చాయి. దీనికి సంబంధించి పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. టీడీపీ వారే దాడికి పాల్పడ్డారన్న కుట్ర కోణం బయటపడటంతో ఆ పార్టీ పెద్దలు ఇప్పుడు ఆత్మరక్షణలో పడ్డారు. మరోవైపు.. టీడీపీ నేతల దాడులపై వైఎస్సార్‌సీపీ నేతలు సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మూడు కేసులు నమోదు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు యర్రగొండపాలెం పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించడంతో మొత్తం మూడు కేసులు నమోదు చేసినట్లు మార్కాపురం డీఎస్పీ కె.కిషోర్‌కుమార్ శనివారం మీడియాకు తెలిపారు. యర్రగొండపాలెంలో శుక్రవారం రోడ్‌షో సందర్భంగా బహిరంగ సభకు అనుమతిచ్చిన ప్రాంతంలో కాకుండా ఎక్కువ జనసంచారం ఉన్న ప్రాంతంలో సభను పెట్టారని, దీనిపై ఆ పార్టీ నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. రోడ్‌షో సందర్భంగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ క్యాంప్ కార్యాలయం వద్ద రాళ్లు రువ్విన సంఘటనలో కొంతమందికి గాయాలయ్యాయని, ఆ రాళ్లు రువ్విన వారిని గుర్తించినట్లు చెప్పారు. వారిలో ఒక బాలుడు కూడా ఉన్నాడని ఆయన తెలిపారు. ఈ దాడిలో గాయపడ్డ వైఎస్సార్‌సీపీకి చెందిన జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, టీడీపీకి చెందిన ఎం.హరిబాబు తమకు గాయాలైనట్లు ఫిర్యాదు చేశారన్నారు. ఈ రెండు కేసులను నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

రెచ్చగొట్టి రాళ్ల దాడి చేయించింది బాబే..

మంత్రి ఆదిమూలపు సురేష్


యర్రగొండపాలెం: ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో టీడీపీ అల్లరి మూకలను రెచ్చగొట్టి రాళ్లదాడి చేయించింది చంద్రబాబేనని పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ధ్వజమెత్తారు. చుండూరు, కారంచేడుల్లో మాదిరిగా మారణహోమం సృష్టించాలని ప్రయత్నించారని తీవ్ర విమర్శలు చేశారు. యర్రగొండపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సురేష్ శనివారం మీడియాతో మాట్లాడారు. దళితులపై చంద్రబాబు, లోకేశ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు శాంతియుతంగా నిరసన తెలియచేస్తుంటే టీడీపీ శ్రేణులతో దాడి చేయించారని మండిపడ్డారు. దళితులకు క్షమాపణలు చెప్పకుండా అహంకారంతో వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మారణహోమమైనా సృష్టిస్తాను తప్ప.. క్షమాపణ మాత్రం చెప్పను.. అనే ధోరణితో చంద్రబాబు వ్యవహరించారని దుయ్యబట్టారు. తన క్యాంపు కార్యాలయం వద్దకు వచ్చిన కాన్వాయ్‌ను చంద్రబాబు ఆపి దళితులు, తమ కార్యకర్తలపై టీడీపీ శ్రేణులతో రాళ్ల దాడి చేయించారని ఆరోపించారు. దళితులు నిరసన తెలపడానికే పనికిరారన్నట్టు అహంకారంగా వ్యవహరించారని మండిపడ్డారు. ముందస్తు వ్యూహం ప్రకారం కుట్రతో రాళ్లు, ఇనుప రాడ్లు, జెండా కర్రలతో దాడులకు పురికొల్పారని విమర్శించారు. ఈ దాడుల్లో తమవారు ముగ్గురు గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో వ్యాఖ్యలకూ బాబు క్షమాపణ చెప్పలేదు..

గతంలో దళితులపై చేసిన వ్యాఖ్యలకు కూడా చంద్రబాబు క్షమాపణ చెప్పలేదని మంత్రి సురేష్ గుర్తుచేశారు. కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదన్నారు. దళితులు ఏం పీకుతారంటూ లోకేశ్ వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాము ఏం పీకుతామో టీడీపీకి చూపిస్తామని హెచ్చరించారు. తగిన సమయంలో గుణపాఠం చెబుతామన్నారు. అవకాశాలు ఇస్తే దళితులు రాణించగలుగుతారని నమ్మిన నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని ప్రశంసించారు. దళితులకు అంగ, ఆర్థిక బలాలు లేకపోయినా ఓటు బలం ఉందని తెలిపారు. ఎల్లో మీడియా తమను రౌడీలుగా చిత్రీకరించినా అసలు వాస్తవాన్ని ఎవరూ వక్రీకరించలేరన్నారు. ఆదిమూలపు విశాల్, ఉడుముల శ్రీనివాసరెడ్డి, మూర్తిరెడ్డి, దొంతా కిరణ్‌గౌడ్, చేదూరి విజయభాస్కర్ పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే రంగురాళ్ల తవ్వకాలకు పునాది

- నాపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా
- లోకేశ్‌కు అధికార పార్టీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ సవాల్



నర్సీపట్నం (అనకాపల్లి జిల్లా): రంగురాళ్ల ద్వారా ఒక్క రూపాయి అయినా తాను సంపాదించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని నర్సీపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే టీడీపీ నాయకుడు నారా లోకేశ్ రాజకీయాల నుంచి తప్పుకోవాలన్నారు. రంగురాళ్ల తవ్వకాలపై నారా లోకేశ్ ట్విట్టర్‌లో తనపై చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే గణేష్ ధ్వజమెత్తారు. అవగాహన లేకుండా రాజకీయ లబ్ధి కోసం లోకేశ్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రంగురాళ్ల తవ్వకాలకు టీడీపీ హయాంలోనే పునాది పడిందన్న విషయాన్ని ఆయన తెలుసుకోవాలని సూచించారు. టీడీపీ స్థానిక నాయకులను అడిగితే అసలు నిజాలు తెలుస్తాయన్నారు.

క్షమాపణలు చెప్పమంటే దాడులు చేయిస్తావా?

దళిత మంత్రి సురేష్‌పై దగ్గరుండి రాళ్లేయిస్తావా?.. యర్రగొండపాలెం ఘటనపై వైఎస్సార్‌సీపీ నేతల ఫైర్

సాక్షి, అమరావతి/దేవరాపల్లి (అనకాపల్లి జిల్లా): ‘దళితులను కించపరుస్తూ మీ తండ్రీకొడుకులిద్దరూ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని అడిగిన ఎస్సీ మంత్రి ఆదిమూలపు సురేష్‌పై నీ పార్టీ కార్యకర్తలతో దగ్గరుండి రాళ్లతో దాడి చేయిస్తావా..?’ అంటూ డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు, మంత్రి మేరుగు నాగార్జునతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు చంద్రబాబును ప్రశ్నించారు. మంత్రి సురేష్ అంతుచూస్తానంటూ... చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం విచారణ జరపాలని వారు కోరారు. నిరసన వ్యక్తం చేస్తే దాడులు చేస్తారా.. అంటూ వారు శనివారం వేర్వేరు ప్రాంతాల్లో మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు. వారు ఇంకా ఏమన్నారంటే..

దాడులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు



దళితులను చులకనగా చూడటం, హేళనగా మాట్లాడటం, ఇదేమని ప్రశ్నిస్తే దాడులు చేయించడాన్ని చంద్రబాబు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. నిన్ను, నీ అహంకారపూరిత రాజకీయాన్ని ప్రజలు శాశ్వతంగా భూస్థాపితం చేస్తారు. 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారు. దళితులకు ఆత్మాభిమానం ఉండదనే భ్రమల్లో ఉండి పిచ్చిప్రేలాపనలు చేస్తే ప్రజలు తగిన బుద్ధిచెబుతారు. దళితులకు క్షమాపణ చెప్పకపోతే ఎక్కడికెళ్లినా నిరసన తెలియజేస్తాం.

– కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు

బాబుది డైవర్షన్ పాలిటిక్స్



టైమ్స్ నౌ నవభారత్ సర్వేలో 24–25 ఎంపీ స్థానాలు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంటుందని వెల్లడించగానే చంద్రబాబు వెన్నులో వణుకు పుట్టింది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో వైఎస్సార్‌సీపీకి జనాదరణ పెరుగుతుండడాన్ని తట్టుకోలేకే చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. అందులో భాగమే యర్రగొండపాలెం ఘటన. తరచూ దళితులను అవహేళన చేస్తున్న చంద్రబాబు, ఆయన కొడుకు లోకేశ్ వెంటనే క్షమాపణ చెప్పాలి. ఇక టీడీపీ నేత పట్టాభి నోరుజారితే నాలుక కోస్తాం. మా పార్టీ నిరసన వ్యక్తంచేయడం తప్పా? అంతమాత్రాన మంత్రి సురేష్, వైఎస్సార్‌సీపీ శ్రేణులపై దాడిచేస్తారా?

– మొండితోక అరుణ్‌కుమార్, ఎమ్మెల్సీ

క్షమాపణ చెప్పేవరకు నిలదీస్తాం

దళితులను అవహేళన చేస్తున్న టీడీపీ, చంద్రబాబు వైఖరి ఏమిటి? దళితులకు క్షమాపణలు చెప్పేవరకు బాబును ఎక్కడికక్కడ నిలదీస్తాం. దళితులపట్ల బాబు నీచమైన వైఖరిని ఇప్పటికైనా మానుకోవాలి. బాబుకున్న ఎల్లో మీడియా ద్వారా ప్రతి అంశాన్నీ అబద్ధాలతో ప్రచారం చేస్తారా?

దళితులను చూస్తే ఎందుకంత కడుపుమంట?



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన, సామాజిక న్యాయంతో సాధికారత సాధిస్తున్న దళితులను చూస్తే నీకు ఎందుకంత కడుపుమంట? దళితులను అవహేళన చేస్తూ చంద్రబాబు, లోకేశ్ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని యర్రగొండపాలెంలో ఎస్సీ మంత్రి ఆదిమూలపు సురేష్ లేవనెత్తిన అంశంపై సమాధానం చెప్పాలి. శాంతియుతంగా నిరసన తెలిపిన మంత్రి సురేష్, దళితులపై టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టి చంద్రబాబు దాడులు చేయించారు. మంత్రి సురేష్‌ను అంతు చూస్తానంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం విచారణ జరపాలి.. ఆయనకు భద్రత పెంచాలి.

– డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ



యర్రగొండపాలెంలో దళితుల మీద దాడులు చేయించి.. దళితులే తనపై దాడులు చేశారంటూ చంద్రబాబు అండ్ కో ఎదురు దాడిచేస్తోంది. మనిషి రూపంలో ఉన్న సైతాన్ చంద్రబాబు.

– జూపూడి ప్రభాకర్‌రావు, ప్రభుత్వ సలహాదారు

నిన్నూ, నీ పార్టీని భూస్థాపితం చేస్తాం



ఎస్సీలను భయపెట్టాలని చూస్తే.. నిన్ను, నీ పార్టీని భూస్థాపితం చేస్తాం జాగ్రత్త. ఎస్సీలకు క్షమాపణ చెప్పకుంటే రాష్ట్రంలో నువ్వు ఎక్కడకెళ్లినా దళితులు ఇదే రీతిలో నిలదీస్తూనే ఉంటారు. లోకేశ్ తండ్రి కంటే మరో అడుగు ముందుకేసి దళితులు పీకిందేమీ లేదు... అంటూ ఎస్సీలను అవమానపరిచాడు. ఈ వ్యాఖ్యలకు చేసినందుకు ఎస్సీలకు క్షమాపణ చెప్పాలి. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఎస్సీ మంత్రి ఆదిమూలపు సురేష్, దళితులపై చంద్రబాబు వీధి రౌడీలా బరితెగించి.. దగ్గరుండి టీడీపీ కార్యకర్తలతో రాళ్లు, ఇనుప రాడ్లు, చెప్పులతో కర్కశంగా ఎలా దాడులు చేయించారో రాష్ట్ర ప్రజలందరూ చూశారు. అమరావతి రాజధాని ప్రాంతంలో దళితులు ఉండకూడదని.. ఉంటే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని చంద్రబాబు ఎస్సీలను అవహేళన చేస్తున్నారు. కానీ, సీఎం జగన్ అమరావతిలో ఎస్సీలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయించారు. దళితుల్ని వెలివేసి వారి శవాల మీద పేలాలు ఏరుకునేలా రాజకీయాలు చేయాలని చూస్తే.. నిన్నే ప్రజలు వెలేస్తారు జాగ్రత్త చంద్రబాబూ.

– మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

కోరుకున్నది కొనేస్తున్నారు!

- ఆన్‌లైన్ షాపింగ్‌పై మధ్య వయస్కుల అధికాసక్తి
- వీరిలోనూ మెట్రో నగరాలకు చెందని చిన్న పట్టణాల మహిళలే ఎక్కువ
- బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్, మ్యాట్రిక్స్ పార్ట్‌నర్స్ ఇండియా అధ్యయనంలో వెల్లడి



సాక్షి, హైదరాబాద్

ఓ కొత్త వర్గం కస్టమర్లు ఆన్‌లైన్ షాపింగ్‌పై అధికాసక్తి చూపిస్తున్నారు. నవతరం ముఖ్యంగా 18 నుంచి 25 ఏళ్ల లోపు యువతే ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కువ చేస్తారనే అభిప్రాయం ఉంది. కానీ 35 ఏళ్లకు పైబడిన వారు ఈ తరహా షాపింగ్‌పై అధికంగా మొగ్గుచూపుతున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వివిధ రకాల బ్రాండెడ్ వస్తువులు మొదలుకుని ఫ్యాషన్ దుస్తులు, ఇతర కొనుగోళ్లలో వీరు ముందున్నట్టు స్పష్టమౌతోంది. వివిధ రకాల యాప్‌లు, వెబ్‌సైట్ల వాడకంలో యువతరం ముందున్నా, ఇప్పుడు మధ్య వయస్కులు కూడా ఈ విషయంలో వారితో పోటీ పడుతున్నారు. కరోనా మహమ్మారి కాలంలో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కొనుగోళ్లు ఊపందుకోగా తర్వాతి కాలంలో ఇది మరింత విస్తరించింది. క్రమంగా ఇది అలవాటుగా కూడా మారినట్లు వెల్లడవుతోంది. 2021లో మూడు నుంచి నాలుగు కోట్ల మంది కొత్తగా ఆన్‌లైన్ షాపర్స్ జాబితాలో చేరగా, అందులో 67 శాతం మంది 35 ఏళ్లకు పైబడిన వారే ఉండటం గమనార్హం. కాగా అందులోనూ అధికశాతం మెట్రో నగరాలకు చెందని చిన్న పట్టణాల మహిళలే ఎక్కువగా ఉండడం మరో విశేషం. వివిధ బ్రాండ్ల దుస్తులు గతంలో అందుబాటులో లేక నిరుత్సాహపడిన వీరంతా, ఇప్పుడు ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా పెద్దమొత్తంలో ఖర్చు చేస్తూ బ్రాండెడ్ వస్తువులపై తమకున్న మోజును, ఇష్టాన్ని చాటుతున్నారు. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్, మ్యాట్రిక్స్ పార్ట్‌నర్స్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన తాజా అధ్యయనంలో అనేక ఆసక్తికరమైన అంశాలు వెల్లడయ్యాయి.

ముఖ్యాంశాలివే...

- కొత్త ఆన్‌లైన్ కస్టమర్లు డిజిటల్ విధానాలను గతంలో అంతగా వినియోగించకపోయినా, ఇప్పుడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌లో సులభంగా షాపింగ్ చేసే పద్ధతులను అన్వేషిస్తున్నారు.
- ఆన్‌లైన్‌లో వివిధ వస్తువులను షాపింగ్ చేస్తున్నపుడు ప్రాంతీయ భాషల్లో వాయిస్, వీడియో అసిస్టెన్స్ సర్వీసులను వీరు ఉపయోగిస్తున్నారు.
- ఈ సెగ్మెంట్ కస్టమర్లకు దగ్గరయ్యేందుకు చిన్న, మధ్యతరహా విక్రయదారుల ద్వారా స్థానికంగా ఆయా ఉత్పత్తులు అందుబాటులోకి వచ్చేలా ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ కామర్స్ కంపెనీలు తమ వంతు కృషి చేస్తున్నాయి.
- తమకు గతేడాది రెండో శ్రేణి నగరాలు, అంతకంటే కిందిస్థాయి ప్రదేశాల నుంచే 80 శాతం ఆర్డర్లు వచ్చినట్టుగా మీషో వెల్లడించింది.
- రాబోయే మూడేళ్లలో చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల నుంచే 50 శాతం ఆదాయం వస్తుందని కంపెనీలు అంచనా వేస్తున్నాయి.

ఇప్పుడు పరిస్థితి మారిపోయింది

గతంలో కస్టమర్లను ఆకర్షించేందుకు ఆన్‌లైన్ కంపెనీలు డిస్కౌంట్లు, ఇతర మార్కెటింగ్ టెక్నిక్‌లను ఉపయోగించేవి. ఇప్పుడు ఆ పరిస్థితిలో మార్పు వచ్చింది. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సర్వీసెస్ వంటివి మామూలై పోయాయి. ఇప్పుడు ఆన్‌లైన్ షాపింగ్ అందుబాటులోకి రావడంతో వీరు, వారు అనే తేడా లేకుండా అన్ని వర్గాల వారు ఖర్చుకు వెనకాడకుండా తమకు నచ్చిన వస్తువులు కొనేందుకు సిద్ధమౌతున్నారు.

తరుణ్ తావ్డా, ఎండీ, మ్యాట్రిక్స్ పార్ట్‌నర్స్ ఇండియా

క్లుప్తంగా...

ఏపీఈసెట్ పరీక్ష జూన్ 20కి వాయిదా

సాక్షి, అమరావతి /బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూ కాకినాడ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మే 5వ తేదీన నిర్వహించాల్సిన ఏపీ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీఈసెట్–2023) జూన్ 20వ తేదీకి వాయిదా వేసినట్లు సెట్ చైర్మన్ డాక్టర్ జీవీఆర్ ప్రసాదరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలిటెక్నిక్ చివరి సంవత్సర పరీక్షలు పూర్తి కానందున సాంకేతిక విద్యాశాఖ అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే 8500404562 నంబరులో సంప్రదించాలని సూచించారు.

వాహన తనిఖీల్లో భారీగా నగదు పట్టివేత

- రూ.2.50 కోట్లు సీజ్.. ఇద్దరి అరెస్టు

కర్నూలు: కర్నూలు శివారులోని 44వ నంబర్ జాతీయ రహదారి ఆర్టీవో చెక్‌పోస్టు వద్ద పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. కర్నూలు అర్బన్ తాలూకా సీఐ రామలింగమయ్య, ఎస్‌ఐలు మన్మథవిజయ్, రామయ్య సిబ్బందితో కలసి హెచ్‌పీ పెట్రోల్ బంకు వద్ద శనివారం ఉదయం వాహన తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న పీఎన్04 ఏడబ్ల్యూ 6788 నంబర్ కారును ఆపి తనిఖీ చేయగా రూ.2.50 కోట్ల నగదు బయటపడింది. కారులో ఉన్న మహారాష్ట్రకు చెందిన అక్షయ్‌కుమార్, నవనీత్ (ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారు)ను అదుపులోకి తీసుకుని విచారించారు. డబ్బుకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో నగదుతో పాటు కారును సీజ్ చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఆదాయ పన్ను శాఖ అధికారులకు సమాచారమిచ్చినట్లు సీఐ రామలింగమయ్య తెలిపారు.

తక్షణమే కొత్త గనుల ప్రారంభం

- కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా

సాక్షి, హైదరాబాద్: దేశంలో విద్యుత్ వినియోగం బాగా పెరుగుతున్నందున కొత్త గనులను తక్షణమే ప్రారంభించాలని కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా సూచించారు. ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో కొత్త బొగ్గు గనులపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమృత్‌లాల్ మీనా మాట్లాడుతూ కొత్త గనుల నుండి సకాలంలో బొగ్గు ఉత్పత్తి జరిగి తీరాలని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌కు అన్ని అనుమతులు లభించి ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న నేపథ్యంలో.. పర్యావరణ, అటవీ శాఖ సహకరించాలని కోరారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాక్‌కు స్టేజ్ 1, స్టేజ్ 2 అనుమతులు లభించాయని వివరించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణాకు అన్ని రకాల ఏర్పాట్లను చేసుకొని తవ్వకానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

మరిన్ని గ్రామీణ రోడ్లకు మహర్దశ

గ్రామీణ ప్రాంతాల్లో మరో 916 కిలోమీటర్ల రోడ్ల ఆధునీకరణ

సాక్షి, అమరావతి: గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా మరింత సులభతరం అవనుంది. పాడుబడిపోయిన పాత రోడ్లను పునర్నిర్మించి, ఆధునికంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పీఎంజీఎస్‌వై కింద 2,684 కిలోమీటర్ల రోడ్లను ఆధునీకరించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు మరో 916.22 కిలోమీటర్ల పొడవున రహదారులను పునర్నిర్మించనుంది. పీఎంజీఎస్‌వై ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో రూ. 1066.10 కోట్లతో 115 పాడుబడిన పాత తారు రోడ్లను పునర్నిర్మించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆమోదం తెలిపింది. ఆ రోడ్లలో 74 పెద్ద పెద్ద బ్రిడ్జిలను కూడా నిర్మిస్తారు. వీటి మొత్తం నిడివి 6918.97 మీటర్లు (అంటే దాదాపు ఏడు కిలో మీటర్లు) ఉంటుంది. వీటిలో 22 బ్రిడ్జిలు ఒక్కొక్కటి 150 మీటర్ల పొడవుకన్నా ఎక్కువ నిడివి ఉంటాయని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇటీవల జరిగిన కేంద్ర, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల ఎంపవర్డ్ కమిటీ మీటింగ్‌లో ఈమేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా 1,069 కిలోమీటర్ల పొడవున 131 తారు రోడ్ల పునర్నిర్మాణానికి రాష్ట్ర అధికారులు ప్రతిపాదించారు. వీటిలో 115 రోడ్ల పునర్నిర్మాణానికి ఎంపవర్డ్ కమిటీ ఆమోదం తెలిపింది. వీటిలో 153.01 కిలోమీటర్ల మేర రోడ్లను 5.5 మీటర్ల వెడల్పుతో కిలోమీటర్‌కు రూ.85.20 లక్షల ఖర్చుతో పునర్నిర్మిస్తారు. మిగిలిన రోడ్లను 3.75 మీటర్ల వెడల్పుతో కిలోమీటర్‌కు 58.41 లక్షలతో పునర్నిర్మిస్తారు. పీఎంజీఎస్‌వై కింద ఈ రోడ్ల ఆధునీకరణకు అయ్యే ఖర్చులో 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఈ రోడ్లకు అంచనాలు ఇప్పటికే పూర్తయినందున, కేంద్రం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడిన వెంటనే టెండర్ల ప్రక్రియ కూడా చేపట్టనున్నట్టు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు వెల్లడించారు.



పీఎంజీఎస్‌వై పథకంలోనే 2684 కి. మీటర్ల కొత్త రోడ్లు..

దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో 1.25 లక్షల కిలోమీటర్ల మేర పాత రోడ్ల పునర్నిర్మాణానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ 2019లో పీఎంజీఎస్‌వై –3ని ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రానికి 3,285 కిలోమీటర్ల పొడవున రోడ్ల ఆధునీకరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. గత నాలుగేళ్లలో అందులో 2,314 కిలోమీటర్ల రోడ్లకు ఇప్పటికే ఆమోదం తెలిపింది. వీటిలో 1804 కిలోమీటర్ల రహదారుల నిర్మాణాన్ని ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేసింది. దీనికి తోడు పీఎంజీఎస్‌వై, ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ (నక్సల్స్, తీవ్రవాద ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి ఉద్దేశించిన పథకం) కింద గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రానికి పలు రోడ్లను కేంద్రం మంజూరు చేసింది. వాటికి నిధులు కూడా విడుదల చేసింది. అయినప్పటికీ, అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పనులు పూర్తి చేయలేదు. ఇలా పెండింగ్‌లో ఉన్న 880 కిలోమీటర్ల రహదారులను కూడా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో పూర్తి చేసింది. ఇలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం మొత్తం 2,684 కిలోమీటర్ల రోడ్లను నిర్మించినట్లు అధికారులు వివరించారు. ఫిబ్రవరి 15వ తేదీ వరకు పూర్తయిన పనులకు బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు.

ఫ్యామిలీ పెన్షన్ ఆర్థిక ప్రయోజనం కాదు

- అది మోటారు వాహన చట్టం పరిధిలోకి రాదు
- మోటారు ప్రమాద క్లెయిమ్‌ల ట్రిబ్యునల్ ఉత్తర్వులను తప్పుపట్టిన హైకోర్టు
- ప్రమాదం కేసులో రూ.37.07 లక్షలు చెల్లించాలని ఆదేశం

సాక్షి, అమరావతి: మోటారు వాహనాల చట్టం ప్రకారం ప్రమాద బీమాను మదింపు చేసే సమయంలో కుటుంబ పెన్షన్‌ను పరిగణనలోకి తీసుకోరాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఫ్యామిలీ పెన్షన్ అన్నది మోటారు వాహనాల చట్టం పరిధిలోకి రాదని, దానిని ఆర్థికపరమైన ప్రయోజనంగా భావించడానికి వీల్లేదని తేల్చి చెప్పింది. ఫ్యామిలీ పెన్షన్ అన్నది ఉద్యోగి తాను అందించిన సేవలకు తనవంతుగా తన కుటుంబ ప్రయోజనం కోసం కూడబెట్టే మొత్తమని తెలిపింది. ఫ్యామిలీ పెన్షన్‌ను ఆర్థిక ప్రయోజనంగా పేర్కొంటూ మృతుని భార్యకు చెల్లించాల్సిన పరిహారం మొత్తాన్ని తగ్గించడానికి వీల్లేదంది. ఇలా ఫ్యామిలీ పెన్షన్ ఆధారంగా పరిహారం తగ్గించి నిర్ణయిస్తూ మోటారు ప్రమాద క్లెయిమ్‌ల ట్రిబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు తప్పుపట్టింది. మృతుడు మరణించే నాటికి అతని వయసు, స్థూల జీతం, అతనిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబ సభ్యులు తదితర విషయాలను పరిగణనలోకి తీసుకుని పరిహారం మొత్తాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని తెలిపింది. ఓ మోటారు ప్రమాద కేసులో మృతుని కుటుంబ సభ్యులకు రూ.21.20 లక్షల పరిహారం చెల్లించాలంటూ విశాఖపట్నం మోటారు ప్రమాద క్లెయిమ్‌ల ట్రిబ్యునల్ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సవరించింది. ఆ రూ.21.20 లక్షలకు అదనంగా మరో రూ.15.87 లక్షలు కలిపి మొత్తం రూ.37.07 లక్షల పరిహారం చెల్లించాలని చెన్నైకు చెందిన వాహన డ్రైవర్, చెన్నై మునిసిపల్ కార్పొరేషన్, న్యూ ఇండియా అస్యూరెన్స్ లిమిటెడ్ తదితరులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ మంతోజు గంగారావు, జస్టిస్ దుప్పల వెంకటరమణ ధర్మాసనం తీర్పు వెలువరించింది.

కేసు వివరాలివీ..

విశాఖపట్నంలోని గోపాలపురానికి చెందిన తిరుపతిరావు చెన్నైలోని సైంటిఫిక్ రీసెర్చ్ కౌన్సిల్‌లో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేశారు. 2013లో చెన్నై మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన వాహనం ఢీ కొనడంతో బైక్‌పై వెళుతున్న తిరుపతిరావు, ఆయన కుమార్తె మరణించారు. ఈ ప్రమాద ఘటనపై విశాఖపట్నం మోటారు వాహన ప్రమాద క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన మృతుని భార్య ధనలక్ష్మి, కుమారుడు చరణ్‌తేజ తమకు రూ.51 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు. విచారణ జరిపిన ట్రిబ్యునల్ మృతుని కుటుంబ సభ్యులకు రూ.21.20 లక్షలను పరిహారంగా చెల్లించాలని ప్రమాదానికి కారణమైన డ్రైవర్, చెన్నై మునిసిపల్ కార్పొరేషన్, బీమా కంపెనీని ఆదేశిస్తూ 2017లో తీర్పునిచ్చింది. మృతుని భార్యకు ఫ్యామిలీ పెన్షన్ వస్తుందని, ఇది ఆర్థికపరమైన ప్రయోజనం అవుతుందని ట్రిబ్యునల్ ఆ తీర్పులో పేర్కొంది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ధనలక్ష్మి, చరణ్‌తేజ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై వాదనలు విన్న ధర్మాసనం ట్రిబ్యునల్ తీర్పును తప్పు పట్టింది. ఫ్యామిలీ పెన్షన్‌ను మోటారు వాహన చట్టం కింద ఆర్థికపరమైన ప్రయోజనంగా పరిగణించడానికి వీల్లేదంది. మొత్తం రూ.37.07 లక్షలను పరిహారంగా పిటిషనర్‌లకు చెల్లించాలని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది.

పట్టాభీ.. నోరు అదుపులో పెట్టుకో

- లేకుంటే నీ పళ్లు రాలిపోతాయి
- సీఎం జగన్, ఆయన సతీమణిని విమర్శించే స్థాయి నీకు లేదు
- ఎమ్మెల్సీ పోతుల సునీత ఫైర్



సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీ నేత పట్టాభి నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదనంటే పళ్లు రాలిపోతాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత హెచ్చరించారు. సీఎంను, ఆయన కుటుంబ సభ్యులనుద్దేశించి పట్టాభి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆమె శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడు చంద్రబాబే అధికారంలో ఉన్నారని, అప్పుడు నిజాలు తేల్చకుండా ఆయనేం చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు దాన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం జగన్ సతీమణి భారతమ్మకు, రాజకీయాలకు సంబంధం ఏమిటని అన్నారు. సీఎం జగన్, ఆయన సతీమణిని విమర్శించే స్థాయి పట్టాభికి లేదని చెప్పారు. పట్టాభి పెయిడ్ ఆర్టిస్ట్ అని, చంద్రబాబు వద్ద డబ్బు తీసుకుని పని చేస్తున్నారని దుయ్యబట్టారు. బాబుపై పట్టాభికి ప్రేమ ఉంటే ఆయన బూట్లు నాకాలని చెప్పారు. ఇలాంటి పెయిడ్ ఆర్టిస్టులతో చంద్రబాబు కుటిల రాజకీయాలు చేస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ సుపరిపాలన చూసి ఓర్చుకోలేక రోజూ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా సీఎం జగన్‌కి, ఆయన సతీమణికి ఆపాదిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలంతా పట్టాభి వంటి పెయిడ్ ఆర్టిస్టులకు చీపుర్లతో సన్మానం చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బాబు రాజకీయ నేపథ్యమంతా కుతంత్రాలు, మోసం చేయడం, కులాలను అవమానించడమేనని చెప్పారు. ఎస్సీలు, బీసీలు.. ఏ వర్గాన్నీ వదలకుండా అవమానించిన ద్రోహి చంద్రబాబు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందుకు వెళ్తున్నారని అన్నారు. లేని విషయాలను పచ్చ మీడియాలో పుంఖాను పుంఖాలుగా రాసినంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవటం చంద్రబాబు అవివేకమని చెప్పారు. 2024లో కూడా ప్రజలు బాబుకు బుద్ధి చెబుతారని సునీత అన్నారు.

అధికారంలో ఉండగా ప్రజలకేం చేశారు?

- చంద్రబాబు, లోకేశ్‌కు చెప్పే ధైర్యం ఉందా?
- టైమ్స్ నౌ సర్వే ఫలితాలు జగనన్నకు ప్రజా మద్దతును తెలిపాయి
- ఈ ఫలితాలు చూసి బాబు, లోకేశ్‌కు దిక్కు తోచడం లేదు
- సీఎం జగన్, ఆయన కుటుంబంపై అవాకులు చవాకులు పేలితే సహించం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని



చిలకలూరిపేట: అధికారంలో ఉండగా ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పే దమ్ము, ధైర్యం చంద్రబాబుకి, ఆయన కుమారుడు లోకేశ్‌కు ఉందా అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని సవాలు విసిరారు. మంత్రి శనివారం పల్నాడు జిల్లా మురికిపూడిలో విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ పాలనలో రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని, సొంత ప్రయోజనాల కోసమే పథకాలు అమలు చేశారని మండిపడ్డారు. దోచుకో.. పంచుకో.. తినుకో.. అనే విధానంతో వారి జేబులు నింపుకున్నారని అన్నారు. ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. చంద్రబాబు చరిత్ర అంతా మోసాలేనన్నారు. 2014 ఎన్నికల సమయంలో రైతులు, డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి నిలువునా మోసం చేశారని చెప్పారు. టీడీపీ హయాంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు ఇలా అన్ని వర్గాల ప్రజలు దగా పడ్డారని తెలిపారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత జగనన్నది

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నారని చెప్పారు. నాలుగేళ్లలోనే 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత జగనన్నదేనని తెలిపారు. అందువల్లే తాము సగర్వంగా గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టగలుగుతున్నామని, ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధి గురించి చెప్పగలుగుతున్నామని అన్నారు. ప్రజలంతా జగనన్నకు మద్దతుగా ఉన్నట్లు టైమ్స్ నౌ సర్వే వెల్లడించడంతో చంద్రబాబు, లోకేశ్ దిక్కుతోచని స్థితికి వెళ్లిపోయారని, అందువల్లే ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగనన్న, వారి కుటుంబ సభ్యులపై అవాకులు చవాకులు పేలితే సహించబోమని స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేని భారతమ్మ పేరును టీడీపీ నాయకులు రాజకీయాల కోసం ఉపయోగించడం సిగ్గు చేటన్నారు.

సీఆర్‌డీఏ భూముల్లో చదును పనులను అడ్డుకున్న టీడీపీ నేతలు

- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పనులు వేగవంతం చేసి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు చర్యలు

మంగళగిరి: పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి ఇళ్లు కట్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా.. టీడీపీ నేతలు అడ్డు పడుతుండటంపై పేదలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఆర్‌డీఏ పరిధిలోని భూముల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇళ్ల స్థలాలను కేటాయిస్తే సామాజిక సమతుల్యం దెబ్బతింటుందని, తాము మాత్రమే రాజధానిలో ఉండాలని టీడీపీ నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సీఆర్‌డీఏ పరిధిలోని కృష్ణాయపాలెం, యర్రబాలెం, కురగల్లు, నిడమర్రు, నవులూరు గ్రామాల్లో భూములను పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించింది. భూముల్లో కంపచెట్లు పెరగడంతో జంగిల్ క్లియరెన్స్, చదును చేసి లేఅవుట్లు వేసేందుకు కృష్ణాయపాలెం గ్రామంలోని భూముల్లో శుక్రవారం పనులు ప్రారంభించగా.. రైతుల ముసుగులో ఉన్న టీడీపీ నేతలు అడ్డుకున్న సంగతి తెలిసిందే. దీంతో అధికారులు శనివారం వర్క్ ఆర్డర్ కాపీలతో జేసీబీలతో జంగిల్ క్లియరెన్స్, చదును పనులు ప్రారంభించారు. పనులు కొనసాగుతుండగా నిడమర్రు గ్రామంలో ముగ్గురు టీడీపీ నేతలు రైతుల ముసుగులో పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. దీంతో భూముల చదును కార్యక్రమం సజావుగా కొనసాగుతోంది. నెలాఖరులోపు జంగిల్ క్లియరెన్స్, చదును పనులు పూర్తి చేసి లేఅవుట్లు వేసి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



సీఆర్‌డీఏ భూములను చదును చేస్తున్న దృశ్యం

సుప్రసిద్ధ సాహితీవేత్త రవ్వా శ్రీహరి కన్నుమూత

- నేడు అంబర్‌పేట శ్మశానవాటికలో అంత్యక్రియలు

మలక్‌పేట(హైదరాబాద్)/యాదాద్రి/హైదరాబాద్: సుప్రసిద్ధ సాహితీవేత్త, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు, ద్రావిడ యూనివర్సిటీ మాజీ వీసీ, సంస్కృతాంధ్ర భాషల్లో నిరుపమానమైన పాండిత్యం కలిగిన ఆచార్య రవ్వా శ్రీహరి(80) శుక్రవారంరాత్రి కన్నుమూశారు. మలక్‌పేటలోని జడ్జెస్ కాలనీలో నివసిస్తున్న శ్రీహరి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. నల్లగొండ జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో 1943 సెప్టెంబర్ 12న ఆయన జన్మించారు. యాదగిరి లక్ష్మీ నరసింహస్వామి సంస్కృత విద్యాపీఠంలో సురవరం ప్రతాపరెడ్డి, ఎం.నరసింగరావు సహాయంతో చేరి సంస్కృత అధ్యయనం ప్రారంభించారు. వివేకవర్ధిని కాలేజీలో తెలుగు పండితుడిగా, ఆంధ్ర సారస్వత పరిషత్తులో లెక్చరర్‌గా, ఉస్మానియా, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుడిగా పనిచేశారు. ఆయన ద్రావిడ విశ్వవిద్యాలయానికి 2002లో ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. 2011లో తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణల విభాగానికి ఎడిటర్–ఇన్–చార్జ్‌గా పనిచేశారు. అనేకమంది విద్యార్థులను ఉత్తమ పరిశోధకులుగా తీర్చిదిద్దారు. ‘శ్రీహరి నిఘంటువు’, ‘అన్నమయ్య పదకోశం’, ‘నల్లగొండ జిల్లా మాండలిక పదకోశం’లాంటి పలు నిఘంటువులను రూపొందించారు. జాషువా గబ్బిలం, ఫిరదౌసి, సినారె విశ్వంభర కావ్యాలను సంస్కృతంలోకి అనువదించారు. శ్రీహరికి భార్య అనంతలక్ష్మి, ముగ్గురు కుమారులు రమేశ్, శివకుమార్, పతంజలి ఉన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు అంబర్‌పేట శ్మశానవాటికలో శ్రీహరి భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

సీఎం కేసీఆర్ సంతాపం

శ్రీహరి మృతిపట్ల పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు, రచయితలు సంతాపం తెలియజేశారు. శ్రీహరి మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సంతాపం ప్రకటించారు. శ్రీహరి మరణం భాషా సాహిత్య రంగాలకు తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. శోకతప్త హృదయులైన వారి కుటుంబసభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రవ్వా శ్రీహరి మృతి పట్ల సీఎం వైఎస్ జగన్ సంతాపం

సాక్షి, అమరావతి: తెలుగు, సంస్కృత భాషల్లో పండితుడు, సాహితీవేత్త రవ్వా శ్రీహరి మృతి పట్ల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

‘చేవెళ్ల’లో నేడు అమిత్‌షా సభ

సాక్షి, హైదరాబాద్: చేవెళ్ల బహిరంగసభ వేదికగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలంగాణలో ఎన్నికల శంఖారావాన్ని పూరించనున్నారు. అమిత్‌షా ప్రత్యేక విమానంలో ఆదివారం సాయంత్రానికి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వస్తారని.. అక్కడి నుంచి నేరుగా రోడ్డుమార్గంలో చేవెళ్లకు చేరుకుని, బహిరంగ సభలో పాల్గొంటారని నేతలు వెల్లడించారు. సభ ముగిశాక నోవాటెల్‌లో ముఖ్య నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉందని చెప్తున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీని సమాయత్తం చేయడమే లక్ష్యంగా అమిత్‌షా పర్యటన సాగనుందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.

దుమారం రేపిన ‘రూ.25 కోట్లు’

- హాట్‌టాపిక్‌గా ‘మునుగోడు’ డబ్బుల వ్యవహారం
- కాంగ్రెస్ పార్టీకి కేసీఆర్ రూ.25 కోట్లు ఇచ్చారన్న ఈటల ఆరోపణలపై రాజకీయ ప్రకంపనలు
- ఈటలపై కాంగ్రెస్ ముప్పేట దాడి.. నైతికత లేకుండా మాట్లాడుతున్నారంటూ విమర్శలు
- పోటీపోటీ విమర్శలకు పదును పెడుతున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్

సాక్షి, హైదరాబాద్: ఆరు నెలల క్రితం జరిగిన మునుగోడు ఎన్నిక ఇప్పుడు తెలంగాణలో రాజకీయ పార్టీల మధ్య కొత్త చిచ్చు రాజేసింది. ఉప ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి సీఎం కేసీఆర్ రూ.25 కోట్లు ఇచ్చారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన ఆరోపణ.. రాజకీయ దుమారానికి, ప్రమాణాల పంచాయతీకి తెరలేపింది. ఈ విషయంలో తాము నిర్దోషులమని, ప్రత్యర్థి పార్టీలదే తప్పు అంటూ మూడు ప్రధాన రాజకీయ పార్టీల నేతలూ వాదోపవాదాలకు దిగడం చర్చనీయాంశంగా మారింది. ఈటల ఆరోపణలపై భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ప్రమాణం నుంచి ముక్కునేలకు రాయాలనే డిమాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ వెళ్లగా.. టీపీసీసీ చీఫ్ రేవంత్‌ను టార్గెట్ చేస్తూ బీజేపీ.. కాంగ్రెస్, బీజేపీ రెండింటినీ విమర్శిస్తూ బీఆర్‌ఎస్ పోటాపోటీ ఆరోపణలకు దిగడం హాట్‌టాపిక్‌గా మారింది. తనపై చేసిన ఆరోపణలను ఈటల నిరూపించాలని, భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని రేవంత్ సవాల్ విసరగా.. కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, ఈరవత్రి అనిల్, మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన పాల్వాయి స్రవంతి తదితరులు కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలను నిరూపించలేకపోతే ఈటల రాజేందర్ గాంధీభవన్ వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేసి, కాంగ్రెస్ పార్టీకి చెందిన 40లక్షల మంది కార్యకర్తల మనోభావాలను రాజేందర్ దెబ్బతీశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్‌కౌశిక్ యాదవ్ శనివారం ఉస్మానియా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రేవంత్ లక్ష్యంగా కమలనాథులు

ఇక ఈటల వ్యాఖ్యల్లో తప్పు లేదని, నిజంగానే మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ డీల్ కుదుర్చుకున్నాయని బీజేపీ నేతలు అంటున్నారు. రేవంత్ ఓ బ్లాక్‌మెయిలర్ అని, డబ్బులిచ్చి పీసీసీ అధ్యక్ష పదవి తెచ్చుకున్నారని, రేవంత్ అడుగు పెడితే భాగ్యలక్ష్మి ఆలయం అపవిత్రమవుతుందని మునుగోడులో బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే భాగ్యలక్ష్మి ఆలయానికి వెళ్లి ‘ఓటుకు నోటు’ కేసులో తాను డబ్బులు ఇవ్వలేదని ప్రమాణం చేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వ్యాఖ్యానించారు.

రేవంత్‌కు ఈటలే డబ్బులిచ్చాడంటూ..

బీజేపీ, కాంగ్రెస్ నేతల మధ్య జరుగుతున్న మాటల యుద్ధంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ, ఈటల రాజకీయ ప్రత్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ఎంటర్ అయ్యారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో తనకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వకుండా రేవంత్‌రెడ్డికి ఈటల రాజేందర్ రూ.25 కోట్లు ఇచ్చాడని ఆరోపించారు. ఈ విషయాన్ని పొరపాటున బయటికి చెప్పేసిన ఈటల మాటమార్చి బీఆర్‌ఎస్‌పైకి నెట్టేస్తున్నారని వ్యాఖ్యానించారు.

పదేళ్లలో 300 మంది రోగుల హత్య

- తమిళనాడులో నరహంతకుడి ఘాతుకం
- బంధువుల కోరిక మేరకు విషం ఇచ్చి చంపినట్లు వెల్లడి
- హత్యల గురించి నిందితుడు వెల్లడిస్తున్న వీడియో వైరల్
- నిందితుడి అరెస్ట్



మోహన్‌రాజ్ (ఫైల్)

కొరుక్కుపేట: అనారోగ్యంతో ఆస్పత్రులకు వచ్చిన వారిని ఓ కిరాతకుడు దారుణంగా చంపేశాడు. ఒకరు కాదు... ఇద్దరు కాదు... ఏకంగా పదేళ్లలో సుమారు 300 మంది రోగులను హత్య చేశాడు. ఈ విషయాన్ని స్వయంగా అతనే చెబుతున్న వీడియో తమిళనాట తీవ్ర సంచలనం సృష్టించింది. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలు... తమిళనాడులోని నామక్కల్ జిల్లా పల్లిపాళయం ప్రభుత్వాస్పత్రి మార్చురీలో పనిచేసే ఓ ఉద్యోగికి సహాయకుడిగా ఉన్న మోహన్‌రాజ్ (50) అనే వ్యక్తి చిన్నచిన్న పనులు చేస్తుండేవాడు. తాను పెద్దఎత్తున హత్యలు చేసినట్లు మోహన్‌రాజ్ ఓ వ్యక్తికి చెబుతున్న వీడియో ఈ నెల 18వ తేదీన బయటకు వచ్చింది. వయోభారం, ఆరోగ్యం క్షీణించిన వృద్ధులకు వారి బంధువుల కోరిక మేరకు విషపు ఇంజక్షన్లు ఇచ్చి దాదాపు 300 మందిని హత్య చేసినట్లు మోహన్‌రాజ్ ఆ వీడియోలో వెల్లడించాడు. చెన్నై, బెంగళూరులోనూ కొద్దికాలం ఆస్పత్రుల్లో పనిచేసే సమయంలో ఇలాంటి హత్యలు చేసినట్లు తెలిపాడు. ఒక్కో హత్యకు రూ.5 వేలు తీసుకునే వాడినని పేర్కొన్నాడు. ఆ వీడియోను పరిశీలించి తాము విచారణ చేయగా, మోహన్‌రాజ్ డబ్బులు తీసుకుని హత్యలకు పాల్పడుతున్నట్లు తేలిందని పల్లిపాళయం పోలీసు ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ శనివారం తెలిపారు. ఓ సామాజిక కార్యకర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, తాను హత్యలు చేసినట్లు తమ విచారణలో నిందితుడు అంగీకరించడంతో అరెస్ట్ చేశామని చెప్పారు.



సెమీస్‌లో ఓడిన సాకేత్-యూకీ జోడీ

జీఎండబ్ల్యూ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో సాకేత్ మైనేని-యూకీ బాంబ్రీ (భారత్) పోరాటం ముగిసింది. జర్మనీలోని మ్యూనిక్‌లో శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో సాకేత్-యూకీ జంటకు ఓటమి ఎదురైంది. 84 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో సాకేత్-యూకీ 6-7 (4/7), 3-6తో అలెగ్జాండర్ ఎర్లెర్-లుకాస్ మీడ్లెర్ (ఆస్ట్రియా) చేతిలో ఓడిపోయారు. మ్యాచ్ మొత్తంలో ఐదు ఏస్‌లు సంధించిన సాకేత్, యూకీ ఐదు డబుల్ ఫాల్ట్‌లు కూడా చేయడం గమనార్హం. భారత జోడీ ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేసి తమ సర్వీస్‌ను రెండు సార్లు కోల్పోయింది. సెమీస్‌లో ఓడిన సాకేత్-యూకీలకు 9,330 యూరోల (రూ. 8 లక్షల 47 వేలు)ప్రైజ్‌మనీతోపాటు 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.



స్వర్ణాలు సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. నా అనుభూతిని మాటల్లో వర్ణించలేను. నేనీ స్థాయికి చేరుకోవడానికి ఎంతో మంది కృషి ఉంది. వారందరికీ ధన్యవాదాలు. ఈ సీజన్‌లో మరో మూడు ప్రపంచకప్‌లు, ప్రపంచకప్ ఫైనల్స్, ప్రపంచ చాంపియన్‌షిప్, ఆసియా క్రీడలు ఉన్నాయి. ఈ మెగా ఈవెంట్స్‌లోనూ పతకాలు సాధించడమే నా లక్ష్యం. - సురేఖ

2 ప్రపంచకప్ టోర్నీ వ్యక్తిగత విభాగంలో సురేఖ సాధించిన పతకాలు. 2022లో సురేఖ రజతం నెగ్గగా, ఈసారి స్వర్ణం సాధించింది.

11 ప్రపంచకప్ టోర్నీలలో ఓవరాల్‌గా సురేఖ నెగ్గిన పతకాలు. ఇందులో మూడు స్వర్ణాలు, మూడు రజతాలు, నాలుగు కాంస్యాలు ఉన్నాయి.

2 ప్రపంచకప్ టోర్నీల్లో మిక్స్‌డ్ టీమ్‌లో సురేఖ నెగ్గిన స్వర్ణాలు. 2022లో అభిషేక్ వర్మతో కలిసి తొలిసారి స్వర్ణం గెలిచింది.

సురేఖ 'డబుల్' ధమాకా

ప్రపంచకప్ ఆర్చరీ టోర్నీలో రెండు స్వర్ణ పతకాలు నెగ్గిన ఆంధ్రప్రదేశ్ అమ్మాయి



అంటాల్యా (తుర్కియే): ఆద్యంతం నిలకడగా రాణించిన భారత స్టార్ ఆర్చర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి వెన్నం జ్యోతి సురేఖ తన కెరీర్‌లో గొప్ప ప్రదర్శన చేసింది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ... ఎన్నో ఏళ్లుగా ఊరిస్తున్న ప్రపంచకప్ టోర్నీ వ్యక్తిగత స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. శనివారం జరిగిన ఈవెంట్స్‌లో విజయవాడకు చెందిన 26 ఏళ్ల జ్యోతి సురేఖ గురి తప్పని లక్ష్యంతో మెరిపించి ఏకంగా రెండు స్వర్ణ పతకాలను దక్కించుకొని డబుల్ ధమాకా సృష్టించింది. ముందుగా కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో తొలిసారి ప్రపంచకప్ టోర్నీలో ఆడుతున్న ఓజస్ ప్రవీణ్ దేవ్‌తలె (మహారాష్ట్ర)తో కలిసి పసిడి పతకాన్ని సాధించింది. చెన్ యి సువాన్-చెన్ చి లున్ (చైనీస్ తైపీ) జోడీతో జరిగిన ఫైనల్లో జ్యోతి సురేఖ-ఓజస్ ప్రవీణ్ 159-154 పాయింట్ల తేడాతో గెలిచింది. తొలి మూడు రౌండ్‌లలో 40కి 40 పాయింట్లు స్కోరు చేసిన భారత జోడీ చివరి రౌండ్‌లో 39 పాయింట్లు సాధించింది. ఒక పాయింట్ తేడాతో ప్రపంచ రికార్డును సమం చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. 2018లో అంటాల్యాలోనే జరిగిన ప్రపంచకప్‌లో దక్షిణ కొరియా జట్టు 160కి 160 పాయింట్లు స్కోరు చేసింది.

వరల్డ్ నంబర్‌వన్‌ను ఓడించి...

మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో జ్యోతి సురేఖ ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో తొలిసారి పసిడి పతకాన్ని ముద్దాడింది. శనివారం జరిగిన ఫైనల్లో ప్రపంచ 11వ ర్యాంకర్ సురేఖ 149-146తో (30-30, 30-29, 29-29, 30-29, 30-29) ప్రపంచ మూడో ర్యాంకర్ సారా లోపెజ్ (కొలంబియా)పై గెలిచి 20వ ప్రయత్నంలో చాంపియన్‌గా అవతరించింది. 2011 నుంచి అంతర్జాతీయ టోర్నీల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సురేఖ సెమీఫైనల్లో 148-146తో (29-29, 30-30, 30-30, 29-29, 30-28) ప్రపంచ నంబర్‌వన్ ఇలా గిబ్సన్ (బ్రిటన్)పై సంచలన విజయం సాధించింది.

లక్నో చేజేతులా...

గెలిచే దారిలో ఓటమిని పిలవడం అంటే ఇదే! 19 ఓవర్లలో లక్నో స్కోరు 124/3. ఇంకా 7 వికెట్లున్న జట్టు 6 బంతుల్లో 12 పరుగులు చేస్తే చాలు. పైగా తొలి ఓవర్ నుంచి ఆడుతున్న ఓపెనర్ కేఎల్ రాహుల్ అర్ధసెంచరీ చేసి క్రీజులో ఉన్నాడు. ఆఖరి ఓవర్ మొదటి బంతికి 2 పరుగులు కూడా చేశాడు. 5 బంతుల్లో 10 పరుగులు సులభంగానే కనిపించింది. కానీ మోహిత్ శర్మ వేసిన తర్వాతి 2 బంతులు రాహుల్, స్టొయినిస్‌లను బోల్తా కొట్టించాయి. ఇంకో 2 బంతులకు ఆయుశ్ బదోని, దీపక్ హుడా రనౌటయ్యారు. అంతే ఆఖరి బంతి మిగిలుంది కానీ... టైటాన్స్ గెలిచింది! సమీకరణం 1 బంతికి 8 పరుగులు కాగా... మోహిత్ కనీసం ఒక పరుగైనా ఇవ్వలేదు. దీంతో ఎవరూహించని విజయం గుజరాత్ గూటికి చేరింది.

- నెగ్గాల్సిన మ్యాచ్‌లో 7 పరుగులతో ఓటమి
- ఆఖరి ఓవర్లో గుజరాత్‌ను గెలిపించిన మోహిత్
- రాహుల్ శ్రమ వృథా
- రాణించిన పాండ్యా, సాహా



ఆయుశ్ బదోనిని రనౌట్ చేస్తున్న మోహిత్ శర్మ

లక్నో: మోహిత్ శర్మ స్వింగ్ (2/17)తో గుజరాత్ టైటాన్స్ కింగ్ అయ్యింది. అనూహ్యంగా ఓటమి కోరల్లోంచి గెలుపు మజిలీకి చేరింది. అలవోకగా గెలవాల్సిన చోట లక్నో సూపర్ జెయింట్స్ వరుస నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు చేజార్చుకొని ఓటమిని పలకరించింది. మొదట గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (50 బంతుల్లో 66; 2 ఫోర్లు, 4 సిక్సర్లు), వృద్ధిమాన్ సాహా (37 బంతుల్లో 47; 6 ఫోర్లు) రాణించారు. లక్నో బౌలర్లలో కృనాల్ పాండ్యా, స్టొయినిస్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 128 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ కేఎల్ రాహుల్ (61 బంతుల్లో 68; 8 ఫోర్లు) పోరాటం జట్టును గెలిపించలేకపోయింది. మోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' లభించింది.

కెప్టెన్ ఇన్నింగ్స్...

సాహాతో శుబ్‌మన్ గిల్ (0) 'ఇంపాక్ట్' డకౌటైంది. వన్‌డౌన్‌లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా అండతో సాహా బౌండరీలతో టైటాన్స్ స్కోరును కదిలించాడు. ఈ జోడీ పవర్‌ప్లేలో 40 పరుగులు చేసింది. ఆ తర్వాత అడపాదడపా ఫోర్లతో 10 ఓవర్ల దాకా వికెట్‌ను కాపాడుకున్నారు. జట్టు స్కోరు 72 వద్ద సాహాను కృనాల్ పాండ్యా అవుట్ చేయగా... తర్వాత వచ్చిన అభినవ్ (3), విజయ్ శంకర్ (10) నిరాశపరచడంతో పెద్ద స్కోరేం కాలేదు. ఆఖరి ఓవర్లలో హార్దిక్ భారీ సిక్సర్లతో స్కోరు పెంచే ప్రయత్నం చేశాడు. 44 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేసుకున్న పాండ్యా ఆఖరి ఓవర్లో నిష్క్రమించాడు.



కేఎల్ రాహుల్

రాహుల్ ఒంటరి పోరాటం...

లక్నో ముందున్న లక్ష్యం 136 పరుగులు. కష్టమైందో... కఠినమైందో కానే కాదు! ఓపెనింగ్ జోడీ కెప్టెన్ రాహుల్, కైల్ మేయర్స్ (19 బంతుల్లో 24; 2 ఫోర్లు, 1 సిక్స్) పవర్ ప్లేలోనే 53 పరుగులు చేయడంతో లక్ష్యఛేదన సులువుగా సాగింది. మేయర్స్ తర్వాత కృనాల్ పాండ్యా (23 బంతుల్లో 23; 2 ఫోర్లు, 1 సిక్స్) అవుటయ్యేసరికే జట్టు 100 పరుగులను దాటింది. నికోలస్ పూరన్ (1) విఫలమైనా... రాహుల్ క్రీజును అట్టిపెట్టుకోవడంతో ఎవరికీ ఏ బెంగా లేదు. రాహుల్ 38 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. ఆఖరి ఓవర్‌కు ముందు 124/3 స్కోరుతో లక్నో పటిష్టంగా ఉంది. కానీ ఆ తర్వాతే మోహిత్ చివరి ఓవర్ అనూహ్యంగా సూపర్ జెయింట్స్‌ను ఓడించింది. కచ్చితత్వం లేని షాట్లతో రాహుల్, స్టొయినిస్ (0)వికెట్లను పారేసుకుంటే... పరుగుల వేటలో ఆయుశ్ బదోని (8), దీపక్ హుడా (2) రనౌటయ్యారు.

స్కోరు వివరాలు

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాహా (సి) హుడా (బి) కృనాల్ 47; గిల్ (సి) బిష్ణోయ్ (బి) కృనాల్ 0; హార్దిక్ పాండ్యా (సి) రాహుల్ (బి) స్టొయినిస్ 66; అభినవ్ (సి) నవీనుల్ హఖ్ (బి) మిశ్రా 3; విజయ్ శంకర్ (బి) నవీనుల్ హఖ్ 10; మిల్లర్ (సి) హుడా (బి) స్టొయినిస్ 6; తెవాటియా (నాటౌట్) 2; ఎక్స్‌ట్రాలు 1; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 135. వికెట్ల పతనం:** 1-4, 2-72, 3-77, 4-92, 5-132, 6-135. **బౌలింగ్:** నవీనుల్ హఖ్ 4-0-19-1, కృనాల్ పాండ్యా 4-0-16-2, అవేశ్ ఖాన్ 3-0-21-0, రవి బిష్ణోయ్ 4-0-49-0, స్టొయినిస్ 3-0-20-2, అమిత్ మిశ్రా 2-0-9-1.

లక్నో సూపర్ జెయింట్స్ ఇన్నింగ్స్: రాహుల్ (సి) జయంత్ (బి) మోహిత్ 68; మేయర్స్ (బి) రషీద్ ఖాన్ 24; కృనాల్ (స్టంప్డ్) సాహా (బి) నూర్ అహ్మద్ 23; పూరన్ (సి) హార్దిక్ (బి) నూర్ అహ్మద్ 1; బదోని (రనౌట్) 8; స్టొయినిస్ (సి) మిల్లర్ (బి) మోహిత్ 0; దీపక్ హుడా (రనౌట్) 2; ప్రేరక్ మన్కడ్ (నాటౌట్) 0; రవి బిష్ణోయ్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 128. వికెట్ల పతనం:** 1-55, 2-106, 3-110, 4-126, 5-126, 6-127, 7-128. **బౌలింగ్:** షమీ 3-1-18-0, జయంత్ 4-0-26-0, రషీద్ ఖాన్ 4-0-33-1, మోహిత్ శర్మ 3-0-17-2, నూర్ అహ్మద్ 4-0-18-2, హార్దిక్ పాండ్యా 1-0-7-0, రాహుల్ తెవాటియా 1-0-8-0.

మెరుపుల్లో పంజాబ్‌దే గెలుపు



స్యామ్ కరన్

- అదరగొట్టిన స్యామ్ కరన్, హర్‌ప్రీత్
- కీలక వికెట్లు తీసిన అర్ష్‌దీప్
- 13 పరుగులతో ముంబైపై పంజాబ్ కింగ్స్ గెలుపు
- గ్రీన్, సూర్యకుమార్ శ్రమ వృథా

ముంబై: మెరుపుల ప్రతాపంలో పంజాబ్ కింగ్స్ పైచేయి సాధించింది. 13 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. తొలుత పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. కెప్టెన్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' స్యామ్ కరన్ (29 బంతుల్లో 55; 5 ఫోర్లు, 4 సిక్సర్లు), హర్‌ప్రీత్ సింగ్ (28 బంతుల్లో 41; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిపించారు. జితేశ్ శర్మ (7 బంతుల్లో 25; 4 సిక్సర్లు) ఆఖర్లో శివమెత్తాడు. గ్రీన్, పియూష్ చావ్లా రెండేసి వికెట్లు తీశారు. తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 201 పరుగులకు పరిమితమైంది. గ్రీన్ (43 బంతుల్లో 67; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), సూర్యకుమార్ (26 బంతుల్లో 57; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), రోహిత్ శర్మ (27 బంతుల్లో 44; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), టిమ్ డేవిడ్ (13 బంతుల్లో 25 నాటౌట్; 2 సిక్స్‌లు) చెలరేగారు. కానీ ఆఖరి ఓవర్ ఫినిషింగ్‌లో అర్ష్‌దీప్ (4/29) నిప్పులు చెరగడంతో ముంబై విజయానికి దూరమైంది. ముంబై గెలుపునకు ఆఖరి ఓవర్లో 16 పరుగులు కావాల్సి ఉండగా... అర్ష్‌దీప్ 2 పరుగులే ఇచ్చి తిలక్ వర్మ (3), నేహల్ వధేరా (0) వికెట్లను విరిచేశాడు.



అర్ష్‌దీప్

స్కోరు వివరాలు

పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్: షార్ట్ (సి) చావ్లా (బి) గ్రీన్ 11; ప్రభ్‌సిమ్రన్ (ఎల్బీడబ్ల్యూ) (బి) అర్జున్ 26; అథర్వ (బి) చావ్లా 29; లివింగ్‌స్టోన్ (స్టంప్డ్) కిషన్ (బి) చావ్లా 10; హర్‌ప్రీత్ (బి) గ్రీన్ 41; కరన్ (సి అండ్ బి) ఆర్చర్ 55; జితేశ్ (బి) బెహ్రెన్‌డార్ఫ్ 25; షారుక్ నాటౌట్ 0; హర్‌ప్రీత్ బ్రార్ రనౌట్ 5; ఎక్స్‌ట్రాలు 12; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 214. వికెట్ల పతనం:** 1-18, 2-65, 3-82, 4-83, 5-175, 6-197, 7-209, 8-214. **బౌలింగ్:** అర్జున్ టెండూల్కర్ 3-0-48-1, బెహ్రెన్‌డార్ఫ్ 3-0-41-1, గ్రీన్ 4-0-41-2, ఆర్చర్ 4-0-42-1, పీయూష్ చావ్లా 3-0-15-2, హృతిక్ షోకీన్ 3-0-24-0.

ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి అండ్ బి) లివింగ్‌స్టోన్ 44; ఇషాన్ కిషన్ (సి) షార్ట్ (బి) అర్ష్‌దీప్ సింగ్ 1; గ్రీన్ (సి) స్యామ్ కరన్ (బి) ఎలిస్ 67; సూర్యకుమార్ యాదవ్ (సి) అథర్వ (బి) అర్ష్‌దీప్ 57; టిమ్ డేవిడ్ (నాటౌట్) 25; తిలక్‌వర్మ (బి) అర్ష్‌దీప్ సింగ్ 3; నేహల్ వధేరా (బి) అర్ష్‌దీప్ సింగ్ 0; ఆర్చర్ (నాటౌట్) 1; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 201. వికెట్ల పతనం:** 1-8, 2-84, 3-159, 4-182, 5-200, 6-200. **బౌలింగ్:** షార్ట్ 1-0-7-0, అర్ష్‌దీప్ 4-0-29-4, హర్‌ప్రీత్ బ్రార్ 2-0-15-0, స్యామ్ కరన్ 3-0-41-0, ఎలిస్ 4-0-44-1, రాహుల్ చహర్ 4-0-42-0, లివింగ్‌స్టోన్ 2-0-23-1.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.
రాజస్తాన్	6	4	2	8	1.043
లక్నో	7	4	3	8	0.547
చెన్నై	6	4	2	8	0.355
గుజరాత్	6	4	2	8	0.212
పంజాబ్	7	4	3	8	-0.162
బెంగళూరు	6	3	3	6	-0.068
ముంబై	6	3	3	6	-0.254
కోల్‌కతా	6	2	4	4	0.214
హైదరాబాద్	6	2	4	4	-0.794
ఢిల్లీ	6	1	5	2	-1.183

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

బెంగళూరు x రాజస్తాన్ (మ. గం. 3:30 నుంచి)
కోల్‌కతా x చెన్నై (రాత్రి గం. 7:30 నుంచి)
స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

'కొటక్-పుల్లెల గోపీచంద్ అకాడమీ' ప్రారంభం



గచ్చిబౌలి: బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మరో శిక్షణ కేంద్రం అందుబాటులోకి వచ్చింది. శనివారం గచ్చిబౌలిలో కొటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్ సీఎస్ఆర్ అసోసియేట్, పుల్లెల గోపీచంద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'కొటక్-పుల్లెల గోపీచంద్ అకాడమీ'ని ప్రారంభించారు. ఈ అకాడమీని అత్యాధునిక మౌలిక వసతులు, అంతర్జాతీయ కోచ్‌లతో ప్రపంచస్థాయి బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతామని... ఔత్సాహిక, అత్యంత ప్రతిభావంతులైన క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ ఇస్తామని జాతీయ చీఫ్ కోచ్ గోపీచంద్ వ్యాఖ్యానించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా కొటక్ మహీంద్ర బ్యాంక్ భారతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ప్రపంచస్థాయి శిక్షణ సౌకర్యాన్ని అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తుందన్నారు. యువత భవిష్యత్ కోసం క్రీడా మౌలిక వసతులు అందించేందుకు గోపీచంద్ అకాడమీతో కలిసి పనిచేస్తామని కొటక్ మహీంద్ర బ్యాంక్ హోల్ టైమ్ డైరెక్టర్ శాంతి ఏకాంబరం పేర్కొన్నారు. కొటక్-పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ శిక్షణ కేంద్రంలో అత్యుత్తమ నాణ్యత గల న్యూట్రీషియనిస్ట్‌లు, ఫిజియోథెరపిస్ట్‌లు, నిపుణులతో కూడిన స్పోర్ట్స్ సైన్స్ సెంటర్ ఉంటుంది. ఆర్థికంగా వెనుకబడిన కోచ్‌లు, క్రీడాకారుల కోసం ఫెలోషిప్ ప్రోగ్రామ్, బ్యాడ్మింటన్ శిక్షణ పరిధిని విస్తరించేందుకు పూర్వ క్రీడాకారుల కోసం కోచ్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో కొటక్ మహీంద్ర గ్రూప్ ప్రెసిడెంట్, సీఎఫ్ఓ జైమిన్ భట్, ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం, భారత షట్లర్లు సైనా నెహ్వాల్, సిక్కి రెడ్డి, శ్రీకాంత్, సాయిప్రణీత్, పుల్లెల గాయత్రి, ట్రెసా జాలీ, అశ్విని పొన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

చాంపియన్ అర్జున్



అస్తానా (కజకిస్తాన్): సాటీ జుల్దిజ్ ఓపెన్ అంతర్జాతీయ ర్యాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్ చాంపియన్‌గా అవతరించాడు. శనివారం ముగిసిన ఈ టోర్నీలో అర్జున్ నిర్ణీత 11 రౌండ్ల తర్వాత 9.5 పాయింట్లతో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. శనివారం జరిగిన చివరి మూడు రౌండ్ గేముల్లో అర్జున్ రెండింటిలో గెలిచి, మరో గేమ్‌ను 'డ్రా' చేసుకొని ఈ టోర్నీని అజేయంగా ముగించాడు. క్రామ్నిక్ (రష్యా)తో జరిగిన తొమ్మిదో రౌండ్‌లో అర్జున్ 47 ఎత్తుల్లో గెలుపొందగా... అరోనియన్ (అమెరికా)తో జరిగిన పదో రౌండ్‌ను అర్జున్ 24 ఎత్తుల్లో 'డ్రా' చేసుకున్నాడు. కాటరీనా లాగ్నో (రష్యా)తో జరిగిన చివరిదైన 11వ రౌండ్ గేమ్‌లో అర్జున్ 58 ఎత్తుల్లో గెలిచాడు.

బోపన్న జోడీ ఓటమి

బార్సిలోనా: బార్సిలోనా ఓపెన్ టెన్నిస్ టోర్నీ డబుల్స్ సెమీఫైనల్లో రోహన్ బోపన్న (భారత్)-ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) ద్వయం 4-6, 5-7తో వెస్లీ కూలాఫ్ (నెదర్లాండ్స్)-నీల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) జోడీ చేతిలో ఓడింది. బోపన్న జోడీకి 45,120 డాలర్ల (రూ. 37 లక్షలు) ప్రైజ్‌మనీ దక్కింది.

సినిమా

ఆ ఒక్క సెంటిమెంట్ ఫాలో అవుతున్నా! - అఖిల్

"30 ఏళ్లకు పైగా మా నాన్నగారు (నాగార్జున) ఇండస్ట్రీలో ఉన్నారు కాబట్టి ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఆయనకు మంచి గ్రిప్ ఉంది. నాకేమైనా సందేహాలు ఉంటే ఆయన్ని అడిగి తెలుసుకుంటాను. అయితే ఫలానా స్క్రిప్ట్ ఓకే చేయాలా? వద్దా అని అడగను. అలా చేస్తే నా కెరీర్ తాలూకు ఒత్తిడిని నాన్నపై పెట్టినట్లు ఉంటుంది. ఆయన ప్రమేయం ఎక్కువగా ఉంటే ఓ వ్యక్తిగా నేను ఎదగలేక పోవచ్చు. అందుకే సొంత నిర్ణయాలు తీసుకుంటున్నాను. ఈ కారణంగానే 'ఏజెంట్' స్క్రిప్ట్‌ను నాన్నతో షేర్ చేయలేదు" అన్నారు అఖిల్. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో అఖిల్ హీరోగా నటించిన చిత్రం 'ఏజెంట్'. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా అఖిల్ చెప్పిన విశేషాలు.



- నాకు యాక్షన్ సినిమాలంటే చాలా ఇష్టం. నా గత చిత్రం 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' టైమ్‌లో సూరిగారు (సురేందర్ రెడ్డి) 'ఏజెంట్' కథ చెప్పారు. నాకూ నచ్చింది. దాంతో వెంటనే అనౌన్స్ చేశాం. అయితే స్క్రిప్ట్ పూర్తి కావడానికి, నా లుక్ మార్చుకోవడం, లాక్‌డౌన్ వంటి వాటి వల్ల ఈ సినిమా ఆలస్యమైంది.
- 'ఏజెంట్'లో నేను రామకృష్ణ (రిక్కీ) అనే పాత్ర చేశాను. రిక్కీ పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. 'ఏజెంట్' ఒక మంచి స్పై డ్రామా. సురేందర్ రెడ్డిగారు ప్రతిదీ ఫైన్ ట్యూన్ చేస్తారు. నేను ఆయన్ను బ్లైండ్‌గా ఫాలో అయ్యాను. ఇక సెకండాఫ్‌లో వచ్చే టార్చర్ సీన్ కోసం చాలా కష్టపడ్డాను.
- సాధారణంగా నేను సెంటిమెంట్స్‌ను నమ్మను. అయితే ఏప్రిల్ 28న 'అడవి రాముడు', 'పోకిరి', 'బాహుబలి' వంటి ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు విడుదలయ్యాయి. ఇలాంటి హిట్ సినిమాలు విడుదలైన ఏప్రిల్ 28న 'ఏజెంట్' సినిమా విడుదల అవుతోంది. ఈ సెంటిమెంట్‌ను మాత్రం ఫాలో అవుతున్నాను.
- నాన్నగారితో స్క్రీన్ షేర్ చేసుకోవడం అనేది నా కల. అది నాన్నగారి వందో సినిమా అయితే నాకు ఇంకా సంతోషం. ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుంది. కానీ నాకు తెలిసి అలాంటి స్క్రిప్ట్ ఏదీ ఫైనలైజ్ కాలేదు. 'ఏజెంట్' సినిమా ట్రైలర్ చూసి, నేను చాలా కష్టపడ్డానని తెలిసి మా అమ్మగారు (అక్కినేని అమల) ఎమోషన్ అయ్యారు.

జై శ్రీరామ్.. జై శ్రీరామ్



ప్రభాస్

'నీ సాయం సదా మేమున్నాం.. సిద్ధం సర్వ సైన్యం.. సహచరులై పదా వస్తున్నాం. సఫలం స్వామి కార్యం' అంటూ 'జై శ్రీరామ్' నామం ప్రతిధ్వనించేలా 'ఆదిపురుష్' చిత్రం నుంచి ఓ లిరికల్ వీడియోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ప్రభాస్ టైటిల్ రోల్‌లో ఓం రౌత్ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆదిపురుష్'. శనివారం ఈ చిత్రం నుంచి 60 సెకన్ల 'జై శ్రీరామ్' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. అజయ్-అతుల్ స్వరపరిచిన ఈ గీతాన్ని హిందీ, తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేశారు. తెలుగులో రామజోగయ్య శాస్త్రి రాశారు. భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రాజేష్ నాయర్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం జూన్ 16న రిలీజ్ కానుంది.

ఐ హేట్ లవ్



సుధీర్‌బాబు

''దేవుడడిగాడంట.. నన్ను చేరడానికి ఏడు జన్మలు నాకు భక్తుల్లా బతుకుతారా...లేక మూడు జన్మలు రాక్షసుల్లా బతుకుతారా అని. ఏడు జన్మలు నీకు దూరంగా ఉండే కన్నా... మూడు జన్మల రాక్షస బతుకే మిన్న అని దేవతలే కోరుకున్నారట', 'ఐ హేట్ లవ్' అనే డైలాగ్స్‌తో విడుదలైంది 'మామా మశ్చీంద్ర' టీజర్. సుధీర్ బాబు హీరోగా హర్షవర్ధన్ నటించి, దర్శకత్వం వహించిన చిత్రం ఇది. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిన ఈ చిత్రంలో మృణాళినీ రవి, ఈషా రెబ్బా హీరోయిన్లు. సోనాలీ నారంగ్, సృష్టి సమర్పణలో సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించిన ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది. శనివారం ఈ సినిమా టీజర్‌ను హీరో మహేశ్‌బాబు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ చిత్రంలో దుర్గ, డీజే, పరశురామ్ పాత్రలు చేశారు సుధీర్‌బాబు.

చైత్రతో ప్రేమ



ఇవానా, ఆశిష్

'రౌడీ బాయ్స్'తో ఆకట్టుకున్న ఆశిష్ రెడ్డి హీరోగా నటిస్తున్న రెండో చిత్రం 'సెల్ఫిష్'. కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్ , 'దిల్' రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఇవానా కథానాయిక. ఆమె పాత్ర పేరు చైత్ర. ఆందోళనగా ఉన్న చైత్రను హీరో తదేకంగా చూస్తున్న పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో జరిగే ఈ మాస్ లవ్‌స్టోరీలో ఆశిష్ ఓల్డ్ సిటీ కుర్రాడి పాత్ర చేస్తుండగా, ఇవానా ఫైనాన్షియల్ ఎనలిస్ట్ పాత్ర చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జె మేయర్, కెమెరా: ఎస్. మణికందన్, సహనిర్మాతలు: హర్షిత్ రెడ్డి, హన్షిత రెడ్డి, అశోక్ బండ్రెడ్డి.

సాక్షి పెళ్ళిచూపులు

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

జీసీసీ 'సామాజిక' ప్రచారం

- ప్రజలకు చేరువయ్యేలా గిరిజన సహకార సంస్థ కార్యాచరణ
- గిరిజన ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకాలపై అవగాహన పెంచే ప్రయత్నం

సాక్షి, అమరావతి: గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ తదితర సామాజిక మాధ్యమాలను వినియోగించుకుని గిరిజన ఉత్పత్తులు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా ప్రచారం చేస్తోంది. ×గిరిజన ఉత్పత్తుల కొనుగోలు-గిరిజన జీవనోపాధికి ఊతం× అనే నినాదంతో ప్రజలను ఆకట్టుకుంటోంది. దీంతో పాటు గిరిజన ఉత్పత్తుల కొనుగోలు, అమ్మకాలపై ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో అప్‌డేట్ ఇస్తూ అవగాహన పెంచుతోంది. అంతేగాక బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లలో జీసీసీ స్టాల్స్ ఏర్పాటు చేస్తోంది. ఏఏ ఉత్పత్తులు, ఎంత ధర వంటి అనేక అంశాలను ప్రస్తావిస్తూ ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో రోజు వారీగా పోస్టులు పెడుతోంది. దీనికితోడు 'గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్' ద్వారా ఆన్‌లైన్ అమ్మకాలను నిర్వహిస్తోంది. ఈ వెబ్‌సైట్‌లో గిరిజన ఉత్పత్తులను పది కేటగిరిల్లో వంద రకాల ప్యాకింగ్‌లను విక్రయిస్తుండటం విశేషం.

మరిన్ని కొత్త ఉత్పత్తులు

గిరిజనుల నుంచి సేకరించిన పసుపు, చింతపండు, మిర్చి వంటి ఆహార ఉత్పత్తులు కాకుండా మరో 26 ప్రొడక్ట్‌ను మార్కెట్లో విక్రయిస్తున్నాం. త్వరలో మరో నాలుగు కొత్త ప్రొడక్ట్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. గ్లిజరిన్ (ట్రాన్స్‌ఫరెంట్) సబ్బులు, హ్యాండ్ వాష్, డిష్ వాష్, ఫ్లోర్ క్లీనర్‌లను మార్కెట్లోకి తెస్తాం. జీసీసీ స్టాల్స్‌తోపాటు ఆన్‌లైన్‌లోను అమ్మకాలు జరిపేలా ఫ్లిప్‌కార్ట్‌తో సంప్రదింపులు జరుపుతున్నాం. విశాఖపట్నంలోని విజేత సూపర్ మార్కెట్, స్పెన్సర్స్, మోర్ వంటి వాటిలోను ప్రత్యేకంగా జీసీసీ ఉత్పత్తులు విక్రయాలు జరిపేలా చర్యలు చేపట్టాం. ఈ ప్రయత్నం సానుకూల ఫలితాలు ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా సూపర్ మార్కెట్‌ల ద్వారా జీసీసీ ఉత్పత్తులు విక్రయించేలా చర్యలు తీసుకుంటాం. సోషల్ మీడియా ద్వారా జీసీసీ ఉత్పత్తులపై ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. –శోభా స్వాతిరాణి, జీసీసీ చైర్మన్

ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు

రాష్ట్రంలో ఐదుజిల్లాల్లో సహజ వ్యవసాయంపై అధ్యయనం

- ఏపీ రైతుసాధికార సంస్థ, యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ ఆధ్వర్యంలో పరిశోధన
- రసాయన, కంపోస్ట్ ఎరువులు లేని వ్యవసాయంపై పరిశీలన
- వేరుశనగ, టమాటా పంటల్లో ఎక్కువ దిగుబడి
- ఫ్రెంచ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్, ఫుడ్ అండ్ ఎన్విరాన్‌మెంట్ జర్నల్‌లో అధ్యయన ఫలితాలు



సాక్షి ప్రతినిధి, అనంతపురం: రాష్ట్రంలో రైతులు ప్రకృతిసాగు వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎరువులు, పురుగుమందులు వాడినప్పటికంటే సహజ వ్యవసాయంలో దిగుబడులు ఎక్కువ వస్తున్నాయన్న ఒక అధ్యయన ఫలితం ఆసక్తిగా మారింది. మన రాష్ట్రంలోని ఐదుజిల్లాల్లో సుదీర్ఘ అధ్యయనంతో ఈ విషయం వెల్లడైంది. అనంతపురం, వైఎస్సార్, కృష్ణా, నెల్లూరు, విశాఖపట్నం జిల్లాల్లో ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం జరిగింది. ఏపీ రైతుసాధికార సంస్థ, బ్రిటన్‌కు చెందిన 'యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్' ఈ అధ్యయనం చేశాయి. అధ్యయన ఫలితాలను గత నెలలో 'ఫ్రెంచ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అగ్రికల్చర్, ఫుడ్ అండ్ ఎన్విరాన్‌మెంట్' అనే జర్నల్‌లో ప్రచురించారు. ఈ జిల్లాల్లో కేవలం టమాటా, వేరుశనగ పంటలపైనే ఏడాది పాటు పరిశోధన చేశారు. జీరోబడ్జెట్ నేచురల్ ఫార్మింగ్‌లో మిగతా పద్ధతులకంటే ఎక్కువ ఫలసాయం వచ్చినట్టు తేలింది. సహజ వ్యవసాయం ద్వారా వేరుశనగను 30 నుంచి 40 శాతం అధికంగా పండించవచ్చని రుజువైంది. టమాటా పంటలోను అధిక దిగుబడి వచ్చింది.

5 జిల్లాల్లో 28 రకాల పొలాల్లో..

నేచురల్ ఫార్మింగ్‌పై ఐదు జిల్లాలో 28 రకాల పొలాల్లో ఈ ప్రయోగం చేశారు. రసాయన ఎరువులు లేకుండా సాధారణ భూమిలో పండించారు. నేల, ఉష్ణోగ్రత, తేమశాతం, పోషకాలు, వానపాముల వృద్ధి వంటివన్నీ పోల్చి చూశారు. వేరుశనగ, టమాటా పంటల్లో మంచి దిగుబడి వచ్చినట్టు తేల్చారు. దేశీయ ఆవుపేడను మాత్రమే వాడారు. కృత్రిమ పురుగుమందులు, రసాయన ఎరువులను అధికంగా వాడటం వల్ల రైతుల ఆర్థికస్థితితో పాటు మానవ ఆరోగ్యం దెబ్బతింటోందని, పర్యావరణ ప్రమాదం ఏర్పడుతోందని తేల్చారు. జీరోబడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ దీర్ఘకాలిక ప్రభావాలు తెలియాలంటే మరిన్ని సీజన్లలో తులనాత్మక అధ్యయనాలు అవసరమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. పరిశోధనకు ఇంగ్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ రీడింగ్ శాస్త్రవేత్తలు సహకరించగా, కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధులు సమకూర్చింది.

3.29 లక్షల హెక్టార్లలో సహజ వ్యవసాయం

ఏపీ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ అని పిలుస్తున్న ఈ సహజ వ్యవసాయం.. 661 మండలాల్లోని 3,730 పంచాయతీల్లో అమలు చేస్తున్నారు. సుమారు 7.64 లక్షల మంది రైతులు 3.29 లక్షల హెక్టార్లలో సహజ వ్యవసాయం చేస్తున్నట్టు తేలింది. 9,500కు పైగా స్వయం సహాయక సంఘాలు సహజ వ్యవసాయం చేసేందుకు ఆవులను కొనుగోలు చేశాయి.

స్పీడ్.. డౌన్‌లోడ్

- దేశంలో మొబైల్ ఇంటర్నెట్ డౌన్‌లోడ్ వేగంలో పురోగతి
- టాప్ 10లో చోటు దక్కించుకోని ఆస్ట్రేలియా, అమెరికా
- ఈ ఏడాది ఫిబ్రవరిలో 67వ స్థానంలో భారత్

సాక్షి, అమరావతి: దేశంలో మొబైల్ ఇంటర్నెట్ డౌన్‌లోడ్ వేగం క్రమంగా పెరుగుతోంది. ప్రతి నెలా సగటు మొబైల్ డేటా డౌన్‌లోడ్ స్పీడ్‌లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఓక్లా స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ ప్రకారం భారతదేశం మొబైల్ ఇంటర్నెట్ డౌన్‌లోడ్ వేగంలో 67వ స్థానంలో ఉంది. 5జీ ప్రారంభానికి ముందు నుంచే దేశమంతటా సగటు డౌన్‌లోడ్ వేగం 115 శాతం పెరగడం విశేషం. గత సెప్టెంబర్‌లో సగటు డౌన్‌లోడ్ వేగం 13.87 ఎంబీపీఎస్‌గా ఉంటే.. ఈ ఏడాది జనవరిలో 29.85 ఎంబీపీఎస్‌కి, ఫిబ్రవకి 30.96 ఎంబీపీఎస్‌కు చేరుకుంది. ప్రపంచ దేశాల్లో జనవరిలో 69వ స్థానంలో ఉన్న భారత్.. ఫిబ్రవరి నాటికి రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 67వ స్థానంలో నిలిచింది. గడిచిన అక్టోబర్ నుంచి 5జీ సేవలు అందుబాటులోకి రావడంతో దేశంలో మొబైల్ డౌన్‌లోడ్ వేగాన్ని పెంచడంపై టెలికాం కంపెనీలు మరింత దృష్టి సారించాయి.

సానుకూల సంకేతం..

మొబైల్ సగటు డౌన్‌లోడ్ వేగంలో భారత్ పురోగతి సాధించడం సానుకూల సంకేతంగా టెలికాంరంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా చిన్నస్థాయి నుంచి ఎంఎన్‌సీ కంపెనీల వరకు కమ్యూనికేషన్ కోసం మొబైల్ నెట్‌వర్క్‌లపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. నవంబర్ 2022లో భారతదేశం 105వ ర్యాంక్‌లో కొనసాగింది. ఇప్పుడు మెక్సికో, రష్యా, అర్జెంటీనా వంటి కొన్ని జీ20 దేశాల కంటే ముందంజలో ఉండటం విశేషం. ఆస్ట్రేలియా 86.21 ఎంబీపీఎస్‌తో 15వ స్థానంలోనూ, అమెరికా 82.27 ఎంబీపీఎస్‌తో 19వ స్థానంలోనూ కొనసాగడం గమనార్హం.


టాప్ 10 దేశాల్లో మొబైల్ ఇంటర్నెట్ డౌన్‌లోడ్ వేగం ఇలా(ఎంబీపీఎస్‌లో)..

దేశం	మొబైల్ ఇంటర్నెట్ డౌన్‌లోడ్ వేగం
యూఏఈ	179.61
ఖతార్	160.33
దక్షిణ కొరియా	138.46
నార్వే	131.23
డెన్మార్క్	123.66
కువైట్	119.79
చైనా	116.70
నెదర్లాండ్స్	114.28
సౌదీ అరేబియా	101.88
బల్గేరియా	97.60

భారత్ నుంచి రెండు నగరాలు..

మరోవైపు ప్రపంచంలోని 171 అతిపెద్ద నగరాల ఇంటర్నెట్ డౌన్‌లోడ్ స్పీడ్ ర్యాంకింగ్‌లో భారత్ నుంచి రెండు నగరాలున్నాయి. గ్లోబల్ స్థిర సగటు డౌన్‌లోడ్ వేగంలో ఢిల్లీ ఫిబ్రవరిలో 11 స్థానాలు ముందుకొచ్చి 78వ స్థానంలో నిలిచింది. ముంబైలో డౌన్‌లోడ్ వేగం 38.12 ఎంబీపీఎస్‌గా ఉండి 76వ స్థానంలో కొనసాగుతోంది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.


ESTD : 1975
LKG to Intermediate - State Syllabus ▸ LKG to +1 & +2 CBSE Syllabus ▸ Co-education ▸ Residential School & College
VISWASANTHI
EDUCATIONAL INSTITUTIONS
Recognised by Govt. of A.P.
Affiliated to B.I.E., A.P.
STATE & CBSE
Affiliated to CBSE, Delhi.
LKG to 10th, Inter (MPC & BiPC)
LKG to X & XI, XII (PCM & PCB)
IIT & Medical Foundation from VI to X Classes
Madala Subrahmaneyswara Rao
Founder & Managing Director
Dr. M. SURYASEKHAR
M.B.B.S., M.B.A.,
Chief Executive Director
M. SUSHMA
MSIS., M.B.A.,
Executive Director
Madala Prameela Rani
Founder
Dr. M. RAJASEKHAR
M.B.B.S., M.S. (Ortho)
Director
Dr. M. NEELIMA
M.B.B.S.,
Director
Separate Sections & Hostel
for... BOYS & GIRLS
A.C. CAMPUS
VUYYURU (Near Vijayawada), Krishna Dt., ANDHRA PRADESH.
Cell : 994 898 4444, 913 331 8502, 924 745 6148, 991 277 5666, 833 300 0899.
Web Site : www.sriviswasanthischools.in
E - mail Id : director.sriviswasanthi@gmail.com
JEE Main & Advanced, NEET, BITSAT, NDA, EAMCET Coaching by... Super Senior Lecturers
ADMISSIONS ARE IN PROGRESS
NCC "A" & "B" Certificates
CENTRE OF SUCCESS WITH TOP RANKS
Single Campus With Limited Strength
Congratulations to All
IIT - JEE MAIN ALL INDIA TOPPERS - 2022
99.92 PERCENTILE S RAGHURAM REDDY
99.87 PERCENTILE SYED ABDUL GAFOOR
99.75 PERCENTILE B Y V SAI CHARAN
99.33 PERCENTILE R G V AYYAPPA
99.28 PERCENTILE P L V SAI CHERITH
99.11 PERCENTILE K SAI DURGA PRASAD
99.06 PERCENTILE MOHAMMAD RAFIVULLA
99.05 PERCENTILE TANISHK R SARODE
AP STATE 10th Class - 2022 Toppers
OUT OF 600 MARKS 585 BODDU ARUSH MISRA
OUT OF 600 MARKS 584 M.V. SANTOSH REDDY
OUT OF 600 MARKS 581 RAJULAPATI SHAMITHA
AP STATE JR. INTER MPC - 2022 Toppers
OUT OF 470 MARKS 466 CHAGANTI YASWITHA REDDY
OUT OF 470 MARKS 465 RAYAVARAPU SAI NAGA ALEKHYA
OUT OF 470 MARKS 465 MATURI MEENAMRUTHA
AP STATE JR. INTER BiPC - 2022 Toppers
OUT OF 440 MARKS 434 B. NAVYA SRI
OUT OF 440 MARKS 423 RAPAKA PREMA LATHA
OUT OF 440 MARKS 418 BORRA KARUNA
AP STATE SR. INTER MPC - 2022 Toppers
OUT OF 1000 MARKS 976 CHAGANTI YASWITHA REDDY
OUT OF 1000 MARKS 975 RAYAVARAPU SAI NAGA ALEKHYA
OUT OF 1000 MARKS 975 MATURI MEENAMRUTHA
AP STATE SR. INTER BiPC - 2022 Toppers
OUT OF 1000 MARKS 966 POPURI MYTHILI
OUT OF 1000 MARKS 960 YANAMALA LAHARI
OUT OF 1000 MARKS 959 JANAVATH VARMA NAIK
CBSE - 2022 CBSE - X ALL INDIA TOPPERS
ALL INDIA RANK 9th MARKS 491 MUTTATH ASHISH SIMON
ALL INDIA RANK 10th MARKS 490 MADALA SUHASINI
CBSE - 2022 PCB CBSE - XII ALL INDIA TOPPERS
OUT OF 500 MARKS 478 INAPAKURTHI BHUMIKA
OUT OF 500 MARKS 474 CH. DHANUSH PRASAD
OUT OF 500 MARKS 469 TRIPURANENI MADHAVI
CBSE - 2022 PCM CBSE - XII ALL INDIA TOPPERS
OUT OF 500 MARKS 477 D.V. SAI LOKESH REDDY
OUT OF 500 MARKS 477 M. VENKATA CHARAN RAJ
OUT OF 500 MARKS 475 KATTA SAI DURGA PRASAD
ALL INDIA NEET RANKERS - 2022
DUDEKULA NARENDRA MBBS - OSMANIA MEDICAL COLLEGE HYDERABAD
AKHIL M THOMAS MBBS - GUNTUR MEDICAL COLLEGE GUNTUR
KATTA SANDHHYA MBBS - GUNTUR MEDICAL COLLEGE GUNTUR
I. BHUMIKA MBBS - GOVERNMENT MEDICAL COLLEGE SRIKAKULAM
SHAIK AFTAB HUSSAIN MBBS - RANGARAYA GOVT. MEDICAL COLLEGE KAKINADA
JANAVATH VARMA NAIK MBBS - ACSR MEDICAL COLLEGE NELLORE
NERSU LIKHITHA SAI MBBS - (RIMS) RAJIV GANDHI INSTITUTE OF MEDICAL SCIENCE ONGOLE
KONDETI YASASWINI MBBS - (RIMS) RAJIV GANDHI INSTITUTE OF MEDICAL SCIENCE HYDERABAD
AUTHULURI HIMASREE MBBS - PADMAVATHI MEDICAL COLLEGE TIRUPATHI
KOTHA YASHASWINI MBBS - MAHARAJA INSTITUTE OF MEDICAL SCIENCE - VIJAYANAGARAM
GURIVINDPALLI SRAVYA MBBS - (RIMS) RAJIV GANDHI INSTITUTE OF MEDICAL SCIENCE ONGOLE
B. SAI KUSUMA PRIYA MBBS - GAYATRI VIDYA PARISHAD MEDICAL COLLEGE - VISAKHAPATNAM
TRIPURANENI MADHAVI MBBS - KATURI MEDICAL COLLEGE GUNTUR
J.S.V. ABHIGNA MBBS - KATURI MEDICAL COLLEGE GUNTUR
MATTEGUNTA GEETHIKA MBBS - SIDDHARTHA MEDICAL COLLEGE VIJAYAWADA
D. KSHAKHINAH GOLDY MBBS - ASHRAM MEDICAL COLLEGE ELURU
CH. DHANUSH PRASAD MBBS - DR. PINNAMANENI SIDDARTHA MEDICAL COLLEGE - VIJAYAWADA
DUDEKULA ADI LAKSHMI MBBS - FATIMA MEDICAL COLLEGE KADAPA
B. DRUTHIKA MBBS - SRI RAMA CHANDRA MEDICAL COLLEGE - CHENNAI
RATHOD VANNELA MBBS - DR. PATNAM MAHINDER REDDY MEDICAL COLLEGE - HYDERABAD
TUNI SRAVANI MBBS - PADMAVATHI MEDICAL COLLEGE TIRUPATHI
G. GUNA VARDHAN MBBS - RANGARAYA GOVERNMENT MEDICAL COLLEGE - KAKINADA
ALL INDIA IIT RANKERS - 2022
S. RAGHURAM REDDY IIT - CHENNAI
B.Y.V. SAI CHARAN IIT - GUWAHATI
K. SAI DURGA PRASAD IIT - VARANASI
KANDELA ANAND IIT - VARANASI
K. LOHITHA KRUTHIKA IIST - THIRUVANANTHAPURAM
P.L.V. SAI CHERITH NIT - WARANGAL
P. CHARISHMA NIT - ROURKELA
D. SAI SUDEEPA NIT - CALICUT
M. GOPI SUMANOHAR NIT - DELHI
B.P. SAI MANIKANTA NIT - ROURKELA
K. VASANTHA RAJU NIT - SURATHKAL
G. LIKHIL NIT - TADEPALLIGUDEM
R.G. VEATA AYYAPPA NIT - WARANGAL
TANISHK R SARODE NIT - ROURKELA
VIKRAM RATHOD NIT - MEGHALAYA
D.V.S.S. LOKESH REDDY NIT - NAGAPUR
KAMBHAM YESWANTH NIT - PATNA
M.V. CHARAN RAJ NIT - NAGAPUR
PUTTI MOHIT NIT - PUDUCHHERI
BOLLA DEEPAK NIT - HARYANA
B. RAJA RAJESWARI IIIT - TRICHY
POTNURU SAI GOPAL IIIT - BHUVNESWAR
KOTHA DINESH IIIT - KOTTAYAM
M. HANEESH IIIT - JABALPUR
A. TEJA SWAROOP IIIT - KANCHIPURAM
A Golden Feather in "Our Cap"
SECURED ALL INDIA 2ND RANK IN... IIT
L S BHARATH REDDY
ALL INDIA 2 RANK
JAYA GRAPHICS - 984 836 3105

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 23 । ఏప్రిల్ । 2023



నీలకంఠేశ్వరుని సేవలో..

మధురానగర్: అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివ కామేశ్వరీపీఠంలో వేంచేసిన నీలకంఠేశ్వరుడిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు శనివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.



వైభవంగా శోభాయాత్ర

వన్‌టౌన్: జైనుల వర్షితప్ ముగింపు ఉత్సవం శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విజయవాడలో జైన సంఘాల ఆధ్వర్యంలో శోభాయాత్ర కనులపండువగా జరిగింది.



విజయకీలాద్రిపై తిరుమంజన సేవ

తాడేపల్లిరూరల్: విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై శనివారం రామానుజుల వారికి తిరుమంజన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం గులాబీ పుష్పాలతో సహస్రనామార్చన చేశారు.

న్యూస్‌రీల్

'టెన్త్ స్పాట్'లో మజ్జిగ పంపిణీ



పెడన: మచిలీపట్నంలోని లేడీ యాంప్తిల్ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్‌లో పాల్గొన్న ఉపాధ్యాయులు, సిబ్బందికి సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. మజ్జిగ పంపిణీ శిబిరాన్ని పరీక్షల సంచాలకుడు దేవానందరెడ్డి ప్రారంభించారు. డీవైఈఓ సుబ్బారావు, సంఘ నాయకులు బొల్లిముంత రామనందసాగర్, భట్రాజు విజయకుమార్, జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళాలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో జరిగే నిత్యాన్నదానానికి పలువురు భక్తులు శనివారం విరాళాలు సమర్పించారు. రాజమండ్రికి చెందిన చలుమూరు వెంకట మహేష్ కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనానికి ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబును కలిసి నిత్యాన్నదానానికి రూ.1.08 లక్షల విరాళం అందజేశారు. విజయవాడ ఇస్లాంపేటకు చెందిన ఇట్లా అశోక్‌కుమార్, రమ్యశ్రుతి నిత్యాన్నదానానికి రూ.1,00,116 విరాళం అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం దాతలకు ఆలయ పాలక మండలి సభ్యులు కట్టా సత్తెయ్య, కేసరి నాగమణి, బచ్చు మాధవీకృష్ణ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రగ్బీ జిల్లా జట్ల ఎంపిక




ఉంగుటూరు(గన్నవరం): ఉమ్మడి కృష్ణాజిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా రగ్బీ జట్ల ఎంపిక పోటీలు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో శనివారం జరిగాయి. జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఎస్.చంద్రకళ, వ్యాయమ ఉపాధ్యాయులు ఎం.వి.సత్యప్రసాద్, టి.శ్రీలత ఈ పోటీలను పర్యవేక్షించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కొక్క జట్టుకు 13 మంది చొప్పున బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు ఈ నెల 30 నుంచి మే ఒకటో తేదీ వరకు కర్నూలులో జరిగే అంతర్ జిల్లాల పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయని చంద్రకళ తెలిపారు.

మోహిత, శర్వాణి దూకుడు



విజయవాడ స్పోర్ట్స్: అండర్–17 రాష్ట్ర స్థాయి బాలికల రేటింగ్ చెస్ టోర్నీలో గుంటూరు క్రీడాకారులు మోహిత, శర్వాణి దూకుడు ప్రదర్శిస్తున్నారు. కృష్ణాజిల్లా పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో మూడు రోజులుగా ఈ పోటీలు జరుగుతున్నాయి. శనివారం ఆరు రౌండ్లు ముగిసే నాటికి ఆరు, ఐదు పాయింట్లతో వీరిద్దరు ముందంజలో కొనసాగుతున్నారు. వీరితో పాటు లాస్య (గుంటూరు), భువన (కృష్ణా), శివశరణ్యానాయుడు (కృష్ణా) ఐదేసి పాయింట్లతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో ఉన్నారు. తొలుత ఈ పోటీలను కేఎల్ యూనివర్సిటీ క్రీడా విభాగాధిపతి డాక్టర్ కె.సుజాత, మెప్మా రాష్ట్ర మిషన్ మేనేజర్ ఎస్.ఎస్.ఆర్.శ్రీనివాస్ ప్రారంభించారు. ఆదివారం సాయంత్రానికి ఎనిమిది రౌండ్లు పూర్తి చేసుకుని టోర్నీ ముగుస్తుందని నిర్వాహకులు, కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.ఎం.ఫణికుమార్ తెలిపారు.



విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు (ఇన్‌సెట్) ప్రార్థన చేస్తున్న చిన్నారి

పెడనలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి జోగి రమేష్



భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా సంప్రదాయ దుస్తులు ధరించిన ముస్లింలు ప్రార్థన మందిరాలు, ఈద్గాలకు చేరుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసంలో ఆచరించిన ఆధ్యాత్మిక భావనను, సేవా గుణాన్ని ఏడాదంతా పాటించాలని మత పెద్దలు బోధించారు. ఈ సందర్భంగా పేదలకు ముస్లింలు దానధర్మాలు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

లెక్క తేలిన పంట నష్టం

కంకిపాడు(పెనమలూరు): పంట నష్టం లెక్కలు తేలాయి. అకాల వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు రూపొందించారు. రైతు భరోసా కేంద్రం స్థాయిలో సామాజిక తనిఖీలు పూర్తి చేసి పంట నష్టం, రైతుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించారు. పంట నష్టం వివరాలను కలెక్టర్ ఆమోద ముద్రతో ప్రభుత్వానికి పంపారు.

నష్టం మిగిల్చిన అకాల వర్షం

ఈ రబీ సీజన్‌లో కృష్ణా జిల్లాలో 1.75 లక్షల హెక్టార్లలో మినుము, పెసర, వరి, జొన్న, మొక్కజొన్న, నువ్వులు ఇతర పంటలు సాగయ్యాయి. 17,127 హెక్టార్లలో రైతులు ఉద్యాన పంటలు సాగు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించాయి. ప్రధానంగా మినుము, పెసర, జొన్న, మొక్కజొన్న, పసుపు ఇతర పంటల దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయి. ప్రభుత్వ మద్దతు ధర కంటే అపరాల



మచిలీపట్నంలో దెబ్బతిన్న మినుము పైరును పరిశీలిస్తున్న జేసీ అపరాజితసింగ్ (ఫైల్)

ధరలు హెచ్చుగా ఉండటంతో రైతులు సంతోషించారు. అయితే మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన అకాల వర్షాలు నష్టాలు మిగిల్చాయి. మార్కెట్‌కు పంట చేర్చే సమయంలో వర్షాల వల్ల మినుము, పెసర, మొక్కజొన్న, జొన్న, నువ్వులు, అరటి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. పంట నష్టం వివరాలను అధికారులు పక్కాగా తేల్చారు. గ్రామ స్థాయిలో, పంటల వారీగా 33 శాతం కంటే ఎక్కువగా నష్టపోయిన రైతుల వివరాన్ని, పంట నష్టాన్ని నమోదుచేశారు. ప్రధానంగా కోడూరు, మోపిదేవి, పెనమలూరు, కంకిపాడు, బాపులపాడు, మచిలీపట్నం, పమిడిముక్కల, పెదపారుపూడి ప్రాంతాల్లో అకాల వర్షం ప్రభావం కనిపించింది.

సామాజిక తనిఖీతో స్పష్టత

పంట నష్టం అంచనాల్లో ఎక్కడా పొరపాట్లు జరగకుండా వ్యవసాయ శాఖ సమర్థంగా చర్యలు తీసుకుంది. ప్రభుత్వ మార్గదర్శకాలతో గ్రామస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయశాఖల సంయుక్త భాగస్వామ్యంతో పంట నష్టం అంచనాలను లెక్కించారు. రైతుభరోసా కేంద్రం వద్ద ఈ నెల ఒకటి నుంచి మూడో తేదీ వరకు సామాజిక తనిఖీలు నిర్వహించి, పంట నష్టం, రైతులు వివరాలను చదివి వినిపించారు. సంబంధిత జాబితాలను ఆర్‌బీకేల వద్ద ప్రదర్శించారు. ఆయా మండలాల నుంచి అందిన పంట నష్టం వివరాలను కలెక్టర్ ఆమోద ముద్రతో ప్రభుత్వానికి నివేదించారు. వ్యవసాయ పంటలకు సంబంధించి 1434 మంది రైతులు 1010 హెక్టార్లు పంట నష్టపోగా రూ.1.02 కోట్లు, ఉద్యాన పంటలకు సంబంధించి 95 మంది రైతులకు 27.304 హెక్టార్లకు రూ.8,44,100 పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ) అవసరమని ప్రభుత్వానికి ఆయా శాఖలు నివేదించాయి.

నష్టం వివరాలు ఇలా..

పంట	నష్టపోయిన రైతుల సంఖ్య	పంట విస్తీర్ణం (హెక్టార్లలో)
మొక్కజొన్న	101	71.12
జొన్న	10	8.1
మినుము	1,112	742.43
పెసర	209	187.69
నువ్వులు	2	0.64
అరటి	80	24.074
తమలపాకు	15	3.230
మొత్తం	1,529	1,037.284

రైతులు నష్టపోకుండా చర్యలు



మార్చి, ఏప్రిల్‌లో కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోయారు. క్షేత్రస్థాయిలో సమర్థంగా పంట నష్టం అంచనాలను నమోదు చేయించారు. రైతుభరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీలు చేపట్టి నష్టపోయిన పంటల వివరాలు, రైతుల జాబితాను పారదర్శకంగా తయారు చేయించాం. ఆయా పంటల వారీగా ఇన్‌పుట్ సబ్సిడీ లెక్కించి ప్రభుత్వానికి నివేదించాం. ఏ ఒక్క రైతూ నష్టపోకుండా శాఖా పరమైన అన్ని చర్యలూ తీసుకున్నాం.

– ఎం.విజయభారతి, కృష్ణా జిల్లా వ్యవసాయాధికారి

27న వీఎంసీ కౌన్సిల్

40 ప్రతిపాదనలు, 15 ప్రశ్నలతో అజెండా

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఈ నెల 27వ తేదీన జరగనుంది. నగర పరిధిలోని ఆయా ప్రాంతాల అభివృద్ధిపై చర్చ జరగనుంది. ఈ సమావేశానికి సంబంధించి ఇప్పటి వరకు 40 ప్రతిపాదనలు, 15 ప్రశ్నలను అజెండాలో పొందుపరిచారు.

ప్రధానాంశాలు ఇవీ..

- నగరంలోని 64 శానిటరీ డివిజన్లు, ఆరు మలేరియా డివిజన్లలో పారిశుద్ధ్య పనులు, లిట్టర్ ఫ్రీ జోన్, వీఎంసీ ఆస్పత్రులు, స్విమ్మింగ్ పూల్స్, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాల్లో 3,478 మంది కార్మికులు అవుట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. వారందరికీ 2023–24 ఆర్థిక సంవత్సరంలో వేతనాలు చెల్లించేందుకు కార్పొరేషన్ జనరల్ బడ్జెట్ నుంచి రూ.80 కోట్లు ఖర్చు చేయాలన్న ప్రతిపాదన వచ్చింది. దీనిపై సభ్యులు చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.
- గత ఏడాది వీఎంసీ ఏర్పాటు చేసిన 11 ప్రత్యేక కమిటీల గడువు మార్చి నెలతో ముగిసింది. నూతన కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి.
- విద్యాధరపురంలో ఇండోర్, అవుట్ డోర్ స్టేడియాలను అభివృద్ధి చేయడానికి రూ.14 కోట్లతో అంచనాలు రూపొందించగా రాష్ట్ర ప్రభుత్వం రూ.8 కోట్లు మంజూరు చేసింది. మిగిలిన రూ.6 కోట్లను వీఎంసీ జనరల్ బడ్జెట్ నుంచి ఖర్చు చేయడానికి ప్రతిపాదన వచ్చింది.
- బందరు రోడ్డులోని కలెక్టరేట్ ఎదురుగా పీడబ్ల్యూడీ (పబ్లిక్ వర్క్స్‌డివిజన్)కు చెందిన 255 చదరపు గజాల స్థలంలో ఏపీ పోలీస్ విభాగం రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ భవనం నిర్మించింది. ఈ భూమిని పీడబ్ల్యూడీ నుంచి పోలీసు విభాగానికి బదిలీ చేయాలని వచ్చిన ప్రతిపాదనపై సభ్యులు చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.
- 2016 కృష్ణా పుష్కరాల సందర్భంగా నగరంలోని ఆయుష్ ఆస్పత్రి నుంచి గురునానక్ కాలనీ వరకు ఉన్న హై టెన్షన్ లైన్ (హెచ్‌టీ లైన్) రోడ్డు 80 అడుగుల నుంచి 100 అడుగుల వెడల్పున విస్తరించేందుకు శ్రీకారం చుట్టారు. కొంత మేర రోడ్డు నిర్మించినా, ఏపీఐఐసీ కాలనీ పరిధిలోని 267 చదరపు గజాల స్థలంలో మస్జీద్–ఈ–కౌసర్ మసీదు అడ్డుగా ఉంది. మసీదును అక్కడ తొలగించి, స్థానికంగా ఉన్న ఐలా లే–అవుట్‌లోని 700 గజాల స్థలంలో 267 గజాలు మసీదుకు కేటాయించాలని వచ్చిన ప్రతిపాదనపై సభ్యులు నిర్ణయం తీసుకోనున్నారు.



ప్రశ్నోత్తరాలు

- గత ప్రభుత్వం సత్యనారాయణపురంలో వీఎంసీకి చెందిన తాడేపల్లి రాఘవనారాయణ స్కూల్ స్థలాన్ని ఏ ప్రాతిపాదికన బ్రహ్మకుమారి సమాజానికి కేటాయించారని 33వ డివిజన్ కార్పొరేటర్ ఎస్‌డీఎస్ సత్యనారాయణ ప్రశ్నించారు.
- కౌన్సిల్ ఏర్పడినప్పటి నుంచి మార్చి 2024 వరకు కౌన్సిల్ సమావేశాలకు భోజనాలు, స్నాక్స్, ఇతరత్రాలకు ఎంతమేర ఖర్చయిందని 21వ డివిజన్ కార్పొరేటర్ ప్రశ్నించారు.

అప్రమత్తతే షార్ట్ సర్క్యూట్‌కు మందు

- విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదాలకు అవకాశం
- ఎలక్ట్రికల్ ఉపకరణాల పర్యవేక్షణ తప్పనిసరి
- జాగ్రత్తలు పాటించకుంటే ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం
- ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మజనార్దనరెడ్డి



సాక్షి ప్రతినిధి, విజయవాడ: వేసవిలో విద్యుత్ వాడకం పెరుగుతుంది. ఎండల నుంచి ఉపశమనం కోసం ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వంటి ఎలక్ట్రికల్ గృహోపకరణాల వాడకం అధికమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించి విలువైన ఆస్తి, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టామని ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ సీపీడీసీఎల్) సీఎండీ జె.పద్మజనార్దనరెడ్డి తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌కు కారణాలు, నివారణ చర్యలను 'సాక్షి ప్రతినిధి'కి ఆయన వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ప్రమాదాలకు ముఖ్య కారణాలు ఇవీ..

- లోడుకు తగినట్టు కాకుండా తక్కువ గేజ్ విద్యుత్ వైర్లను వినియోగించడం. నాణ్యతలేని, తక్కువ గేజ్ వైర్లను వాడటం.
- తగిన సామర్థ్యం లేని వైర్లతో ఏసీలు, హీటర్లు వంటివి వాడటం.
- వైర్ల సామర్థ్యానికి మించి ఎంసీబీ, ఎంసీసీబీలను బిగించటం.
- ఎర్త్ వైరు ఫేజ్ వైరు కన్నా చిన్నది వాడటం.
- ఎర్త్ పిట్ లేకపోవడం. ఉన్నా నిర్వహణ సరిగా లేకపోవటం
- 25 ఏళ్ల దాటిన తరువాత విద్యుత్ వైర్లు, ఎంసీబీ, ఎంసీసీబీలు మార్చకపోవడం.

విద్యుత్ పరికరాల నిర్వహణ ఇలా..

- వేసవి కాలంలో ఏసీల వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఏసీలను సర్వీసింగ్ చేయించాలి.
- తగిన సామర్థ్యం ఉన్న వైర్లతోనే ఏసీలు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ పరికరాలను ఉపయోగించాలి.
- తక్కువ సామర్థ్యం గల వైర్లతో ఏసీలను వాడకూడదు.
- ఎంసీబీ, ఎంసీసీబీ రేటింగ్స్ విద్యుత్ వైర్ల సామర్థ్యానికి సమానంగా ఉన్నవి మాత్రమే వాడాలి. తగిన రేటింగ్ ఉన్నవే వాడాలి.
- కిలో వాట్ కన్నా ఎక్కువ సామర్థ్యం ఉన్న ప్రతి ఇల్లు/షాపు/మాల్/ఆఫీసులో తప్పని సరిగా ఈఎల్‌సీబీలు వాడాలి.
- 20 ఏళ్ల దాటిన విద్యుత్ వైర్ల సామర్థ్యాన్ని పరీక్ష చేయాలి.
- 25 ఏళ్ల దాటిన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ పాడవుతుంది. కనుక తప్పని సరిగా మార్చాలి.
- ప్రతి ఇంటిలో న్యూట్రల్‌కు, ఎర్తింగ్‌కు ఎర్త్ పిట్స్ ఏర్పాటు చేయాలి. వేసవిలో తప్పని సరిగా ఎర్త్ పిట్స్‌ను నీటితో నింపాలి.
- ఇల్లు/షాపు/ఆఫీసు/షాపింగ్ మాల్‌లో ఎక్కువ సర్క్యూట్‌గా డివైడ్ చేసి, లోడుకు తగినంతగా వైర్ల సామర్థ్యాన్ని వాడాలి.

ఇవీ ముఖ్యమే..

- ఇల్లు/షాపు/ఆఫీసుకు 100 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా అవుతున్న సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగితే 20 రెట్లు అంటే 2600 యాంప్స్ విద్యుత్ ఉత్పన్నమవుతుంది. దీని వల్ల అగ్ని ప్రమాదాలు జరుగుతాయి.
- షార్ట్ సర్క్యూట్ అంటే న్యూట్రల్ వైరు, ఎర్తింగ్ వైరు ఫేజ్ వైరుతో కలవడం. ఫేజ్ వైరు ఫేజ్ వైరుతో కలవడం.
- అర్హత, లైసెన్స్ గల ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌తో మాత్రమే పనులు చేయించాలి.
- ఇంటి లోపల ఐసోలేటెడ్ స్విచ్‌లు వాడకూడదు.
- విద్యుత్ వైర్లు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాలను ధరతో సంబంధం లేకుండా నాణ్యమైనవి మాత్రమే ఉపయోగించాలి.
- వేసవి నేపథ్యంలో పైన చెప్పిన విషయాలపై విద్యుత్ వినియోగదారులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుంది.

యువత క్రీడారంగంలో రాణించాలి

కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా

కోనేరుసెంటర్(మచిలీపట్నం): యువతీ యువకులు క్రీడారంగంలో మరింతగా రాణించి రికార్డులు సృష్టించాలని కృష్ణా జిల్లా ఎస్పీ పి.జాషువా సూచించారు. మధ్యప్రదేశ్‌లో ఇటీవల జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో పతకాలు సాధించిన ముగ్గురు క్రీడాకారుల కోసం ఎస్పీ జాషువతో పాటు విశ్వనాథపల్లికి చెందిన గ్రీన్ స్టోన్ రియల్ ఎస్టేట్ వ్యాపారి అప్పికట్ల అప్పారావు మూడు బోట్లను కొనుగోలు చేశారు. వాటిని జిల్లా పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో క్రీడాకారులకు ఎస్పీ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ జాషువా మాట్లాడుతూ.. క్రీడారంగంలో రాణించిన క్రీడాకారులు ప్రపంచ స్థాయిలో ఖ్యాతి సాధిస్తారని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించాలనుకునే వారికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సూచించారు. యువత అన్ని రంగాలతో పాటు క్రీడారంగంలో రాణించేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఇష్టమైన క్రీడను ఎంచుకుని ప్రయత్నిస్తే సత్ఫలితాలు తప్పక వస్తాయన్నారు. పతకాలు సాధించిన ముగ్గురు క్రీడాకారులను ఆయన అభినందించారు. క్రీడలతో పాటు చదువులో రాణించాలని సూచిస్తూ క్రీడలు ఎంత ముఖ్యమో యువతకు చదువు కూడా అంతే ముఖ్యమన్న విషయాన్ని మరువవద్దని చెప్పారు. అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరామాంజనేయులు, అవనిగడ్డ డీఎస్పీ మహబూబ్‌బాషా, కృష్ణాజిల్లా క్రీడాధికారి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు బోట్లు అందజేసి అభినందిస్తున్న ఎస్పీ జాషువా తదితరులు

హెచ్‌సీఎల్ టెక్ బీ ద్వారా ఉద్యోగావకాశాలు

గన్నవరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీ భాగస్వామ్యంతో హెచ్‌సీఎల్ టెక్ బీ ప్రోగ్రాం ద్వారా ఇంటర్మీడియెట్ అర్హతతో సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలను కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్‌లో గణితం సబ్జెక్ట్‌లో 75 శాతం, వ్యాపార గణితంలో 60 శాతానికి మార్కులు సాధించిన విద్యార్థులు హెచ్‌సీఎల్ టెక్‌బీ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న విద్యార్థులకు రెండు దశల్లో ఆన్‌లైన్ పరీక్షలు, అనంతరం హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాది కాలం టెక్ బీ ట్రైనింగ్ ప్రోగ్రాం ఉంటుందన్నారు. మొదటి ఆరు నెలలు క్లాస్‌రూమ్ ట్రైనింగ్, చివరి ఆరు నెలలు ఇంటర్న్‌షిప్ ఉంటుందని, ఇంటర్న్‌షిప్‌లో రూ.10 వేలు చెల్లించనున్నట్లు తెలిపారు. విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులకు ఏడాదికి రూ.1.72 లక్షల నుంచి రూ.2.20 లక్షల జీతంతో ఉద్యోగం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. టెక్ బీ ట్రైనింగ్ ప్రోగ్రాం నిమిత్తం జీఎస్టీతో కలిపి రూ.1.18 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని, ఆర్థికంగా వెనుకబడిన వారికి బ్యాంక్ లోన్ సదుపాయం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఉద్యోగం చేస్తూనే ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. పూర్తి వివరాల కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన 99664 89796, 94404 44033, హెచ్‌సీఎల్ ప్రతినిధులు 85550 85030, 77807 54278 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



అసుర సంధ్య వేళ... ఈ ప్రకృతి మనోహర దృశ్యం ఎంత బాగుందో కదా. శనివారం సాయం సంధ్య వేళ విజయవాడ పున్నమి ఘాట్‌లో ఇలా కనిపించింది.. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

హోరాహోరీగా టీ-20 క్రికెట్ మ్యాచ్‌లు

విజయవాడ స్పోర్ట్స్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) సెంట్రల్‌జోన్ అంతర జిల్లాల పురుషుల టీ-20 మ్యాచ్‌లు ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు మైదానంలో హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండో రోజు శనివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన గుంటూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకుని మూడు వికెట్ల నష్టానికి 218 పరుగులుచేసింది. బ్యాట్స్‌మెన్ మహీప్‌కుమార్ 61 బాల్స్‌కు 11 ఫోర్లు, 8 సిక్స్‌లతో 117 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థి పశ్చిమగోదావరి జిల్లా బ్యాట్స్‌మెన్‌లను గుంటూరు జట్టు బౌలర్లు 163 పరుగులకే కట్టడి చేశారు. దీంతో గుంటూరు జట్టు 55 పరుగుల తేడాతో గెలిచింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో ప్రకాశం, కృష్ణా జిల్లాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన కృష్ణా జట్టు బ్యాటింగ్ ఎంచుకుని తొలి ఇన్నింగ్స్‌లో పది వికెట్లు నష్టపోయి 165 పరుగులు చేసింది. ప్రకాశం జిల్లా బౌలర్ వేణు నాలుగు వికెట్లు తీసి కృష్ణా జట్టును కట్టడి చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో ప్రకాశం జట్టు తన 166 పరుగుల విజయలక్ష్యాన్ని రెండు వికెట్ల నష్టానికి 17.5వ ఓవర్ వద్ద ఛేదించి ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. ప్రకాశం జట్టు బ్యాట్స్‌మెన్ రోహిత్ అర్ధ సెంచరీ(44బాల్స్, 7ఫోర్లు, 6సిక్స్‌లు, 80రన్స్)తో రాణించాడు.

మే రెండో వారంలో పది ఫలితాలు విడుదల చేస్తాం

పెడన: మే రెండో వారంలో అనుకున్న విధంగానే పదో తరగతి ఫలితాలను విడుదల చేస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం రాష్ట్ర సంచాలకుడు డి.దేవానందరెడ్డి తెలిపారు. ఆయన శనివారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని లేడీ యాంప్తిల్ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న పదో తరగతి మూల్యాంకనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పాట్ వాల్యుయేషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం ప్రణాళికాబద్ధంగా జరుగుతోందన్నారు. ఈ నెల 26వ తేదీకి స్పాట్ వాల్యుయేషన్ పూర్తి చేసి మే రెండో వారంలో పదో తరగతి ఫలితాలను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట డెప్యూటీ క్యాంపు అధికారులు, పరీక్ష విభాగం కృష్ణా ఏసీ డి.డేవిడ్‌రాజు, మచిలీపట్నం డీవైఈవో యు.సుబ్బారావు ఉన్నారు.



మచిలీపట్నం పది మూల్యాంకన కేంద్రంలో పరీక్షల విభాగం రాష్ట్ర సంచాలకుడు దేవానందరెడ్డి

గుండెపోటుతో మలేరియా ఇన్‌స్పెక్టర్ మృతి



కర్నాటి నరసింహారావు(41)

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్థానిక అంబేడ్కర్ కాలనీకి చెందిన మలేరియా ఇన్‌స్పెక్టర్ కర్నాటి నరసింహారావు (41) శనివారం తెల్ల వారు జామున గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఈయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సీఎంహెచ్‌ఓ డాక్టర్ రత్నావళి, ఏఎంహెచ్‌ఓ డాక్టర్ సీహెచ్ బాబూ శ్రీనివాస్ 31వ డివిజన్ వైఎస్సార్‌సీపీ డివిజన్ ఇన్‌చార్జి పెనుమత్స సత్యం నరసింహారావు భౌతికకాయంను దర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కారు ఢీకొని మహిళ దుర్మరణం

ఆటోనగర్(విజయవాడతూర్పు): అపార్ట్‌మెంట్‌లో పార్కింగ్ చేసిన కారును బయటకు తీస్తుండగా జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన శనివారం కరెన్సీనగర్‌లో జరిగింది. ఈ సంఘటనలో దెయ్యాల సూర్యుడు (52) అనే మహిళ మృతి చెందింది. పటమట సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..పిఠాపురానికి చెందిన దెయ్యాల సూర్యుడు ఆమె భర్త అబద్ధం కరెన్సీనగర్ లోని జయసాయి రెసిడెన్సీలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. దెయ్యాల సూర్యుడు అపార్ట్‌మెంట్ ఆవరణలో ఉదయాన్నే నీరు చల్లి ముగ్గు వేస్తున్న సమయంలో అపార్ట్‌మెంట్‌లో కారు పార్కింగ్ నుంచి కారును బయటకు తీస్తుండగా సూర్యుడు మీదకు కారు వెళ్లి తలకు తీవ్ర గాయం అయింది. వెంటనే స్థానికులు ఆమెను వైద్యం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. కారు డ్రైవర్ ప్రవీణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కారును పటమట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మృతురాలి భర్త అబద్ధం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లింలకు ఎమ్మెల్యే పార్థసారథి రూ.2 లక్షల విరాళం

- యనమలకుదురులో రంజాన్ తోఫా కింద రూ.లక్ష
- ఉయ్యూరులో నూతన మసీదు నిర్మాణానికి రూ.లక్ష



ఉయ్యూరులో ముస్లింలకు విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే పీఏ జనార్దన్, ప్రజాప్రతినిధులు

పెనమలూరు/ఉయ్యూరు: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా యనమలకుదురు గ్రామంలో ముస్లింలకు రూ.లక్ష నగదు రంజాన్‌తోఫా కింద ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అందజేశారు. యనమలకుదురులో ఐదు మసీదులకు చెందిన భక్తులు రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే పీఏ జనార్దన్ ఈ నగదును మత పెద్దలకు అందజేశారు. ఉయ్యూరు పట్టణంలోని న్యూ షాదీఖానా రోడ్డులో మస్జిద్ ఎ అబ్దుర్రహీమ్ అహ్లె హదీస్ నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని ఎమ్మెల్యే పార్థసారథి తన కుమారుడు నితిన్ కృష్ణ పేరు మీద అందించారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం కమిటీ సభ్యులకు నగదును ఎమ్మెల్యే పీఏ జనార్దన్ అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి రామచంద్రరావు, నాయకులు సలీం బేగ్, అహ్మద్ ఖాన్, అబ్దుల్ సద్దాం, బిస్మిల్లా ఖాన్ పాల్గొన్నారు.

యూకో బ్యాంకు అధికారులపై కేసు నమోదు

కోనేరుసెంటర్(మచిలీపట్నం): బ్యాంకు ఖాతాలో నగదు మాయంపై చిలకలపూడి పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు... మచిలీపట్నం నవకళా సెంటర్‌లోని యూకో బ్యాంకులో బందరు మండలం గోపువానిపాలెంకు చెందిన మేకా అంజనీకుమారి ఖాతాదారు. 2021లో ఆమె భర్త బాలచంద్రరావు తన ఖాతాలోని రూ.20 లక్షలను ఆమె ఖాతాలోకి వేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశాడు. అంజనీకుమారి ఇటీవల డబ్బు కోసం బ్యాంకుకు వెళ్లగా ఆమె ఖాతాలో జీరో బ్యాలన్స్ చూపించింది. బ్యాంకు లావాదేవీలు పరిశీలించగా 2021 డిసెంబరు 23వ తేదీన 2 లక్షలు, 30వ తేదీన 7 లక్షలు, 31వ తేదీన 7.60 లక్షలతో పాటు మరో 2.86 లక్షలు వేరే వ్యక్తుల ఖాతాలోకి జమ అయినట్లు చూపిస్తుంది. అంజనీకుమారి ఫిర్యాదుతో చిలకలపూడి పోలీసులు బ్యాంకు అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకటన

మా క్లయింట్లు కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరు, వై.యస్.ఆర్ తాడిగడప మున్సిపాలిటీ, ... దోర్ నెం.6-117/1డి, ఫ్లాట్ నెం.యఫ్.యఫ్-1, ... కోరుకొండ ప్రకాశ్ రాజ్ గారి ... [illegible]

షెడ్యూలు

[illegible]

సం/- దుర్గంపూడి వేణుగోపాల రెడ్డి, యం.ఏ.బియల్
దుర్గంపూడి సుధారాణి, బి.ఏ.బియల్, న్యాయవాదులు
[illegible]

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

■ పాలిటెక్నిక్, APRJC, NTTF, ఆన్‌లైన్ & ఆఫ్‌లైన్ కోచింగ్ బై 32 సం॥ ఎక్స్‌పీరియన్స్ ఫ్యాకల్టీ : 100% సక్సెస్, డౌన్‌లోడ్ Prathibha logics app వంకా హరిబాబు ✆ 98855 80812

TUTIONS

■ Rising Stars Tutions : 1st Class to Intermediate ట్యూషన్స్ చెప్పబడును. (IIT, JEE, Mains Foundation. హోమ్ ట్యూషన్స్ చెప్పబడును. ✆ 73384 31836 / 70930 49236, గుణదల, VJA.

HOME TUITIONS

■ ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

■ C.K.R. (ఆన్‌లైన్ & హోమ్) ఆల్ ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, BITSAT, B.Tech, CA-CPT, E&H, Olympiads, all Computers. ✆ 94924 83175, 89853 57002

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమి (Since : 2001) ఆథరైజ్డ్ స్టడీ సెంటర్ ✆ 80747 27692

SPOKEN HINDI / ENGLISH

■ Learn Online / Offline Spoken Hindi / English & French within 30 days. 100% Guarantee for all ages. Free Demo. Cont ✆ 98495 42456

REAL ESTATE

■ ఎర్రవందనం సాగులో పెట్టుబడి బంగారు భవిష్యత్తుకు నాంది. 7.5 లక్షలకే 25 సెంట్లు, 90 ఎర్రచందనం మొక్కలతో (బ్యాంకు లోన్ 50%) ఎ.పి.లో ✆ 96763 58196

■ కానూరు, పోరంకి, తాడిగడప, పెనమలూరు గంగూరు, ఈడుపుగల్లు, కంకిపాడు, జనసైన్య, రాఘవ, లింగమనేని ఇతర వెంచర్‌లలో ప్లాట్లు అ॥కొ॥ 9347868747, 9345289999

FLAT FOR SALE

■ 2 BHK ఫ్లాట్ (అపార్టుమెంట్) అమ్మకానికి కలదు. తాడిగడప, టీచర్స్ కాలని, వివరాలు కొరకు ✆ 9966190153, 950 SFT కార్ పార్కింగ్, Lift కలదు.

■ VJA కేదారేశ్వరిపేట 8వలైనులో 2BHK తూర్పు ఫేస్ ఫ్లాట్ కారు పార్కింగ్, గ్యాస్ పైపులైన్, లిఫ్ట్, జనరేటర్ సౌకర్యంతో అమ్మకము. ✆ 88976 36519

■ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్ 4లో పడమర ఫేసింగ్‌తో ఫ్లోర్‌కి ఒకటి చొప్పున 3BHK ఫ్లాట్ అమ్మకం. (2000sft) ✆ 93953 01959, 93943 24991, 97007 76672

■ విజయవాడ, ప్రసాదంపాడు : E/F, 3BHK (1350 S.ft) ఫ్లాట్ అన్ని సౌకర్యములతో ఉన్నది అమ్మకం. 38 లక్షలు ✆ 98485 10107

■ New 2 BHK Flats for Sale. 1160 Sft, East Facing Flats, SBI Loan, Gowri Shankar Nagar, Ballemvari St., Ramavarappadu, Vijayawada. ✆ 96767 13916

■ మహానాడు రోడ్, గణేష్‌నగర్ కాలనీ, 1వరోడ్డులో ఫ్లోర్‌కి 1 చొప్పున 3 BHK; అంబాపురం 5వ రోడ్డులో 2 BHK; మారుతీ నగర్, ప్రకాశరావు వీధిలో 4 BHK; పైపులరోడ్డులో గ్రౌండ్ & ఫస్ట్‌ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ॥గ॥) అమ్మకం ✆ 94403 20398, 93943 24991, 92945 61111

■ గన్నవరం : 3వ ఫ్లోర్ 3 BHK ఫ్లాట్ అమ్మబడును. (2000 S.ft) ✆ 76748 19123 (కిరణ్ బిల్డర్), 91218 51766

■ న్యూ 2 BHK & 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర, శ్రీ కనకదుర్గ నగర్ కాలనీ నందు కలవు. సంప్ర : PVR Constructions ✆ 97034 19192

■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, పిల్లి సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413

■ మురళీనగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా వున్న ఇండిపెండెంట్ హౌసెస్ మరియు గ్రూప్ హౌస్ న్యూ 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు ✆ 70750 17255

■ 2 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా వున్నవి. CRDA అప్రూవుడ్ అయ్యప్ప నగర్, శివాజీరోడ్డు, విజయవాడ. Cont ✆ 98481 34126

■ పోరంకిలో రూ. 62 లక్షలకే 3 BHK. 1700 Sft. 2 బాల్కానీలు, (15x15) బెడ్‌రూమ్స్ 7 అ॥ కారిడార్ ఫుల్లీ ఫర్నిష్డ్ అన్ని వసతులతో అమ్మబడును. ✆ 98859 82888

■ 2&3 BHK READY TO OCCPY Premium Flats for Sale at Vijaya Meadows, Gannavaram, Very Near to HCL. 9494530066.

■ 4 BHK Fully Loaded Luxury Flats for Sale Gurunanak Colony, Behind Ushodaya, Vijayawada. Cont: 6303751835.

HOUSE FOR SALE

■ బందర్‌రోడ్ ఫేసింగ్ కమర్షియల్ బిల్ట్ 450, 450, 550, 650 గ॥లు 7 లక్ష, 12ం, 15లల్లో పోలాలు. 22, 23.27 లక్షల్లో అపార్టుమెంట్లు. అన్ని ఏరియాలలో ఇండ్ల స్థలాలు కొరకు ✆ 90147 30072

■ మధురానగర్ దగ్గరలో జి.వి.ఆర్.నగర్ నందు గ్రూప్ హౌస్ 3 BHK ఫ్లాట్ లిఫ్ట్, కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మకం, సంప్ర॥ ✆ 92463 79777, 70136 34148

■ విజయవాడలో Novotel హోటల్ దగ్గర, నెలకు 1.5 లక్షలు అద్దెలు వచ్చు 311 చ॥గ॥ల G+3 బిల్డింగ్ అన్ని సౌ॥ల తో వున్నది అమ్మకం ✆ 98481 29345

LAND FOR SALE

■ బందరు రోడ్డు గోశాల సెంటర్ హైవేకి దగ్గరలో ఇళ్లకు మధ్యన 33 అ॥ సిమెంట్ రోడ్ 480 చ॥గ॥ (10 సెంట్లు) ఇంటి స్థలము తూర్పుఫేస్ మొత్తంగా / విడిగా అమ్మకం. ✆ 84808 99999

■ ఆగిరిపల్లి దగ్గరలో శోభనాపురం గ్రామంలో ఇళ్ల మధ్య 15 సెంట్లు లో॥ వ్యవసాయభూమి మామిడి మొక్కలతో అమ్మబడును. 1 సెంటు లక్ష రూపాయలు మాత్రమే. సంప్ర. సత్య శ్రీహరి ✆ 73309 34679

■ హనుమాన్ జంక్షన్ దగ్గర తిప్పనగుంట గ్రామం లో 62సెంట్ల పొలము అమ్మబడును. ధర ఎకరం 40లక్షలు చొప్పున. వివరాలకై సంప్రదించండి. ఫోన్ : 9940682888, 9949587857

BUILDING FOR SALE

■ విజయవాడ క్రొత్త బైపాస్ దగ్గరలో, రోజుకి రూ 8,000 అద్దె వచ్చే బిల్డింగ్ అమ్మకము. కానూరులో 227 చ.గ. & ఎయిర్‌పోర్ట్ దగ్గరలో, 454చ.గ. స్థలాలు అమ్మకము. 9846207177

PLOT FOR SALE

■ ఊర్మిళానగర్, బైపాస్, HO కళ్యాణ మండపం వెనుక ఉత్తరం 33 అ॥ రోడ్డు గల 200 చ॥గ॥ (30 x 60) గజం 25,000/- లకే అమ్మకం. ✆ 99498 26270

■ VJA బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో గన్నవరం, బందరురోడ్డు, కంచికచర్ల శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 11,000/- వరకు. సంప్ర: 99668 71039

■ Plot No. 53 (233.92 Sq.yds), Plot No. 54 (244.61sq.yds) Sai Satyadev Nagar, Neppalli, Vijayawada. Plots belong to Samuel Pidakala ✆ 90146 23737, + 44 75858 66231

■ బందరు రోడ్డుకు 1 కి.మీ.లో ఈడుపుగల్లులో చుట్టూ విద్యాసంస్థలు, ఇండ్ల మధ్య సెంటు 4 లక్షలకే అమ్మకము. వెంటనే ఇల్లు కట్టుకోవచ్చును. సంప్ర॥ ✆ 9490 221 722

■ విజయవాడ-అవనిగడ్డ బైపాస్ తారురోడ్డు ఆనుకుని రివర్ వ్యూతో మద్దూరులో ఫామ్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్‌కు అనువైన 20 సెంట్ల స్థలములు సెంటు 3 లక్షలకే అమ్మకం ✆ 90003 33366

■ కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామంలో ఇండ్ల మధ్యలో 3 సెంట్లు స్థలము తూర్పు ఫేసింగ్‌తో అమ్మకం. సంప్ర॥ ✆ 93465 29209, 99481 68080

■ గోసాలలో సెంటు 4,50,000/-, వణుకూరులో 3,00,000/-, వణుకూరులో 20 సెంట్లు 2,50,000/-, గంగూరులో 20 సెంట్లు 2,00,000/- లలో ప్లాట్లు కలవు. ఫోన్ : 93921 20399

■ మీ స్వంత ఇంటి కలను నిజం చేసుకొనే గొప్ప అవకాశం! విజయవాడ సిటీ, బందర్‌రోడ్డుకు దగ్గర పెనమలూరు నందు APCRDA అప్రూవ్ పొందిన ఇండ్ల స్థలాలు వెంటనే ఇల్లు కట్టుకొనవచ్చును. తక్కువ ధర బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 7799334555

■ విజయవాడ, కృష్ణలంక, సత్యనారాయణ నగర్, 3వ లైనులో 220 చ॥గ॥ స్థలం తూర్పు ఫేస్ 42 x 48 కొలతలు గల స్థలం అమ్మకానికి కలదు. ✆ 70138 30839

■ Iconic Infra (HYD) విజయవాడ హైవే @ చౌటుప్పల్ RRR దగ్గరలో HMDA లేఔట్ & సాగర్ హైవే ఫేసింగ్ యాచారం DTCP ప్లాట్లు Nr. ఫార్మా సిటీ. ఫోన్ : 9154102338

■ VJA మధురానగర్ బ్రిడ్జి దగ్గరలో Trendset దగ్గర గడ్డివారివీధి 3వ లైన్‌లో ప్లాట్ నెం. 14, 186చ.గ. (30x54) E/F 33' రోడ్, నో బ్రోకర్స్ : ఫోన్ : 9618241116

■ HMDA Final Approved Residential premium villa & Villa plots luxury bank approved gated community, entire Layout compound wall. 100 feet road facing with all amenities on Tellapur to Shankarpally main road, near Financial District, Hyderabad. Plot sizes 183 to 600 sq yards. Ph: 9948082907/8, 8886770068 WhatsApp/SMS only

AGRI LAND FOR SALE

■ బాపట్లజిల్లా, కోరిశపాడు (మం.), వైనాలా పూరు గ్రామంలోని య6-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 97047 96098, 99088 62323.

LEASE / SALE

■ కృష్ణలంక నబీవే దగ్గర 5184 Sft. G+3 ఫ్లోర్ న్యూ కమర్షియల్ బిల్డింగ్ (each ఫ్లోర్ 1296 S.ft) కార్ పార్కింగ్, లిఫ్ట్‌తో లీజు లేదా అమ్మకమునకు కలదు ✆ 98856 92302

TO-LET

■ అయ్యప్పనగర్, గొట్టిపాటి బ్రహ్మయ్య వీధి చర్చిరోడ్‌లో కిచెన్, హాల్, 3 గదులు గల 1వ ఫ్లోర్ అన్ని వసతులతో అద్దెకు కలదు ✆ 92907 67765, 99518 41984

■ To-let Office / Godown 2000 Sft. Ground Floor 2500 S.ft. Ground Floor In Labbipet Vijayawada. Contact : ✆ 98853 68576

■ గొల్లపూడి, అయ్యప్ప స్వామి గుడి దగ్గర, రాఘవ టవర్స్ సందులో, కందుల ఆనుమయ్య వీధిలో, H.No. 4-34/2, లక్ష్మీ దుర్గ నిలయంలో అన్ని ఆధునిక సౌకర్యాలతో 3 బెడ్ రూంలు - 8 Portions, 2 బెడ్ రూంలు - 1 Portion అద్దెకు ఇవ్వబడును. PLEASE CONTACT: 9989397979, 9849010941

■ VJA, సింగ్ నగర్, బేగ్ స్కూల్ దగ్గర, 2 ఫ్లోర్, 2 B/R ఇల్లు అద్దెకు కలదు. ఫోన్ : 9440609644

■ 2BHK INDP House For Rent Rs. 8000 /- Near PRAGNA School, Church Road, Roy Nagar, Gannavaram. Ready To occupy. Ph : 99406 82393 / 99495 87857

TO-LET COMMERCIAL

■ 1500 S.ft. Ground Floor, with Car Parking opp. All India Radio, M.G. Road for Offices, Godowns etc. ✆ 77990 44455, 92480 44456

■ 1100 S.ft. Ground Floor, East Facing for Showrooms, Offices, Godowns etc., Opp. PVP outgate, Mogalraj puram, VJA ✆ 92480 44455 / 56

■ కంకిపాడు రైతు బజారు ఎదురుగా నూతనంగా నిర్మించిన బిల్డింగ్ ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ 1850 Sft. గల బిల్డింగ్ ఆఫీసులు, షాపులు, బ్యాంకులు అద్దెకు ఇవ్వబడును. ✆ 98664 72992, 92477 41816

BUILDING & CONSTRUCTIONS

■ తక్కువ ఖర్చు, పూర్తి క్వాలిటీతో మీ ఇల్లు మరియు ఇతర ఏ కట్టడాలనైన కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టబడును. సంప్ర : PVR Constructions ✆ 77805 69091

■ ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి గ్రావెల్, సిమెంట్, ఐరన్, ఇటుక, ఇసుక మెటీరియల్స్ సప్లయి చేయుటకు డీలర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 5సం॥ పాటు కాంట్రాక్ట్. 8500348983

BUILDING NEW TECHNOLOGY

■ మీపాత బిల్డింగ్‌ను కూల్చివేయకుండా, కొత్త టెక్నాలజీతో పరీక్షించి, తక్కువ ఖర్చుతో బలపరిచి, ఆబిల్డింగ్‌పైన మరోక ఫ్లోర్ వేసుకునేలా చేస్తాము. ✆ 94949 30841, 78933 84137.

SERVICES

BUSINESS OFFER

■ అద్భుత వ్యాపార అవకాశం గ్యాస్, ప్రమాదాలను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోటిస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఎరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర. 9100532959

ENGINEERS & ARCHITECTS

■ JS Architects, Vijayawada. ఆర్కిటెక్చరల్ ప్లాన్స్, ప్లాన్ అప్రూవల్స్, ఇంటీరియల్ డిజైనింగ్, కన్‌స్ట్రక్షన్స్ & ఎస్టిమేషన్స్‌కు సంప్ర ✆ 9963223379.

FURNITURE

■ సిటీ ఫర్నిచర్స్: 6 1/2 బీరువా 6,500/-కే, 6x4 మంచం+పరుపుతో 6000/-కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు 7,500/-కే, 4x2 ఆఫీస్ టేబుల్ 3,500/-కే, 6x3 ఐరన్ రాక్ 1500/-కే, డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్‌తో 2,500/-కే. హోటల్ ఐలాపురం స్పార్క్ ఎదురు, రాజ్ మ్యాట్రెస్ ప్రక్కన, రామారావు వీధి, గాంధీనగర్, విజయవాడ. ✆ 99661 09136

హస్త సాముద్రికం

■ హస్త సాముద్రికము(హ్యాండ్ రీడింగ్) ప్రశ్నాశతము-గృహవాస్తు నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి దినరావూరు పార్కు వద్ద, తెనాలి. 9441452404

PEST CONTROL

■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

OLD AGE HOME

■ రాజశ్రీ హోంకేర్ సర్వీసెస్ మంచంపై ఉన్న వృద్ధులకు, పేషంట్లకు బేబి కేర్ ఇంటి / వంట పనిచేయుటకు ఆయాలు, అటెండర్స్‌ను మీ ఇంటికి పంపబడును. ✆ 83318 82885

MACHINERY FOR SALE

■ మంచి రన్నింగ్ కండిషన్‌లో వున్న జిరాక్స్ మరియు స్టాంప్‌లు తయారు మిషన్ అమ్మకంనకు కలవు. సంప్రదించండి. ✆ 77020 54577

WANTED

■ విజయవాడలోని Vidyog Information Technology Services నందు Devolopers, Councilers కావలెను. Sal. 15,000/- to 25,000/- ✆ 94918 43964, 94402 31326

■ క్రైమాక్స్ లాబొరేటరీస్ డీలర్‌కు సేల్స్ / ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (25 సం॥లోపు) టూవీలర్ లైసెన్స్ ఉన్న నూజివీడు, నందిగామ, అవనిగడ్డల్లో కావలెను. ✆ 99897 71188, 99897 71199

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. ప్రదేశం : కంకిపాడు (విజయవాడ), 12 గం. డ్యూటీ, మంచిజీతం + భోజనం + వసతి కలదు. Qual : 10th P/F ✆ 94925 68685

■ Wanted Cashier / Supervisor with Computer Accounting knowledge (Rs. 11,000/- + Food + Common accommodation) & Chapati, Pulka, Parota, North Indian Curries Master (Rs. 25,000/- + Food + Common accommodation) to work in Hotel at Ibrahimpatnam. ✆ 92992 51799

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో Female టెలికాలర్ కావలెను. Q. Degree వ. 25-30 yrs కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ✆ 81067 66685

■ విజయవాడలోని ప్రముఖ హాస్పిటల్‌లో పని చేయుటకు Tally తెలిసిన అకౌంటెంట్, IP బిల్లింగ్ ఇన్సూరెన్స్ Exp ఉన్న చేయుటకు Persons Full Time చేయుటకు కావలెను. ✆ 89785 54040

■ Wanted Engineers & Computer Graduates for Reputed Company in Vijayawada. ✆ 6300559029. Send resume to hydsalesak1@gmail.com

■ షాపులో పనిచేయుటకు లేడీ స్టాఫ్ కావలెను & అనుభవం ఉన్న లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. సంప్రదించండి ✆ 9948 234 934, 9494 183 434

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, బోర్డ్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ. 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90800 44646.

■ ప్రముఖ బ్రాండ్ బ్యాంక్ (DVPC) సంస్థకు విజయవాడ, గుంటూరు, తెనాలిలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నికల్, ఫైబర్ అసిస్టెంట్స్ కావలెను. Q: 10+2 ఆపైన ✆ 8099848888.

■ Join as LIC Agent earn Rs. 15,000 PM + Stipend P/Full Time. Vehicle & Housing Loan. Qulf : SSC to B.Tech, Age 21 above. ✆ 98858 23566

■ 100 లీలాండ్ మరియు టాటా వెహికల్స్ మెయింటెన్ చేయుటకు 10 సం॥ అనుభవం గల మేనేజర్ మరియు మెకానిక్ కావలెను. మంచి జీతం+వసతి. సెల్: 9704894555.

■ ప్రముఖ ఆఫీసులో వర్క్ చేయుటకు Female అటెండర్ మరియు టెలికాలర్స్ కావలెను. Qul: 10th, జీతం: అర్హతనుబట్టి. సంప్ర: ✆ 99487 09041, 94944 96314.

■ ప్రముఖ బ్యాంకు యందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ (Two wheeler loans) కానూరు, విజయవాడ, ఇబ్రహీంపట్నంలో కావలెను. ✆ 8247567080, 7287806838

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థనందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ స్టాఫ్, ఫీల్డ్ ఆఫీసర్స్, లేడీ సెక్యూరిటీ గార్డులు కావలెను. పటమట, విజయవాడ ✆ 89777 47750

■ విజయవాడ రామచంద్ర బ్రదర్స్ ఫర్నిచర్ స్టోర్‌లో పనిచేయుటకు Store Sales అనుభవం కలిగిన Sales Executives కావలెను. (Male) Contact: 9848821774

■ Wanted Maths, Physics, Chemistry, Botany, Zoology, Civics, Economics and Commerce Lecturers for a reputed junior college in Hanuman junction ✆ 86886 64579

■ తాడేపల్లి సమీపంలో VIPSకి ఎస్కార్ట్ డ్యూటీ చేయటానికి గార్డ్స్ కావలెను. Salary - 16000 age 45 below ✆ 97034 65118

■ ప్రముఖ లిఫ్ట్ కంపెనీలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. అర్హత: డిగ్రీ, సంప్రదించండి ✆ 9949 550 100

■ విజయవాడలో ప్రముఖ కంపెనీలో M/F కావలెను. Tele/Marketing / Field / Agents. Qul: 10th & above, Sal: 10,000 + INC, Age: 18-35, Part/Full. ✆ 9494 770 905.

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి ఎర్రచందనం మార్కెటింగ్‌కి M/F ఏజెంట్స్ కమిషన్ బేసిస్‌పై కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు, LIC ఏజెంట్స్ మొ॥ ఆసక్తి కలవారు సంప్ర : ✆ 96763 58196

■ Indian Domiestic Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ / సీనియర్ ఎగ్జిక్యూటివ్ / కస్టమర్ సర్వీస్ / Ra MP / సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. Qly: 10th to Degree, Diploma, జీ: 25K to 30K, రూం + భోజనం ఫ్రీ. Age: 19-35yrs. ✆ 96528 37817.

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586

■ విజయవాడ కానూరులో గల అకాడమికి లేడీ టెలీకాలర్స్ కావలెను. హాస్టల్ వసతి కలదు. జీతం: 10,000/- + ఇన్సెంటివ్స్. ✆ 90308 24347, 81068 64347

■ మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను. క్లాత్ క్యారీబ్యాగ్స్, ప్రింటింగ్ బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. సంప్ర: 96001 39781, 90004 04285, 94900 98452

■ FINANCIAL COMPANY WANTED to Lady Telecallers in only Vijayawada. Experience People Preferred. Contact: 63047 35854, 89775 75555

■ స్త్రీ/పు వర్కర్స్, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఏజెంట్స్, బ్యాచ్‌లు చేయువారు కావలెను. రోహిణి మ్యారేజి లైన్స్, VJA-3. ✆ 90008 11344, W - 94904 16355

■ Wanted AUTO CAD Engineers Part time for Ripples Mall & Multiplex (PVR Cinemas) Exp: above 2yrs, Salary: upto 10,000/- ✆ 95508 58854.

■ హైదరాబాద్ నందు 250 మంది స్టూడెంట్స్ ఉన్న పిజి హాస్టల్ నందు వంట చేయుటకు భార్యభర్తల జంట కావలెను. ఆసక్తి గల వారు సంప్ర: 83410 66447, 99499 66477

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520.

■ ఖమ్మంలో నూతనంగా ప్రారంభిస్తున్న హోటల్ నందు పని చేయుటకు టిఫిన్ మాస్టర్, రైస్ మాస్టర్ మరియు అసిస్టెంట్ వెంటనే కావలెను. వివరాలకు సంప్ర. 99499 11636.

■ Get Ready Global Education Consultancy, Wanted Male Marketing Executive, Q: Degree. Cont: 9440071826

■ ఇంటి పనిచేయుటకు ఆడ మనిషి కావలెను. గుంటూరులో శాకాహారులు ఇంట్లోనే ఉండి ఇంటి పని చేయుటకు ఏ బాదరబందీలేని ఒంటరి మహిళ కావలెను. తెలుగు చదవడం వ్రాయటం వచ్చి ఉండవలెను. ఉచితంగా వసతి, భోజన సౌకర్యం కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. వివరములకై సంప్రదించగలరు. ఫోన్: 9010299252

■ షాద్‌నగర్ (Hyd) దగ్గరలో గల 6 లక్షల లేయర్ కోళ్ళ ఫారంకు ఫాం మేనేజర్ & పెద్ద సూపర్‌వైజర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం అనుభవం కల్గిన వారికి ప్రాధాన్యత. సంప్రదించండి. చలపతిరావు. సెల్: 9948223550

■ మెట్రోపాలిటన్ హోటల్‌లోకి స్టాఫ్ కావలెను. 1) ప్లంబర్, 2) సెక్యూరిటీ గార్డ్స్, 3) హౌస్ కీపింగ్ ఎగ్జిక్యూటివ్స్, 4) ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. VJA. సంప్ర: 7288885598.

■ Wanted Dip. ECE,ITI Electronics Fitters & Welders for reputed Electronics & Engg. Industries at Hyderabad. Ph: 9000950038, 9625064269.

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్, లేడీ సూపర్‌వైజర్స్ ఆయాలు, భార్యా భర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901

■ VIP's ఇంట్లో పేషంట్‌ను చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ, 10-30 వేల జీతం, భో॥+రూం ఫ్రీ. Hyd. Ph: 7995374999

■ హైదరాబాద్ నందు క్రిస్టియన్ హోంకేర్ సర్వీస్‌లో వృద్ధులను, పేషెంట్లను చూసుకోవటానికి M/F ఆయాలు కావలెను. మంచి జీతం, వసతి, భోజనం. ఫోన్ : 9030777509, 8077030288



క్లుప్తంగా

పాదచారులకు మజ్జిగ పంపిణీ



లబ్బీపేట(విజయవాడతూర్పు): బృందావన కాలనీలోని అనంత్ డైమండ్స్ షోరూమ్ వద్ద ఈ నెల 17 నుంచి పాదచారులు, వాహనదారులకు ప్రతిరోజూ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే టిక్కిల్‌రోడ్డులో రాకపోకలు సాగించే వారికి ప్రతిరోజూ వెయ్యి మందికి మజ్జిగ అందిస్తూ వారి దాహార్తిని తీరుస్తున్నారు. ఈ వేసవి కాలం అంతా తమ సిబ్బందిలో పాదచారులకు మజ్జిగ పంపిణీ నిర్వహిస్తామని షోరూమ్ అధినేతలు వెంకట భానుప్రకాష్, విష్ణుప్రియ తెలిపారు.

అంబేడ్కర్ స్మృతివనం పనులు పరిశీలన



పటమట(విజయవాడతూర్పు): స్వరాజ్య మైదానంలో అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులను కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆదేశించారు. అన్ని భాగాలు కలిపి చాలా జాగ్రత్తగా విగ్రహ నిర్మాణం చేయాలని సూచించారు. ఇది అద్భుతమైన ప్రాజెక్ట్‌ని, ఎక్కడ పొరపాట్లు లేకుండా చూడాలని పేర్కొన్నారు. నిర్ణీత గడువు లోగా అన్ని పనులను పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు కార్మికులను నియమించుకోవాలని సూచించారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఏపీఐఐసీ, కేసీపీ ప్రాజెక్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నేడు దుర్గమ్మ సన్నిధిలో మహాలక్ష్మి యాగం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): అక్షయ తృతీయను పురస్కరించుకుని ఆదివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో మహాలక్ష్మీ యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ గణపతి విగ్రహం వద్ద యాగశాలలో ఉదయం 9 గంటలకు యాగం ప్రారంభమవుతుందన్నారు. రూ.వెయ్యి టికెటు కొనుగోలు చేసిన భక్తులు ఈ యాగంలో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. యాగం అనంతరం ఉభయదాతలకు శేషవస్త్రం, రవిక, పెద్ద లడ్డూ, చక్రపొంగలి, పులిహోర ప్రసాదాలు అందిస్తామని తెలిపారు.

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి సాధ్యం

గుణదల(విజయవాడ తూర్పు): వైఎస్సార్ సీపీ ద్వారానే సంక్షేమాభివృద్ధి సాధ్యమైందని ఆ పార్టీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. 3వ డివిజన్ పరిధిలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే విజయవాడ నగరం అభివృద్ధి చెందిందని తెలిపారు. ముఖ్యంగా తూర్పు నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్‌లు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను నూతనంగా నిర్మించినట్లు తెలిపారు. వీటితో పాటు గ్రంథాలయాలు, పార్కుల రూపురేఖలు మార్చామని పేర్కొన్నారు. కొండ ప్రాంతాల్లో వసతులు కల్పించామని స్పష్టం చేశారు. టీడీపీ హయాంలో స్థానిక సమస్యలకు పరిష్కారం దొరకలేదని తెలిపారు. కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, స్థానిక నాయకులు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సహస్ర చండీ యాగానికి అందరూ ఆహ్వానితులే



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): 27వ తేదీ నుంచి మే 3వ వరకు నైనవరం ఫ్లైఓవర్ సమీపంలో నిర్వహిస్తున్న సహస్ర చండీ యాగ పూర్వక కుంభాభిషేకానికి ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పి.గౌతమ్‌రెడ్డి, గజల్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఫ్లైఓవర్ దిగువన నిర్మించిన యాగశాల వద్ద 72 అడుగుల అష్టభుజ మహా చండీ విగ్రహ నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారి విగ్రహ నిర్మాణ పనులను గజల్ శ్రీనివాస్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పూనూరు గౌతమ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ యాదల శ్రీనివాసరావు, పీఠాధిపతి కరుమారి దాసు, లఖంరాజు సునీత పరిశీలించారు. కరుమారి అమ్మన్ శక్తిపీఠం వద్ద నిర్వహిస్తున్న సహస్ర చండీ యాగానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి యాగాన్ని వీక్షించవచ్చన్నారు. యాగానికి పలువురు మంత్రులతో పాటు ఆధ్యాత్మిక వేత్తలు, పీఠాధిపతులు విచ్చేయనున్నారని పేర్కొన్నారు. పీఠం కోశాధికారి జ్ఞానేశ్వర్, సత్య శ్రీహరి, శంకరరెడ్డి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలందరూ ఐక్యంగా జీవించాలి

- రంజాన్ సందేశంలో మత గురువులు
- ఐజీఎం స్టేడియంలో ఘనంగా ఈద్‌నమాజ్
- 15 వేల మందికిపైగా హాజరైన ముస్లింలు
- నమాజులో పాల్గొన్న సెంట్రల్ ఎమ్మెల్యే విష్ణు, ఈస్ట్ ఇన్‌చార్జి అవినాష్



రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్ తదితరులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): కుల, మత, వర్గ, ప్రాంతీయ విభేదాలు లేకుండా దేశ ప్రజలందరూ ఐక్యంగా జీవించాలని రంజాన్ సందేశంలో వక్తలు పేర్కొన్నారు. రంజాన్ అంటే మతాలకతీతంగా అందరితో సోదరభావంతో మెలుగుతూ, దానధర్మాలు చేసే పండుగ అని తెలిపారు. విజయవాడ ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా శనివారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సామూహిక బహిరంగ నమాజు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 15 వేల మందికిపైగా ముస్లింలు పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వక్తలు జనాబ్ ముఫ్తీ యూనుస్ ఖాస్మీ సాహిబ్ ఉర్దూలో సందేశం ఇవ్వగా, జనాబ్ రఫీక్ అహ్మద్ సాహిబ్ తెలుగులో ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు ప్రేమానురాగాలతో సోదరభావంతో కలిసి మెలిసి ఐకమత్యంగా జీవించాలని కోరారు. ప్రజల్లో ఎలాంటి విభేదాలు లేవని, వైషమ్యాలు రగిలిస్తుంది కొందరు మూర్ఖులు మాత్రమేనన్నారు. వారు మతోన్మాదాన్ని పెంచితే, మనం ప్రేమానురాగాల, మానవత్వాన్ని పెంచుదామని పిలుపునిచ్చారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అన్నారు. నెల రోజుల పాటు ఎంతో నిష్టగా ఉపవాసాలు చేసిన ముస్లింలు నేడు రంజాన్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. విజయవాడతూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ రంజాన్ మాసానికి ఎంతో విశిష్టత ఉందన్నారు. ఈ మాసంలో ముస్లింలు ఎంతో నిష్టగా ఉపవాసాలు చేయడమే కాకుండా, తమకు తోచిన విధంగా దాన ధర్మాలు చేస్తారన్నారు. అందరూ కలిసి సంతోషంగా నమాజులో పాల్గొనడం మంచి పరిణామం అన్నారు. ఈద్గా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కాలేషావలి, మునీర్ అహ్మద్ షేక్‌లు మాట్లాడుతూ మతాలకతీతంగా అందరితో ఐక్యతతో కూడిన వాతావరణాన్ని పెంపొందించడమే ఈదుల్ ఫిత్ర్ అసలు ఉద్దేశం అన్నారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జోనల్ ఇన్‌చార్జి డాక్టర్ మెహబూబ్ షేక్, ఈస్ట్ ఏసీపీ ఖాదర్‌భాష, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీం, వక్ఫ్‌బోర్డు జిల్లా డైరెక్టర్ ఎండీ అబీద్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

కృష్ణలంక(విజయవాడతూర్పు): బాటచారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక, 21వ డివిజన్‌లో ఫీడర్‌రోడ్డులో స్థానిక కార్పొరేటర్ పుప్పాల కుమారి ఆధ్వర్యంలో సిరాజ్ ఫ్రెండ్స్ సర్కిల్ శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటచారులకు రస్నా ప్యాకెట్లు, మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. అవినాష్ మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు బయటకు వచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తప్పా ఎవ్వరూ బయటకు రావొద్దని సూచించారు. చలివేంద్ర ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, సిరాజ్ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పటమట(విజయవాడతూర్పు): సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లింలకు అన్ని విధాలా అండగా ఉంటున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ తెలిపారు. రంజాన్ సందర్భంగా శనివారం ఆయన పటమట 12 డివిజన్‌కి చెందిన ఫారూఖ్యా మసీజ్ కమిటీ ఏర్పాటు చేసిన రంజాన్ ఉపవాస దీక్షల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్ని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకోసం, ప్రత్యేకంగా ముస్లిం, మైనారిటీల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి అల్లాహ్ ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థించానని తెలిపారు. వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జ్ మాగంటి నవీన్, అధ్యక్షుడు రిజ్వాన్, మసీదు కమిటీ నాసీర్ అహ్మద్, ఖలీం, ఇబ్రహీం, మతీమ్, షరీఫ్, పోలీస్ వహీద్, పర్వేజ్, ఉస్మాన్ కలిసి పాల్గొని మసీదు కమిటీ వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ

లబ్బీపేట(విజయవాడతూర్పు): పవిత్ర రంజాన్‌ను పురస్కరించుకుని అల్ మునీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. లబ్బీపేట పరిసర ప్రాంతాల్లో నివశించే పేదలు 200 మందికి ఫౌండేషన్ కార్యాలయంలో కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ షేక్ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా పేదలకు రంజాన్ కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మనతో పాటు మన పరిసరాల్లోని పేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పాలు, పంచదార, సేమియా, నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లు పేదలకు అందచేసినట్లు పేర్కొన్నారు. రంజాన్ అంటేనే దానాల పండుగ అని, ముస్లింలు తమ ఇరుగు పొరుగున ఉండే వారితో సంతోషాన్ని పంచుకోవాలని ఆయన కోరారు.



12వ డివిజన్‌లో జరిగిన నమాజ్‌లో పాల్గొన్న దేవినేని అవినాష్



ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న దేవినేని అవినాష్



అల్ మునీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఉచిత పుస్తక పంపిణీ ప్రారంభం

పటమట(విజయవాడతూర్పు): విజ్ఞానదాయక సమాజ ఆవిర్భావానికి ఉచిత పుస్తక పంపిణీ ద్వారా వేలాది మందికి ఏడేళ్లుగా పుస్తక జ్ఞానాన్ని పంచుతున్న ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం సేవలు అపురూపమైనవని విజయవాడ సిద్ధార్థ విద్యా సంస్థల అధ్యక్షుడు డాక్టర్ సి. నాగేశ్వరరావు అన్నారు. పుస్తక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యాన శనివారం పటమట శ్రీ సర్వోత్తమ భవనంలో నిర్వహించిన ఉచిత పుస్తక పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వేలాది పుస్తకాలు విషయ ప్రాతిపదికగా విభజించి ప్రదర్శించటం కనుల పండువగా ఉందని చెప్పారు. ఎక్కడా లభించని పుస్తకాలు ఉచితంగా అందించడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద మాట్లాడుతూ ఏడేళ్లుగా ఈ పుస్తక ప్రదర్శన ద్వారా 2 లక్షలకు పైగా పుస్తకాలు ఉచితంగా అందించామని పేర్కొన్నారు. దాతలు తమకు ఇచ్చిన పుస్తకాలను అందరికీ అందించడం పుస్తక దాత, పుస్తక స్వీకర్త కూడా సంతోషిస్తున్నారన్నారు. ఈ ప్రదర్శన, పంపిణీలో సాధారణ గ్రంథాలతో పాటు తత్వశాస్త్రం, మతాలు, ఆధ్యాత్మిక, సాంఘిక, భాష, ఇంజినీరింగ్, వైద్య, విజ్ఞాన శాస్త్రాలు, కళలు, తెలుగు, ఆంగ్ల సాహిత్య గ్రంథాలు, చరిత్ర, బాల సాహిత్యం, వ్యక్తిత్వ వికాసం పుస్తకాలతోపాటు పదవ, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు సంబంధించి వివిధ విద్యా సంస్థల స్టడీ మెటీరియల్స్ తో కలిపి దాదాపు 50 వేలకు పైగా పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.



పుస్తక ప్రదర్శన, పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ సి. నాగేశ్వరరావు

బాలి మృతి కళారంగానికి తీరని లోటు

విజయవాడ కల్చరల్: చిత్రకారుడు బాలి మృతి చిత్ర కళారంగానికి తీరనిలోటు అని పోలవరపు కోటేశ్వర రావు సాహితీపీఠం వ్యవస్థాపకుడు గోళ్ళ నారాయణ రావు అన్నారు. మల్లెతీగ సాహిత్య మాసపత్రిక, జీఆర్‌కే పోలవరపు సాంస్కృతిక సమితి, 64 కళలు. కామ్, ఫోరమ్ ఫర్ ఆర్టిస్ట్, జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో చిత్రకారుడు బాలి సంతాప సభ బందరురోడ్డులోని ఠాగూర్ గ్రంథాలయంలో శుక్రవారం నిర్వహించారు. నారాయణరావు మాట్లాడుతూ చిత్ర కళారంగానికి బాలి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయులు మాట్లాడుతూ బాలి చిత్రకారునిగా కార్టూనిస్ట్‌గా ఎందరో యువకులకు స్ఫూర్తినిచ్చారన్నారు. నగరంలో ఆయనకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. సీనియర్ కార్టూనిస్ట్ ఏవీఎమ్ ఆయనతో అనుబంధం గుర్తు చేసుకున్నారు. నగరంలో ఆయనతోపాటు అనేక కార్యక్రమాలలో పాల్గొన్నానని చిత్రకళకు సంబంధించిన అనేక విషయాలను వివరించేవారని పేర్కొన్నారు. మల్లెతీగ సాహిత్య మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ మాట్లాడుతూ బాలి కథల సంపుటి ఆవిష్కరణ నగరంలోనే జరిగిందని చెప్పారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్ పర్సన్ టి.జమలపూర్ణమ్మ మాట్లాడుతూ కళాకారులు, రచయితలకు మరణం లేదని వారి చిత్రాల ద్వారా, రచనల ద్వారా ప్రజల గుండెల్లో నిలిచిపోతారన్నారు. వివిధ సంస్థల ప్రతినిధులు, గుండు నారాయణ, తోపాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు. బాలి చిత్రపటానికి నివాళి సమర్పించారు. చిత్రకారుడు కళాసాగర్ నిర్వహించారు.



బాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు

పదో తరగతిలో 44 శాతం వాల్యూయేషన్ పూర్తి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పదో తరగతి మూల్యాంకన 44 శాతం పూర్తయినట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానందరెడ్డి తెలిపారు. నగరంలోని బిషప్ హజరయ్య హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి మూల్యాంకన కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. కేంద్రంలో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. వాల్యూయేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇప్పటి వరకు 89,485 ఆన్సర్ స్క్రిప్ట్స్ మూల్యాంకనం పూర్తయిందన్నారు. వాల్యూయేషన్ కేంద్రాన్ని సందర్శించిన వారిలో డీఈఓ సీవీ రేణుక, ఏసీడీఈ కేవీఎస్ కిరణ్ ఉన్నారు.

● ఆరోగ్యమే మహాభాగ్యం



ఆరోగ్యంపై అవగాహన పెరిగిన నేపథ్యంలో నగరవాసులు వాకింగ్, వ్యాయామంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియానికి ఉదయం, సాయంత్రం వేళ పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. వాకింగ్, వామ్‌అప్, ఇతర వ్యాయామాలు చేసుకుంటూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటున్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

కనులపండువగా జైనుల శోభాయాత్ర

వైభవంగా వర్షితప్ ముగింపు ఉత్సవం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): జైనుల వర్షితప్ ముగింపు ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఏడాది పాటు నిర్విరామంగా కొనసాగించిన వర్షితప్ దీక్షల ముగింపు కార్యక్రమాన్ని జైన సంఘాల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నగరంలో నిర్వహించారు. పాతబస్తీలోని శ్రీ సంభవనాథ్ జైన్ శ్వేతాంబర్ మూర్తి పూజక్ సంఘ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఉత్సవాన్ని స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జైనులు ఉపవాసదీక్షలను ఆచరించిన వందలాది మంది వ్యక్తులను వివిధ వాహనాల్లో ఊరేగిస్తూ నగరంలో భారీ శోభయాత్ర నిర్వహించారు. ఏ కన్వెన్షన్ సెంటర్ నుంచి ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్ వరకూ ఈ శోభయాత్ర జరిగింది. నృత్యాలు చేస్తూ సందడి చేశారు. సంఘ్ అధికార ప్రతినిధి ప్రవీణ్ రాంకా మాట్లాడుతూ జైన సంప్రదాయంలో ఏడాది పాటు కొనసాగించే ఉపవాసదీక్షను వర్షితప్‌గా పిలుస్తారని చెప్పారు. ఈ దీక్షలో ఒక రోజు ఆహారాన్ని స్వీకరిస్తే మరుసటి రోజు పూర్తిగా ఉపవాసాన్ని ఆచరిస్తారన్నారు. ఏడాది పొడవున దీక్షను కొనసాగించి అక్షయతృతీయ రోజును విరమిస్తారన్నారు. ఈ ఏడాది నగరంలోని సుమారు 250 కుటుంబాల నుంచి సభ్యులు దీక్షను ఆచరించారన్నారు. వారి దీక్షా విరమణ సందర్భంగా బంధువులు, నగరంలోని వేలాది మంది జైనులతో సామూహికంగా వర్షితప్ ముగింపు ఉత్సవాన్ని వైభవంగా జరుపుతున్నామన్నారు. రెండు రోజుల ఉత్సవానికి పది వేల మంది జైనులు హజరవుతున్నట్లు వివరించారు. రెండు ప్రాంగణాల్లో శని, ఆదివారాల్లో వివిధ కార్యక్రమాలుంటాయన్నారు.

ఉపవాసదీక్ష సమాజాన్ని సంస్కరిస్తుంది....

ఉపవాసదీక్షలు సమాజాన్ని సంస్కరిస్తాయని ప్రముఖ జైన గురువు పరమపూజ్య అభినందన్ చంద్రసాగర్ అన్నారు. వర్షితప్ ముగింపు ఉత్సవానికి చాలా ప్రాముఖ్యత ఉందన్నారు. జైన తీర్థంకరులలో మొదటివారైన ఆదినాథ్ ప్రభుజీ స్వయంగా ఉపవాసదీక్షను ఆచరించి జైనులకు ప్రబోధించారన్నారు. ఉపవాసదీక్షలతో సమాజంలోని ఆకలిదప్పికలు తెలుస్తాయన్నారు. తద్వారా ఎవరూ ఆకలితో ఉండకూడదనే భావన పెరిగి సమాజంలో చక్కని శాంతి సమానత్వాలు వర్ధిల్లుతాయన్నారు. జైనం ఈ సందేశాన్ని ప్రపంచానికి బోధిస్తుందని వివరించారు. సంస్థ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ బోడోతరియా, ప్రధాన కార్యదర్శి పన్నాలాల్ జైన్ ఉపాధ్యక్షుడు అశోక్ జైన్, జయంతిలాల్ జైన్, సహాయక కార్యదర్శి భోగిలాల్ జైన్, కోశాధికారి దుంగరమల్ జైన్, సహా కోశాధికారి రాహుల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



జైన గురువు అభినందన్‌చంద్ర సాగర్‌కు స్వాగతం పలుకుతున్న సంఘం కార్యదర్శి పన్నాలాల్‌జైన్



ఉపవాసదీక్షలు ఆచరించిన జైనులను వాహనాల్లో ఊరేగిస్తున్న కుటుంబ సభ్యులు

జ్యూస్‌స్టాల్ తాళాలు పగలగొట్టి చోరీ

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): సాయిరాం థియేటర్ సమీపంలోని మెయిన్‌రోడ్డులోని ఓ జ్యూస్‌స్టాల్ తాళాలు పగలగొట్టి నగదు చోరీకి పాల్పడిన ఘటన కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రాజీవ్‌శర్మనగర్‌కు చెందిన పి.శ్రీనివాస్ దంపతులు సాయిరాం థియేటర్ ఎదుట శ్రీనివాస పాన్ అండ్ కూల్‌డ్రింక్ పేరిట జ్యూస్ స్టాల్ నిర్వహిస్తుంటారు. ప్రతి రోజు ఉదయం షాపు తెరిచి రాత్రి 10 గంటల వరకు వ్యాపారం చేస్తుంటారు. శుక్రవారం ఉదయం షాపు తెరిచేందుకు వెళ్లిన శ్రీనివాస్‌కు షాపు తాళాలు పగలగొట్టి కనిపించాయి. దీంతో లోపలకు వెళ్లి చూడగా టీవీ స్టాండ్‌కు ఉన్న హ్యాండ్ బ్యాగ్‌లో కింద పడి ఉంది. అందులో రూ. 5 వేలు, మరో పర్సులో రూ. 4 వేలు, శుక్రవారం వ్యాపారం తాలుకా మరో రూ. 3700 కనిపించలేదు. దీంతో షాపు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. కేటీ రోడ్డు వంటి మెయిన్ రోడ్డులో షాపు తాళాలు పగలగొట్టి దొంగతనం చేయడంపై స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నిత్యం పోలీసుల గస్తీ ఉండే సాయిరాం సెంటర్‌లో ఈ విధంగా తాళాలు పగలగొట్టడంపై స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

30 న మేడే సాంస్కృతిక ఉత్సవాలు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఈ నెల 30వ తేదీ సిద్ధార్థ ఆడిటోరియంలో జాషువా సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో మేడే సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నామని సాంస్కతిక వేదిక నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. పాటలు, పద్యాలు, జానపద నృత్యాలు, డప్పు నృత్యాలు, వాయిద్య కళా ప్రదర్శనలు, కార్మిక కుటుంబాల పిల్లలచే ఫ్యాన్సీ డ్రస్ షో, గీతాలాపన, విచిత్ర వేషధారణ, పాట కచేరి, నాటికల ప్రదర్శనలు ఉంటాయన్నారు.

గంజాయి విక్రయిస్తున్న మహిళ నగర బహిష్కరణ

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): నగరంలో గంజాయి అమ్ముతున్న మహిళను నగర పోలీస్ కమిషనర్ టీకే రాణా నగర బహిష్కరణ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసిస్తున్న జొన్నలగడ్డ సారమ్మ అలియాస్ శారద అనే మహిళ నిబంధనలకు విరుద్ధంగా గంజాయి విక్రయిస్తూ పలుమార్లు పోలీసులకు పట్టుబడింది. జైలుకు వెళ్లి వచ్చినా కూడా ఆమె ప్రవర్తనలో మార్పు రాకపోవడం, ప్రధానంగా నగరంలోని యువతను పెడదోవపట్టించేలా గంజాయి విక్రయాలు చేస్తోంది. తన నేరప్రవృత్తిని మార్చుకోకపోవడంతో సీపీ ఆమెను నగరం నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. నగర ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరు ప్రవర్తించినా వారిపై ఇలానే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరస్తులు తమ ప్రవర్తన మార్చుకోవాలని సూచించారు.

సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలి

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక సేవల్లో భాగస్వాములు కావాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. కెనాల్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం వాణిజ్య కేంద్రమని, నిత్యం లక్షలాది మంది రాకపోకలు సాగిస్తుంటారన్నారు. అటువంటి పాదచారులకు దాహార్తిని తీర్చే లక్ష్యంతో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపోతు మురళీకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు వెలంపల్లి రాఘవ నర్సింహారావు, సాధు సత్యనారాయణ, పొట్టి శ్రీహరి, మహేంద్ర, శ్రీరాములు, మనోహర్, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ ప్రారంభిస్తున్న వెలంపల్లి

వైరల్

అమ్మాజీ... కదిలించావు!

ఒక సిటీలో ఒక మహిళ రోడ్డు పక్కన ఎండలో కూర్చుని బఠాణీలు అమ్ముతోంది. ఈ దృశ్యం పవన్ కౌశిక్ అనే ట్విట్టర్ యూజర్ కంట్లో పడింది. 'ఈ వయసులో ఎండలో కూర్చొని కష్టపడుతోంది' అని జాలిపడి బేరం ఆడకుండా ఆమె దగ్గర ఉన్న బఠాణీల సంచులను హోల్‌సేల్‌గా కొనేశాడు.



ఆమెతో సెల్ఫీ దిగి తన సంతోషాన్ని ట్విట్టర్‌లో షేర్ చేశాడు. 'అమ్మాజీకి సహాయపడినందుకు సంతోషంగా ఉంది' అంటూ రాశాడు.

ఈ ట్వీట్ వైరల్ కావడం మాట ఎలా ఉన్నా యూజర్స్ మాత్రం రెండు వర్గాలుగా చీలిపోయారు. ఒక వర్గం వారు 'చాలా మంచి పనిచేశారు' అని ప్రశంసిస్తే మరో వర్గం మాత్రం 'చేసిన మంచి పని చెప్పుకోకూడదు. పబ్లిసిటీ ఎందుకు!' అంటూ ఘాటుగా విమర్శించారు. ఆ విమర్శలకు పవన్ కౌశిక్ ఇలా స్పందించాడు.. 'నేను చేసింది చాలా చిన్న పని అనే విషయం, ఆ సహాయం వల్ల అమ్మాజీ జీవితం మారదనే విషయం నాకు తెలుసు. అయితే ఈ పని నాకు ఎంతో సంతోషం ఇచ్చింది. ఆ సంతోషాన్ని ఇతరులతో పంచుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది'

అయ్ బామ్మోయి!

సంప్రదాయ దుస్తుల్లో బామ్మలు వీధుల్లో స్కేట్‌బోర్డింగ్ చేస్తున్న చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఇది నిజం కాదు. బామ్మలు నిజమే. స్కేట్‌బోర్డింగ్ మాత్రం ఏఐ సృష్టి!



ఆశిష్ జోస్ అనే ఆర్టిస్ట్ ప్రాంప్ట్–బేస్డ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రామ్ 'మిడ్‌జర్నీ'ని ఉపయోగించి ఈ చిత్రాలను సృష్టించాడు.

'స్కేటింగ్ నానీ' పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తే మూడు రోజుల వ్యవధిలోనే 1.17 లక్షల వ్యూస్ వచ్చాయి. 'సాహసానికి వయసు అడ్డు కాదు'లాంటి ఎన్నో కామెంట్స్ కనిపించాయి.

జై శ్రీ అన్నా

గతంతో పోల్చితే చిరుధాన్యాల పెద్ద ఉపయోగాల గురించి పల్లె, పట్టణం అనే తేడా లేకుండా విస్తృత అవగాహన పెరిగింది. దీనికి సాక్ష్యంగా నిలిచే వీడియోను ప్రధానమంత్రి నరేంద్రమోదీ షేర్ చేశారు.



'వైబ్రెంట్ విలేజెస్' కార్యక్రమంలో భాగంగా కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ఒక గ్రామంలోకి వెళ్లారు.

ఆ గ్రామంలోని ఒక మహిళ మంత్రిగారికి చిరుధాన్యాలతో చేసిన సంప్రదాయ వంటల రుచి చూపించడమే కాదు... జొన్నె రొట్టె నుంచి రాగి లడ్డు వరకు చిరుధాన్యాలు చేసే మంచి గురించి మంచిగా మాట్లాడింది. ప్రధాని ప్రశంస అందుకొంది.

'ప్రతి పల్లెలో ఇలాంటి దృశ్యం కనిపించాలి'... 'క్షేత్రస్థాయి నుంచి మొదలైన స్పృహ, చైతన్యం వేగంగా విస్తరిస్తుంది'... 'కనుల విందు చేసే వీడియో'... ఇలాంటి కామెంట్స్ కనిపించాయి.

స్వీట్‌వాయిస్ చిట్టెమ్మ!

పియానో వాయిస్తూ ఒక మహిళతో కలిసి కన్నడ పాట పాడుతున్న చిన్నారి వీడియో సోషల్ మీడియాలో వీర లెవల్లో వైరల్ అయింది. అనంత్ కుమార్ అనే యూజర్ ఈ వీడియోను ట్విట్టర్‌లో షేర్ చేశాడు. పాడుతున్న సమయంలో చిన్నారి ప్రదర్శించిన హావభావాలకు నెటిజనులు ఫిదా అయ్యారు. 'ఆహా' అంటూ అబ్బురపడ్డారు.



'పక్కనే తీయటి సెలయేరు పారుతున్నట్లుగా ఉంది' 'మ్యాజిక్ వాయిస్ ప్లస్ బ్యూటీఫుల్ ఎక్స్‌ప్రెషన్స్' లాంటి కామెంట్స్ ఎన్నో కనిపించాయి.

నిజానికి ఆన్‌లైన్ ప్రేక్షకులకు ఈ చిన్నారి గొంతు కొత్తేమీ కాదు. గత సంవత్సరం బాలీవుడ్ సినిమా 'కబీర్‌సింగ్' సినిమాలోని 'కైసే హువా' పాటను అద్భుతంగా పాడింది. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

పల్లో లట్కే



డ్యాన్సింగ్ వీడియోలు సోషల్ మీడియాలో పాపులర్ కావడం అనేది కొత్త విషయమేమీ కాదు. అయితే అమ్మాయిల బృందం చేసిన ఈ డ్యాన్స్ వీడియో వారం రోజుల వ్యవధిలోనే ఇన్‌స్టాగ్రామ్‌లో 1.1 మిలియన్ వ్యూలను సొంతం చేసుకుంది. 'అసలు కంటే కాపీ ముద్దు' అనే సామెత లేదు గానీ ఈ వీడియో క్లిప్ చూస్తే అలాగే అనిపిస్తుంది.

'షాదీ మే జరూరు ఆనా' అనే హిందీ సినిమాలోని 'పల్లో లట్కే' సాంగ్‌కు ఈ యువబృందం వేసిన స్టెప్పులు 'అహా' అనిపించాయి.

'ఏబీసీడీ డ్యాన్స్ ఫ్యాక్టరీ' ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. 'అప్పుడెప్పుడో పెళ్లిసంబరాల్లో డ్యాన్స్ చేసేదాన్ని. ఈ వీడియో చూస్తుంటే...నా మోకాళ్ల నొప్పులను పక్కనపెట్టి డ్యాన్స్ చేయాలని ఉంది' అని కామెంట్ పెట్టింది 69 సంవత్సరాల రాధాబాయి.

వీడియో తెగ వైరల్ అయిందని చెప్పడానికి ఇంతకు మించిన కామెంట్ అక్కర్లేదేమో!

పాటల తుపాకీ...

దేశ సరిహద్దులో బీఎస్‌ఎఫ్ జవాన్. వేదికల మీద పాటలు పాడుతూ తనలో ఉన్న కళకు హద్దులు లేవని నిరూపిస్తున్నారు. 'డ్యూటీలో ఉంటూ గాన సాధన కూడా చేయడంతో ఈ పాట నాకు బాగా వంటపట్టింది' అంటూ ఇటీవల హైదరాబాద్ వచ్చిన చక్రపాణి నగరి తన గురించి వివరించారు.



చక్రపాణి నగరి

"మాది శ్రీకాకుళం జిల్లా, పలాస. టెన్త్‌క్లాస్ వరకు హైదరాబాద్ హాస్టల్‌లో ఉండి చదువుకున్నాను. ఆ సమయంలో బీఎస్‌ఎఫ్‌కు సంబంధించిన ఒక ప్రకటన చూసి, అప్లై చేశాను. ఆ పరీక్షల్లో సెలక్ట్ అయ్యి 2013లో బీఎస్‌ఎఫ్‌లో చేరాను. ఇప్పటి వరకు రాజస్థాన్‌లో పని చేశాను. ఇప్పుడు సెలవు మీద హైదరాబాద్‌కు వచ్చాను. సెలవు పూర్తవగానే జమ్ములో విధులు నిర్వర్తించాలి.

డ్యూటీలో ఉంటూ..

ఏదో ఒకటి పాడుకుంటూ ఉండటం అనేది స్కూల్ టైమ్ నుంచే ఉండేది. కానీ, ఎప్పుడూ దానిని నా డ్రీమ్ ప్రాజెక్ట్ అనుకోలేదు. బీఎస్‌ఎఫ్‌లో చేరిన తర్వాత అక్కడ మా టీమ్, క్యాంపుల్లో సరదాగా పాడుతుండేవాడిని. నెలకు ఒకసారి ఏదో ఒక సెలబ్రేషన్ ప్రోగ్రామ్ జరుగుతుంటుంది. ఆ సమయంలో అన్నీ హిందీ పాటలు పాడేవాడిని. అక్కడున్నవారందరికీ హిందీ తెలుసు కాబట్టి, అవే పాటలు పాడేవాడిని. మా తోటి జవాన్‌లే కాదు ఆఫీసర్స్ కూడా చాలా ప్రోత్సహించేవారు. డ్యూటీలో ఉన్నా లేకున్నా పాటలు పాడటం మాత్రం ఆగేది కాదు. ఇక మా ఊరికి వచ్చినప్పుడు పెళ్లిళ్లు వంటి వేడుకల సందర్భాల్లోనూ నా గాన కచేరీ ఉండేది. ఖాళీ సమయంలో డిజిటల్ మీడియాని ఫాలో అవుతుంటాను. అలా, హైదరాబాద్‌లోని ఓ టీవీ పాటల కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని ప్రకటన చూసి, అప్లై చేసుకున్నాను. వేల మందిలో నాకు అవకాశం రావడంతో చాలా సంతోషంగా అనిపించింది. ఈ విషయాన్ని మా అధికారులకు చెబితే వాళ్లు వెంటనే ఓకే చేశారు. ఇక్కడ కార్యక్రమంలో పాల్గొనడమే కాదు, గాన గంధర్వుడు బాలుగారి మైక్‌ను కానుకగా అందుకోవడం చాలా ఆనందాన్నిచ్చింది.

కష్టపడుతూ..

మా అమ్మానాన్నలకు మేం ముగ్గురం. నా చిన్నప్పుడే నాన్న చనిపోవడంతో మా అమ్మ చాలా కష్టాలు పడింది. మమ్మల్ని హాస్టల్‌లో ఉంచి, తెలిసినవారి ద్వారా ఢిల్లీ వెళ్లి, పనులు చేసి, మాకు డబ్బు పంపేది. ఇప్పుడు అమ్మ ఊళ్లో వ్యవసాయం పనులు చేస్తుంది. అన్నయ్య సొంతగా బేకరీ నడిపిస్తున్నాడు. అక్క గ్రామవాలంటీర్‌గా చేస్తోంది. మాకు కష్టం విలువ తెలుసు, స్వయంగా ఎదగడానికి మా వంతుగా కృషి చేస్తూనే వచ్చాం. ఆ కష్టంలో నుంచే ఈ పాట పుట్టుకు వచ్చిందనుకుంటాను. ఎక్కడ ఉన్నా కళ రాణిస్తుందనడానికి నేనే ఉదాహరణ అనిపిస్తుంటుంది. మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొని సింగర్‌గా రాణించాలనుకుంటున్నాను'' అని తెలియజేశాడు ఈ జవాన్.

– నిర్మలారెడ్డి

హెల్త్

బోన్ మ్యారో ఫెయిల్యూర్?



ఎర్ర రక్తకణాలు, తెల్లరక్త కణాలు, ప్లేట్‌లెట్లు... ఇలా రక్తంలోని కీలక కణాలకు పుట్టినిల్లు మూలుగ! కానీ అన్ని అవయవాల లాగే ఇది కూడా విఫలం కావచ్చు. హార్ట్ ఫెయిల్యూర్, కిడ్నీ ఫెయిల్యూర్, లివర్ ఫెయిల్యూర్ లాగే బోన్ మ్యారో ఫెయిల్యూర్ కూడా జరగవచ్చునన్న మాట. ఈ ఫెయిల్యూర్‌ను వైద్యపరిభాషలో 'అప్లాస్టిక్ అనిమియా' అంటారు. గతంలో కాస్త అరుదే అయినా ఇటీవల ఈ కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బోన్ మ్యారో ఫెయిల్యూర్ మీద అవగాహన కోసం ఈ కథనం.

నిజానికి మూలుగ వైఫల్యం కూడా ఓ ఆటో ఇమ్యూన్ డిసీజ్. అంటే మన సొంత రోగనిరోధక శక్తి మన సొంత కణాలపై ప్రతికూలంగా ఏర్పడటం వల్ల వచ్చే వ్యాధి. దాంతో మూలుగ ప్రభావితమై, రక్తంలోని కణాల పుట్టుక, ఆరోగ్యకరమైన పెరుగుదల దెబ్బ తింటుంది. ఫలితంగా ఎర్ర, తెల్ల రక్తకణాలు, ప్లేట్‌లెట్ల కౌంట్ నార్మల్‌గా ఉండక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది. 'అప్లాస్టిక్ అనిమియా' కండిషన్ ఏ వయసువారిలోనైనా, ఎప్పుడైనా రావచ్చు. సాధారణంగా చిన్న పిల్లల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. ఆసియావాసుల్లో అందునా మన దేశంలోనే ఈ కేసులు ఎక్కువ. దాదాపు 75 శాతం కేసుల్లో కారణాలు తెలియదు. అయితే మిగతా 25% కేసుల్లో ఈ కింది అంశాలు కారణం కావచ్చు.

కారణాలు : ● క్రిమిసంహారక మందులకు, ఆర్సినిక్, బెంజీన్ వంటి విషపదార్థాలకు గురికావడం ● కొన్ని సందర్భాల్లో రేడియేషన్, కీమోథెరపీతో కూడా రావచ్చు ● రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ లేదా లూపస్ వంటి ఆటోఇమ్యూన్ జబ్బులకు తీసుకుంటున్న చికిత్సల వల్ల కూడా రావచ్చు ● హెపటైటిస్, కొన్ని ఇతర అరుదైన వైరస్‌లు ఎముక మజ్జ అణచివేతతో పాటు వైఫల్యానికి కారణం కావచ్చు ● హెపటైటిస్, ఎప్‌స్టెయిన్ బార్ వైరస్, సీఎంవీ వైరస్, పర్‌వైరస్ బి19 లేదా హెచ్‌ఐవీ వంటి సాంక్రమిక (ఇన్ఫెక్షియస్) వ్యాధుల తర్వాత కనిపించవచ్చు ● కొందరిలో వంశపారంపర్యంగా కూడా తల్లిదండ్రుల నుంచి పిల్లలకు రావచ్చు. (ఇలా వంశపారంపర్యంగా ఈ జబ్బు వచ్చినప్పుడు మూలుగ మార్పిడి చికిత్స (బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్) ఒక్కటే తగిన చికిత్స) ● మైలోడిస్‌ప్లాస్టిక్ సిండ్రోమ్ : ఇది రక్తానికి చెందిన ఒక రకం క్యాన్సర్‌కు ముందు దశ. ఈ సమస్య రాబోయే కొందరిలో ఇది హైపోసెల్యులార్ బోన్ మ్యారో అనే కండిషన్ (అంటే రక్తంలో ఉండే కణాల సంఖ్య తగ్గుదల)తో కనిపించవచ్చు ● పరోక్సిస్మల్ నాక్టర్నల్ హీమోగ్లోబినూరియా (పీఎన్‌హెచ్) : మన మూలుగలో ఉండే కణాల్లోంచి తొలుత మూల కణాలు (స్టెమ్‌సెల్స్) పుడతాయి. అవి నిర్దుష్టంగా ఏయే కణాలు అంటే... ఎర్రరక్తకణాలు, తెల్లరక్తకణాలు, ప్లేట్‌లెట్లు ఏయే పరిమాణాలతో ఎంత ఉండాలో అన్నిగా మారిపోతుంటాయి. కానీ 'పైగా' (పీఐజీ–ఏ) అనే ఓ జీన్ మ్యుటేషన్ (జన్యు ఉత్పరివర్తనం) కారణంగా రక్తకణాల్లో ఉండాల్సిన ఓ ప్రొటీన్ లోపించడంతో ఎర్రరక్తకణాలు విరిగిపోయినట్లుగా అవుతాయి. ఈ పరిణామాలు జరిగినప్పుడు ఎముక మజ్జలోని మూలకణాలు కూడా నాశనం అవుతాయి.

లక్షణాలు : అప్లాస్టిక్ అనిమియాతో ఎర్రరక్తకణాల సంఖ్య బాగా తగ్గుతుంది. ఫలితంగా ఈ కింది పరిణామాలు సంభవిస్తుంటాయి... ● ఎప్పుడూ నీరసం, నిస్సత్తువ ● చురుకుదనం లోపించడం. దేని పైనా దృష్టి కేంద్రీకరించలేకపోవడం ● ఆకలి తగ్గడం, బరువు తగ్గడం ● బాగా పాలిపోయినట్లుగా ఉండటం ● చిన్న చిన్న పనులకూ తీవ్రంగా ఆయాసం, గుండె వేగం పెరగడం ● మెట్లు ఎక్కలేకపోవడం, చిన్నపాటి వ్యాయామాలకూ తీవ్రంగా ఆయాసం ● చిన్నపాటి గాయం అయినా, తీవ్రమైన రక్తస్రావం ● తరచూ ఇన్ఫెక్షన్లతో పాటు జ్వరం

తెల్లరక్తకణాలు తగ్గడం వల్ల...

ఈ కండిషన్‌ను 'న్యూట్రోపీనియా' అంటారు. తెల్లరక్తకణాలు మన లోని వ్యాధినిరోధక శక్తికి తోడ్పడి ఇన్ఫెక్షన్లతో పోరాడతాయి. వాటి సంఖ్య తగ్గడం వల్ల తేలిగ్గా ఇన్ఫెక్షన్ల బారిన పడటం, తరచూ జ్వరం రావడం వంటి పరిణామాలు ఏర్పడతాయి. ముఖ్యంగా మూత్రకోశం (బ్లాడర్) ఇన్ఫెక్షన్లకు గురి కావడం, మూత్రంలో మంట, మూత్రవిసర్జనలో నొప్పి, తరచూ ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, దగ్గు, శ్వాస తీసుకోవడంలో కష్టం, నోటిలో పుండ్లు, సైనస్ సమస్య, ముక్కు దిబ్బడ, చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు కనిపిస్తుంటాయి. అప్లాస్టిక్ అనిమియా ఉన్నవారిలో జ్వరం చాలా తీవ్రమైన సమస్యగా పరిణమించవచ్చు. చికిత్స చేయకపోతే ప్రాణాపాయం కావచ్చు.

ప్లేట్‌లెట్స్ తగ్గడం వల్ల... : ఏదైనా గాయం అయినప్పుడు రక్తస్రావాన్ని నిరోధించడానికి రక్తం గడ్డకట్టే ప్రక్రియకు ప్లేట్‌లెట్స్ తోడ్పడతాయన్న విషయం తెలిసిందే. అందుకే ఇవి లోపించినప్పుడు రక్తస్రావం ముప్పు ఏర్పడుతుంది. ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గే కండిషన్‌ను 'థ్రాంబోసైటోపీనియా' అంటారు. దీనివల్ల చిన్న చిన్న గాయాలకే తీవ్రమైన రక్తస్రావం, ముక్కు నుంచి రక్తస్రావం, చర్మం కింది పొర లో రక్తపు చుక్కల్లా ఎర్రమచ్చల్లాంటివి కనిపించడం, బ్రష్ చేసుకుంటున్నప్పుడు చిగుర్లు ఏమాత్రం దెబ్బతిన్నా తేలిగ్గా రక్తం వస్తుండటం, ఇక మహిళల్లోనైతే పీరియడ్స్ సమయంలో విపరీతమైన రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్లేట్‌లెట్స్ తగ్గిపోయినప్పుడు అంతర్గత రక్తస్రావం కూడా కనిపించవచ్చు. ఈ కేసులో రక్తస్రావం కూడా ఓ మెడికల్ ఎమర్జెన్సీగా పరిగణించాలి. బయట రక్తస్రావం అవుతుంటే హాస్పిటల్‌కు చేరేవరకు రక్తస్రావాన్ని ఆపడానికి ప్రయత్నించాలి.

నిర్ధారణ: సరైన చికిత్స కోసం సమస్య ను సరిగ్గా నిర్ధారణ చేయడం అవసరం. ఇందుకు కంప్లీట్ బ్లడ్ పిక్చర్ వంటి రొటీన్ బ్లడ్ వర్కప్స్, కిడ్నీ ఫంక్షన్ పరీక్ష, బోన్ మ్యారో పరీక్షలు తోడ్పడతాయి.

చికిత్స : – చాలా స్వల్పమైన లేదా ఓ మోస్తరుగా ఉన్న అప్లాస్టిక్ అనిమియా బాధితుల్లో వారికి ఎలాంటి సమస్యా లేకపోతే తక్షణం పెద్దగా చికిత్స ఏదీ అవసరం ఉండదు. కానీ తీవ్రత చాలా ఎక్కువగా ఉన్న అప్లాస్టిక్ అనిమియా బాధితుల్లో మాత్రం ముమ్ముందు రాబోయే దుష్పరిణామాలను నివారించడం కోసం చికిత్స అవసరం. ఇలాంటివారికి తరచూ రక్తం ఎక్కిస్తుండటం (బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్), జ్వరం, ఇన్ఫెక్షన్లు ఉన్నప్పుడు యాంటీబయాటిక్స్ ఇవ్వడం, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించేందుకు యాంటీ ఫంగల్ మందులు ఇవ్వడం అవసరం.

ఇమ్యూనో సప్రెసివ్ థెరపీ : మన రోగనిరోధక వ్యవస్థ అతి చురుగ్గా మారి సొంత కణాలపై ప్రతికూలంగా పనిచేస్తున్నందున ఈ సమస్య వస్తుంది కాబట్టి... ఆ ఇమ్యూనిటీ చురుకుదనాన్ని తగ్గించే ఏటీజీ, సైక్లోస్పోరిన్ వంటి వాటిని ఉపయోగించి కూడా ఈ సమస్యకు చికిత్స అందిస్తారు.

స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్ : ఈ చికిత్సలో అనారోగ్యకరమైన / సమస్యాత్మకమైన మూలుగ స్థానంలో ఇతరుల నుంచి (తమకు సరిపడే విధంగా / మ్యాచ్ అయ్యే విధంగా) ఉన్న ఆరోగ్యకరమైన దాత రక్తం నుంచి సేకరించిన మూలకణాలు మార్పిడి చేస్తారు. ఇమ్యూనో సప్రెసివ్ థెరపీ లేదా ఇతరత్రా చికిత్సలు పనిచేయనప్పుడు, ఇదే మంచి ప్రత్యామ్నాయం. అయితే ఇందుకు దాత నుంచి సేకరించే మూల కణాలు జన్యుపరంగా స్వీకర్తతో సరిపోలాల్సి ఉంటుంది. అందుకే కుటుంబ సభ్యుల నుంచి సేకరించే మూలకణాలకు మొదటి ప్రాధాన్యం. ఇతరుల నుంచి సేకరించినప్పుడు అందులోని చాలా అంశాలు మ్యాచ్ కావాల్సి ఉంటుంది. అయితే ఇదొక సంక్లిష్టమైన ప్రక్రియ. ఇందుకోసం హాస్పిటల్‌లో నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో చికిత్స అవసరమవుతుంది. చికిత్స సమయంలో ఇన్ఫెక్షన్లు, ఇతరత్రా చాలా సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో ఈ సైడ్‌ఎఫెక్ట్స్ గురించి స్టెమ్‌సెల్ మార్పిడి నిపుణులతో చర్చించాకే ఈ చికిత్సకు వెళ్లాల్సి ఉంటుంది.

సరికొత్త చికిత్స ప్రక్రియలు : పైన పేర్కొన్న చికిత్సలే కాకుండా ఇప్పుడు మరింత అత్యాధునికమైన 'ఎల్ట్రాంబోప్యాగ్', 'రోమిప్లాటిజమ్' వంటి నూతన చికిత్సలూ– అందుబాటులోకి వచ్చాయి. మూలుగ మార్పిడి చికిత్సకు అంత అనుకూలం కాని వారిలోనూ, ఇమ్యునోసప్రెసివ్ చికిత్సలకు అంతగా స్పందించని వారిలోనూ ఇవి మంచి ఫలితాలను తెస్తున్నాయి.



డా॥ గూడల స్థితప్రజ్ఞ
కన్సల్టెంట్ క్లినికల్ హెమటాలజీ & హెమటో ఆంకాలజీ అండ్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్

మెడి టిప్

ఆహారంలో మార్పులతోనే నోటి దుర్వాసనకు అడ్డుకట్ట!



నోటి దుర్వాసనను వైద్యపరిభాషలో హాలిటోసిస్ అంటారు. మధుమేహం, గ్యాస్ట్రో ఇంటస్టినల్ జబ్బుల్లా అండర్‌లైయింగ్ డిసీజెస్ ఏవీ లేనప్పుడు కేవలం కొన్ని ఆహారాలు, ఆహారాల్లో మార్పులతో నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు. అదెలాగో చూద్దాం.

మన ఆహారంలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవడం, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు సమృద్ధిగా తీసుకోవడం, ద్రవపదార్థాలు ఎక్కువగా తాగడం వల్ల నోటి దుర్వాసనను అదుపు చేసుకోవచ్చు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని పీచు పదార్థాలు గ్యాస్ట్రో ఇంటస్టినల్ మార్గాన్ని ఆరోగ్యంగా, శుభ్రంగా ఉంచుతాయి. ముఖ్యంగా ఆపిల్స్, క్యారట్స్ వంటి పీచు పదార్థాలు సమృద్ధిగా ఉన్న పండ్లు, కూరగాయలు నమిలి తినే ప్రక్రియలో అవి పళ్లను శుభ్రం చేస్తాయి. వీటిని తినడం వల్ల లాలాజలం ఎక్కువగా విడుదలై నోటిని శుభ్రంగా ఉంచుతుంది. తాజా పెరుగు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల నోటి దుర్వాసనకు కారణమైన హైడ్రోజెన్ సల్ఫైడ్ అదుపులోకి వస్తుంది. చిగుళ్ల వ్యాధులూ తగ్గుతాయి.

మరికొన్ని చిట్కాలు... నోటి దుర్వాసనను అరికట్టడంలో కొత్తిమీర, పుదీనా, యాలక్కాయ వంటివి బాగా పని చేస్తాయి. ఆహారంతోపాటు లేదా నేరుగా వాడటం వల్ల కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది. వాటిని నీటిలో మరిగించి ఆ టీని తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగవుతుంది. దాంతో నోటి దుర్వాసన తగ్గిపోతుంది. పాటించాక కూడా తగ్గకపోతే దంతాలు, చిగుర్లకు సంబంధించిన సమస్యగానీ, డయాబెటిస్ వంటి వ్యాధులు ఏమైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు ఒకసారి డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

బ్లడ్ గ్రూపులు కలవకపోయినా కిడ్నీ మార్పిడి సాధ్యమే!

మూత్రపిండాలు నూరు శాతం పాడైపోయినప్పుడు కిడ్నీ మార్పిడి తప్ప మరొక ప్రత్యామ్నాయం ఉండదు. అయితే ఒక మూత్రపిండం ఉన్నప్పటికీ జీవితాంతం ఆరోగ్యంగానే బతకవచ్చు. కాబట్టి ప్రభుత్వాలు నిర్దేశించిన మేరకు దగ్గరి బంధువులైన కొందరి నుంచి కిడ్నీ స్వీకరించడానికి అనుమతి ఉంటుంది.

కిడ్నీని రెండు రకాలుగా స్వీకరించడం సాధ్యమవుతుంది. మొదటివి లైవ్ డోనార్ నుంచి. అంటే బతికి ఉన్న దగ్గరి బంధువుల నుంచి సేకరిస్తారు. ఇక రెండోది కెడేవర్ డోనార్... అంటే ఏదైనా ప్రమాదానికి గురైనవారి దేహం బతికి ఉండి, మెదడు చనిపోయిన వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించినప్పుడు ఆ దాతను 'కెడేవర్ డోనార్'గా చెబుతారు. లైవ్ డోనార్స్ విషయంలో రక్తసంబంధీకులు మాత్రమే కిడ్నీని స్వీకరించే సమయంలో రక్తపరీక్షలు చేస్తారు. అయితే ఎంత దగ్గరి బంధువులైనప్పటికీ దాత, స్వీకర్తల బ్లడ్ గ్రూపులు కలిసినప్పుడే (మ్యాచ్) అయినప్పుడే కిడ్నీ ఇవ్వడం, తీసుకోవడం సాధ్యమవుతుంది. అంతేకాదు... కిడ్నీ దానం చేసేవారికి హైబీపీ, మధుమేహం (డయాబెటిస్), గుండెజబ్బులు, మెదడుకు సంబంధించిన జబ్బులు, కాలేయవ్యాధులైన హెపటైటిస్–బి, సి ఉండకూడదు. తన కిడ్నీ దానం చేసినప్పటికీ దాతకు ఎలాంటి నష్టం ఉండదని నిర్ధారణ చేశాకే కిడ్నీ మార్పిడి చేస్తారు.

అయితే రక్తసంబంధీకుల బ్లడ్ గ్రూపులు కలవకపోతే రెండు మార్గాలు ఉన్నాయి. ఇప్పుడు వైద్యశాస్త్రంలో వచ్చిన ఆధునిక పురోగతి వల్ల బ్లడ్ గ్రూపులు కలవకపోయినప్పటికీ కిడ్నీ ఇవ్వవచ్చు. ఇది రెండు రకాలుగా జరుగుతుంది.

మొదటిది... స్వాప్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్, రెండోది ఏబీఓ ఇన్‌కంపాటబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్.

స్వాప్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్: ఇందులో రక్త సంబంధీకులకు కిడ్నీ దానం చేయాలని ఉన్నప్పటికీ... దాత, స్వీకర్తల బ్లడ్ గ్రూపులు కలవకపోవడం వల్ల అది సాధ్యపడనప్పుడు... అదే సమస్యతో బాధపడుతున్న వేరొకరి రక్త సంబంధీకులలో బ్లడ్ గ్రూపు సరిపడితే... వారి నుంచి కిడ్నీ స్వీకరించవచ్చు. ఇలా స్వీకరించినవారి రక్తసంబంధీకులు మళ్లీ వారికి తమ బంధువుల నుంచి కిడ్నీ ఇవ్వాల్సి ఉంటుంది. అంటే... రక్తసంబంధీకులే కిడ్నీ ఇస్తారు గానీ... కేవలం బ్లడ్‌గ్రూపులు కలవకపోవడం చేత... ఇరువర్గాలు వారు ఎదుటివారికి కిడ్నీ ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ విధానంలో వీరి కిడ్నీని వారి బంధువుకూ, వారి కిడ్నీని వీరి బంధువుకు అమర్చే ఏర్పాటు చేస్తారన్న మాట. అంటే తమ బంధువుకు సరిపడని గ్రూపు ఎదుటివారికి సరిపడనప్పుడు ఇలా చేస్తారు. ఈ ప్రక్రియలో బాధితులిద్దరి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స ఒకేసారి జరుగుతుంది. ఈ ప్రక్రియను 'స్వాప్ ట్రాన్స్‌ప్లాంటేషన్' అంటారు.



ఇన్‌కంపాటబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్: బ్లడ్ గ్రూపులు కలవనప్పటికీ ఇప్పుడున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కిడ్నీ మార్పిడి చేయడం వీలవుతుంది. అయితే ఈ ప్రక్రియ కోసం కొన్ని నిర్దుష్టమైన పద్ధతులూ, కొన్ని ప్రత్యేకమైన మందుల్ని ఉపయోగించాల్సి ఉంటుంది. ఇలా బ్లడ్‌గ్రూపు సరిపడకపోయినప్పటికీ జరిగే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్ని 'ఇన్‌కంపాటబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్' అంటారు. దీనిమీద ఇంకా పరిశోధనలు జరుగుతున్నాయి. అయితే ఎలాంటి కిడ్నీ మార్పిడి అయినప్పటికీ... అది ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు, సూచనలకు అనుగుణంగానే జరగాల్సి ఉంటుంది.